ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

ప్రజా కలం

Published From Nizamabad

PRGI No.TELTEL/2010/33275

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
5 Lines Rs.250 only
&
Public Notice Advertising
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

మంగళవారం | 22-09- 2026 | సంపుటి: 17, సంచిక: 171, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- | ఎడిటర్: కలకొండ రామకృష్ణ

పట్టణ పేదల సొంతింటి కలకు

తొలి అడుగు

ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌కు శంకుస్థాపన

- రాయదుర్గం మల్కం చెరువు సమీపంలో నిర్మాణ పనులకు శ్రీకారం
- పేదవాడి ఆత్మగౌరవమే ఇందిరమ్మ టవర్స్ లక్ష్యం
- పైరవీలకు తావులేకుండా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక
- వచ్చే బోనాల నాటికి ఇక్కడి నుంచే బోనాలు ఎత్తించేలా పనులు పూర్తి చేస్తాం
- ఖరీదైన ప్రాంతాల్లోనే పేదలకు సొంత ఇళ్లు.. ఉచిత రిజిస్ట్రేషన్‌తో హక్కులు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



హైదరాబాద్, సెప్టెంబర్ 21 (ప్రజాకలం) :

హైదరాబాద్ మహానగరంలోని క్యూర్ పరిధిలో పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. శేరిలింగంపల్లి నియోజకవర్గం రాయదుర్గం లోని మల్కం చెరువు సమీపంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణానికి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లా డుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి ఆలోచనలకు అనుగుణంగా పట్టణ పేదలకు వారు నివసిస్తున్న ప్రాంతాలకు సాధ్యమైనంత దగ్గరలోనే సొంతింటిని అందించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. పేదలను నగరానికి దూరంగా తరలించడం కాకుండా, ఖరీదైన ప్రాంతాల్లోనే గౌరవంగా నివసించేలా ఇందిరమ్మ టవర్స్‌ను నిర్మిస్తున్నామని తెలిపారు.

పేదవాడి సొంతింటి కలను కేవలం నాలుగు గోడలు, పైకప్పుతో పూర్తి చేయడం తమ ప్రభుత్వ లక్ష్యం కాదని, పేదవాడికి ఆత్మగౌరవంతో జీవించే చిరునామా ఇవ్వడమే లక్ష్యమని అన్నారు.హైదరాబాద్‌లో భూముల విలువ భారీగా ఉన్న ప్రాంతాల్లోనే పేదలకు ఇళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. ఎకరం వందల కోట్ల విలువ చేసే ప్రాంతంలో పేద కుటుంబాలకు ఇల్లు ఇవ్వడం ద్వారా ప్రభుత్వం వారికి భద్రత, భరోసా కల్పిస్తోందన్నారు.

తరువాయి 2వ పేజీలో...



బీసీ సంక్షేమంపై మంత్రి పొన్నం సమీక్ష

కుట్టుమిషన్లకు 4.06 లక్షల దరఖాస్తులు.. 30తో ముగియనున్న స్వీకరణ
గురుకులాలకు సొంత భవనాలపై దృష్టి.. కలెక్టర్లతో సమన్వయానికి ఆదేశం

హైదరాబాద్, సెప్టెంబరు 21 (ప్రజాకలం):

బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న సంక్షేమ, విద్యా కార్యక్రమాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం సమీక్ష నిర్వహించారు. మినిస్టర్ క్వార్టర్స్‌లో ఉన్నతాధికారులతో జరిగిన సమావేశంలో 'ఇంటింటా ఇందిరమ్మ కుట్టుమిషన్లు' పథకం, బీసీ గురుకులాలు, వసతిగృహాల పనితీరు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై చర్చించారు.

కుట్టుమిషన్లకు భారీ స్పందన

'ఇంటింటా ఇందిరమ్మ కుట్టుమిషన్లు' పథకం కింద ఇప్పటివరకు 4.06 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు మంత్రికి తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ గడువు ఈ నెల 30తో ముగియనున్న నేపథ్యంలో అర్హులైన బీసీ మహిళలకు పథకం ప్రయోజనం అందేలా ప్రక్రియను సమర్థంగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.

తరువాయి 2వ పేజీలో...

వానమ్మ నీ జాడ

ఎక్కడ..!?

కనికరించని వరనుడు..!

- గతి తప్పుతున్న ప్రకృతి ఋతువు వలయం..!?
- ఆగమవుతున్న అన్నదాతలు... ఈసారి కష్టంగా ఖరీఫ్ కాలం..!
- ప్రశ్నార్థకమవుతున్న "మా" "నవ"జీవనం..!?
- రైతన్నలకు కొండంత అండ అందేనా..!?
- బియ్యంతో పాటు ఇతర వస్తువుల రేట్లు మరింత ప్రీమియం కానున్నాయా..!?



మహబూబ్ నగర్ ప్రజాకలం ప్రతినిధి
సెప్టెంబర్ 21:

వానమ్మా వానమ్మా వానమ్మ ఒక్కసారన్నా వచ్చి పోమ్మా వానమ్మ... అన్న చందంగా ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు కళ్ళకు అద్దం పడుతున్నాయి..! ఎన్నడూ ఊహించలేని విధంగా వర్షాఋతువు స్థితిగతులు నేడు ప్రశ్నార్థకంగా మారుతున్నాయి.! కాలమే లేకుండా గతి తప్పుతున్న వర్షాభావ పరిస్థితులతో రైతన్నలు ఆగమవుతున్నారు. వివిధ రకాల యుద్ధాలు, కాలుష్యాలు, అమెజాన్ లాంటి అడవుల్లో కార్చిచ్చు, ఆర్కిటిక్ సముద్రం ఐస్ గడ్డలు రోజురోజుకు కరిగిపోవడం, సముద్ర తీర ప్రాంతాలు తగ్గిపోవడం, ఓజోన్ పొరకు దెబ్బ పడడం, కనికరం లేని మనుషుల పర్యవసనాల వల్ల ప్రకృతి వినాశకాన్ని చవిచూస్తున్నాం. కాలానుగుణంగా జరగాల్సిన సృష్టి రహస్యా నికి గొడ్డలి పెట్టు పెడుతున్నాం..! సమీప భవిష్యత్తులో ఇదేవిధంగా పర్యావరణ సమతుల్యత క్షీణిస్తే ఊహించని పరిణామాలు చోటు చేసుకుంటాయని శాస్త్రవేత్తలు, పర్యావరణ. హితులు హెచ్చరిస్తున్నారు. అభివృద్ధి ముసుగులో, ఆర్థిక స్వార్థంబన లొసుగులో కన్నతల్లి లాంటి ప్రకృతికి తెలిసి మరీ విఘాతం కలిగిస్తున్నాం.!

గతి తప్పుతున్న ప్రకృతి ఋతువు వలయం!

సహజసిద్ధంగా ఏర్పడే ఋతువుల కాలాలు గతి తప్పిపోతున్నాయి.! ఈశాన్య, నైరుతి పవనాల పరిస్థితులు ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. అల్పపీడనం నుంచి అధిక పీడనంకు.. అధిక పీడనం నుంచి అల్పపీడనంకు వ్యాప్తి చెందే

తరువాయి 2వ పేజీలో...

అనుమతులు ఒకలా..

నిర్మాణాలు మరోలా!

మున్సిపల్ అధికారుల పర్యవేక్షణపై విమర్శలు

అధికారుల ఉదాసీనతపై "ప్రజాకలం" అందిస్తున్న ప్రత్యేక కథనం..

మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి సెప్టెంబర్ 21 (ప్రజాకలం) మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు, సెట్‌బ్యాక్ నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న నిర్మాణాలపై పట్టణ ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. నిబంధనల అమలును పర్యవేక్షించాల్సిన అధికారులు తగిన స్థాయిలో చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ నోటీసులు జారీ చేస్తామని చెప్పడం తప్ప, క్షేత్రస్థాయిలో చర్యలు కనిపించడం లేదని స్థానికులు వాపోతున్నారు. అక్రమ నిర్మాణాల కారణంగా ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లే అవకాశం ఉందని, నిబంధనలను ఉల్లంఘిస్తూ నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని

తరువాయి 2వ పేజీలో...



రైతులు గోస పడుతుంటే..
సీఎం చిల్లర రాజకీయాలు

జూరాల నీళ్లను విడుదల చేయాల్సిందే
సర్కారు వైఖరి మారకపోతే ఉద్యమమే
ఏపీ నీళ్లు తీసుకెళ్తుంటే రాష్ట్ర ప్రభుత్వం చోద్యం
బీఆర్ఎస్ నేతల అరెస్టులు దుర్మార్గం: కేటీఆర్

హైదరాబాద్, సెప్టెంబరు 21 (ప్రజాకలం):



జూరాల ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలో ఒక్క ఎకరం వంట ఎండినా అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. "జూరాలలో నీళ్ల అందుబాటులో ఉన్నప్పటికీ ఆయకట్టు పంటలకు సాగునీరు విడుదల చేయకపోవడం దుర్మార్గం. పంటలను కాపాడాల్సిన ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నది" అని ఆయన మండిపడ్డారు. సోమవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు.

తరువాయి 2వ పేజీలో...



ఒక్క చుక్క
నీళ్లొస్తలేవ్

జూరాల నీటి ఎద్దడి వాస్తవం!
సాగుకు నీళ్లిస్తే.. తాగునీటి పరిస్థితి ఏంటి?

హైదరాబాద్, సెప్టెంబరు 21 (ప్రజాకలం):

నీటి ప్రాజెక్టుల్లోకి ఒక్క చుక్క నీరు కూడా రావట్లేదని మంత్రి జూపల్లి కృష్ణారావు సీఎల్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో తెలిపారు. సాగుకు నీరు వదిలేస్తే.. తాగు నీటి పరిస్థితి ఏంటి? అని మంత్రి ప్రశ్నించారు.

తరువాయి 2లో

ప్రాజెక్టుల భూనిర్వాసితులకు పరిహారం

వెంటనే అందాలి

నిధులు ప్రభుత్వ ఖాతాల్లోనే ఉంటే సహించేది లేదు
కలెక్టర్లు స్వయంగా జోక్యం చేసుకోవాలి
నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశం



హైదరాబాద్, సెప్టెంబరు 21 (ప్రజాకలం):

భూసేకరణ, పునరావాసం ఇప్పటికే విడుదల చేసిన రూ.813 కోట్లను ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత రైతులకు అందించాలని జిల్లాల కలెక్టర్లు, అధికారులను నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. నిధులు విడుదలైనా ప్రభుత్వ ఖాతాల్లోనే ఉండిపోవడం, మరోవైపు భూసేకరణ పూర్తికాక సాగునీటి ప్రాజెక్టులు నిలిచిపోవడం సమంజసం కాదని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, పునరావానం-పునర్వ్యవస్థీకరణ పనులు, పరిహారం చెల్లింపుల పురోగతిపై సోమవారం సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో మంత్రి ఉత్తమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎం కార్యదర్శి మాణిక్‌రాజ్, ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ సుల్తానియా, భూసేకరణ కమిషనర్ శివకుమార్‌నాయుడు పాల్గొన్నారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఇప్పటివరకు భూసేకరణ, పునరావాసం- పునర్వ్యవస్థీకరణకు సంబంధించి రూ.3,101 కోట్ల విలువైన టోకెన్‌లు సమర్పించగా, ప్రభుత్వం రూ.2,504 కోట్లు విడుదల చేసినట్లు అధికారులు వివరించారు. ప్రస్తుతం జిల్లా స్థాయిలో ఉన్న రూ.813 కోట్లలో రూ.502 కోట్లు భూసేకరణ అధికారుల వద్ద, మరో రూ.311 కోట్లు కలెక్టర్ల వద్ద ఉన్నట్లు తెలిపారు. ఈ పరిస్థితిపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. నిధులు విడుదలైన తరువాత అవి తప్పనిసరిగా భూములు కోల్పోయిన రైతులకు చేరాలని స్పష్టం చేశారు.

కలెక్టర్లు వ్యక్తిగతంగా చొరవ తీసుకొని రైతులతో సంప్రదింపులు జరిపి అవార్డుల ప్రక్రియ, పరిహారం చెల్లింపులను వేగవంతం చేయాలని ఆదేశించారు. రైతులకు పరిహారం చెల్లించడం సాధ్యం కాకపోతే, అందుకు గల కారణాన్ని స్పష్టంగా తెలియజేసి నిధులను తిరిగి ప్రభుత్వానికి పంపాలని సూచించారు.

తరువాయి 2వ పేజీలో...

పట్టణ పేదల సొంతింటి కలకు తొలి అడుగు

మొదటి పేజీ తరువాయి...

ఇందిరమ్మ టవర్స్‌లో లబ్ధిదారులకు 17 నుంచి 20 గజాల వరకు అన్‌డివైడెడ్ షేర్‌తో పాటు అపార్ట్‌మెంట్‌పై పూర్తి హక్కులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని, సేల్ డీడ్‌ను రిజిస్ట్రేషన్ చార్జీలు లేకుండా అందించే విధంగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

ఇందిరమ్మ టవర్స్ లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి రాజకీయ జోక్యానికి, పైరవీలకు తావులేదని మంత్రి స్పష్టం చేశారు.

లాటరీ విధానంలో పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని, ఎవరి సిఫార్సులు, ఒత్తిళ్లకు లొంగకుండా అర్హత ఆధారంగా ఎంపిక జరుగుతోందన్నారు. తెలంగాణ హౌసింగ్ బోర్డు కూడా 'క్యూర్' ప్రాంతంలో లాటరీ ఎంపికలను పబ్లిక్‌గా ప్రకటించి, అభ్యంతరాలు స్వీకరించే విధానాన్ని అమలు చేస్తోందన్నారు. ప్రస్తుతం ఒక్కో నియోజకవర్గంలో తొలి విడతగా 480 ఇళ్ల చొప్పున నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని, ఇప్పటికే పలుచోట్ల టెండర్లు, అగ్రిమెంట్ ప్రక్రియ పూర్తయిందని, త్వరలో నిర్మాణ పనులు వేగం పుంజుకుంటాయని చెప్పారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాలల్లో తొలి దశలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసి, ఒక్కో ఇంటికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోందని, రెండో దశలో మరో 2.50 లక్షల ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. హైదరాబాద్ నగర పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇందిరమ్మ టవర్స్ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.

''ఇక్కడ దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి పేద కుటుంబం నిరాశ చెందాల్సిన అవసరం లేదు. రెండో విడత, మూడో విడత, నాలుగో విడత, ఐదో విడతగా కూడా ఇళ్లు నిర్మిస్తాం. రాబోయే రెండున్నర సంవత్సరాల్లో 'క్యూర్' ప్రాంతంలో అర్హులైన పేదలకు దశలవారీగా ఇళ్లు అందిస్తాం'' అని మంత్రి హామీ ఇచ్చారు. ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసి, వచ్చే బోనాల నాటికి ఇక్కడి నుంచే లబ్ధిదారులతో బోనాలు ఎత్తించే విధంగా నిర్మాణాలను వేగవంతం చేస్తామని అన్నారు. ఇందిరమ్మ టవర్స్ నిర్మాణంలో నాణ్యత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, లబ్ధిదారులు తమ ఇళ్లు ఎలా కడుతున్నారో మీ కళ్ల ముందే మీరు చూసుకోవచ్చు. వారానికి ఒకసారి వచ్చి నిర్మాణ పనులను పరిశీలించండి. నాణ్యతలో లోపం కనిపిస్తే అక్కడే ఉన్న అధికారులకు ఫిర్యాదు చేయండి. ఆ సమస్యను పరిష్కరించే బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు..

"ఇది ప్రభుత్వం ఇచ్చే ఒక గిఫ్ట్ కాదు.. మీ పిల్లలకు, మీ భవిష్యత్ తరాలకు మిగిలే ఆస్తి. రాయదుర్గం వంటి ప్రాంతంలో 'నాకూ ఒక సొంత అపార్ట్‌మెంట్ ఉంది' అని మీ పిల్లలు గర్వంగా చెప్పుకునేలా ఈ ఇంటిని కాపాడుకోండి" అని మంత్రి కోరారు. గతంలో పేదలకు ఇళ్లు ఇస్తామని చెప్పి నగరానికి 30-40 కిలోమీటర్ల దూరంలో నిర్మించిన విధానాలకు భిన్నంగా, కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ నడిబొడ్డునే పేదలకు ఇళ్లు నిర్మిస్తోందని మంత్రి అన్నారు. పేదలకు ఇళ్లు నిర్మించే కార్యక్రమాన్ని కూడా రాజకీయ విమర్శలకు ఉపయోగించుకోవడం సరికాదని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో పేదల ఇళ్ల విషయంలో ఇచ్చిన హామీలు, అమలు చేసిన పనులపై ప్రజలే నిర్ణయం తీసుకున్నారని చెప్పారు.

ప్రాజెక్టుల భూనిర్వాసితులకు పరిహారం వెంటనే అందాలి

మొదటి పేజీ తరువాయి...

అలా కాకుండా నెలల తరబడి ఖాతాల్లో ఉంచడానికి వీల్లేదని స్పష్టం చేశారు. సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, పునరావాసం, అటవీ అనుమతుల అవసరాల కోసం 2026లో రూ.6 వేల కోట్లు అందిస్తామని సీఎం హామీ ఇచ్చిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. ప్రాధాన్య ప్రాజెక్టుల పనులు నిధుల కొరతతో ఆలస్యం కాకూడదన్న ఉద్దేశంతోనే ఈ మొత్తాన్ని నీటిపారుదల శాఖ సాధారణ బడ్జెట్‌కు అదనంగా సమకూరుస్తున్నట్లు మంత్రి తెలిపారు.

రైతుల పట్ల మానవీయంగా వ్యవహరించాలి..

భూములు కోల్పోతున్న రైతుల పట్ల అధికారులు న్యాయబద్ధంగా, మానవీయంగా వ్యవహరించాలని మంత్రి సూచించారు. అవార్డులు జారీ చేసి, చెల్లింపులకు అన్ని ఏర్పాట్లు పూర్తయిన తరువాతే టోకెన్లు ఇవ్వాలని స్పష్టం చేశారు. అవార్డు ప్రకటించిన తరువాత కూడా పరిహారం చెల్లింపులు ఆలస్యమైన కేసుల్లో నిబంధనల ప్రకారం రైతులకు వడ్డీ చెల్లించాలని ఆదేశించారు. కోర్టు కేసులు, యాజమాన్య వివాదాల కారణంగా నిలిచిపోయిన భూసేకరణ కేసులన్నింటినీ ప్రత్యేకంగా నమోదు చేసి, అడ్వొకేట్ జనరల్‌తో చర్చించి వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. నల్గొండ, యాదాద్రి భువనగిరి, నారాయణపేట, సిద్దిపేట, వికారాబాద్, జగిత్యాల, హనుమకొండ తదితర జిల్లాల్లో భూసేకరణకు ఎదురవుతున్న సమస్యలను మంత్రి జిల్లాలవారీగా సమీక్షించారు. నల్గొండ జిల్లాలోని చింతపల్లి రిజర్వాయర్, పెండ్లిపాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, ఉదయసముద్రం, నెల్లికల్లు ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణలో జాప్యంపై ఆరా తీశారు. ముఖ్యంగా ఎస్ఎల్బీసీ సొరంగం పూర్తయిన తరువాత దాని ప్రయోజనాలు రైతులకు అందాలంటే పెండ్లిపాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ భూసేకరణను అత్యవసరంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎస్ఎల్బీసీ సొరంగం పూర్తయినా, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు అవసరమైన భూసేకరణ పూర్తికాకపోతే పెట్టిన పెట్టుబడికి ఆశించిన ప్రయోజనం దక్కదని మంత్రి హెచ్చరించారు. భూసేకరణ ప్రక్రియలో రెండు, మూడు వారాల సమయాన్ని సాధారణ పరిపాలనా జాప్యంగా భావించవద్దని కలెక్టర్లకు సూచించారు. ప్రతి దశకు నిర్దిష్ట గడువు పెట్టుకొని సాధ్యమైనంత తక్కువ సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. అనేక సాగునీటి ప్రాజెక్టుల ప్రధాన పనులు ఇప్పటికే పూర్తయ్యాయని, పంపింగ్ కాలువలు, అనుసంధాన పనులు, కొద్దిపాటి భూసేకరణ పెండింగ్‌లో ఉండటంతోనే వాటి ఫలాలు రైతులకు అందడం లేదని తెలిపారు. అందువల్ల భూసేకరణ ప్రక్రియను అత్యంత ప్రాధాన్య అంశంగా పరిగణించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ చెల్లింపులకు కేసులు పూర్తిగా సిద్ధమైన తరువాతే నిధులను కోరాలని కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వం విడుదల చేసిన నిధులు ఖాతాల్లో నిరుపయోగంగా ఉండకుండా జాగ్రత్త వహించాలని, ఆర్థిక వనరులను బాధ్యతాయుతంగా వినియోగించాలని ఆదేశించారు.

రైతులు గోస పడుతుంటే.. సీఎం చిల్లర రాజకీయాలు

మొదటి పేజీ తరువాయి...

వరదజలాలపై నిర్మించిన ప్రాజెక్టుల నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నీళ్లు తీసుకెళ్తుంటే, తెలంగాణలో నికర జలాలపై నిర్మించిన ప్రాజెక్టుల కింద ఉన్న రైతాంగానికి సాగునీరు అందించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఏపీ నీళ్లు తీసుకెళ్తుంటే తెలంగాణ ప్రభుత్వం చోద్యం చూస్తున్నదని దుయ్యబట్టారు. "ఎల్ నినో కంటే ఎల్ -కాంగ్రెస్‌తోనే తెలంగాణకు ఈ దుస్థితి దాపురించింది" అని ఆయన విమర్శించారు. ఈ ఏడాది కృష్ణా నదిలో తెలంగాణకు అందుబాటులోకి వచ్చిన 248 టీఎంసీల నీటిలో కేవలం 28 టీఎంసీలనే వినియోగించుకోవడం సిగ్గుచేటన్నారు.

అరెస్టులకు భయపడం

"పాలమూరు బిడ్డనని గొప్పగా చెప్పుకునే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. పాలమూరు రైతులకు మొదటి శత్రువుగా మారారు. సొంత జిల్లా రైతులు సాగునీటి కోసం అరిగోస పడుతుంటే వారి సమస్యలను పరిష్కరించకుండా సీఎం చిల్లర రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుతున్నారు. పాలమూరు రైతుల ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలకే ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నది" అని కేటీఆర్ మండిపడ్డారు. నీళ్ల కోసం ఆందోళనకు దిగిన జూరాల ఆయకట్టు రైతాంగానికి సంఘీభావంగా నిరసన తెలిపిన బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఇది దుర్మార్గ చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టులకు బీఆర్ఎస్ భయపడబోదన్నారు.

వైఖరి మార్చుకోకుంటే ఉద్యమమే

ప్రభుత్వ వైఖరి మార్చుకోకుంటే పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుడతామని కేటీఆర్ హెచ్చరించారు. అవసరమైతే ప్రభుత్వ కార్యాలయాలను దిగ్బంధిస్తామన్నారు. అన్నదాతల విషయంలో రాజకీయాలు చేస్తే సహించబోమని ఆయన తెలిపారు. పాలమూరు- ప్రాజెక్టులోని నార్లాపూర్ మోటర్లను, కాళేశ్వరం ప్రాజెక్టులోని కన్నెపల్లి మోటర్లను వెంటనే ఆన్ చేసి రైతులకు నీటిని అందించాలని డిమాండ్ చేశారు. పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వంతో మాట్లాడి 10 టీఎంసీల నీటిని తీసుకొచ్చి వంటలను కాపాడాలన్నారు. జూరాల ప్రాజెక్టులో 9 టీఎంసీల నీటి లభ్యత ఉన్నప్పటికీ నీటిని విడుదల చేయకుండా ప్రభుత్వం కుంటి సాకులు చెబుతున్నదని ఆయన విమర్శించారు. తాగునీటి అవసరాలకు కేవలం 2 టీఎంసీల నీరు సరిపోతుందని తెలిసినా మిగిలిన నీటిని ఆయకట్టు పంటలకు విడుదల చేయకుండా రైతులను సంక్షోభంలోకి నెట్టాలని ప్రభుత్వం చూస్తున్నదని ఆరోపించారు.

సిరిసిల్ల ప్రజలకు ఏం చెప్తారు?

భూముల విషయంలో బీఆర్ఎస్ నేతలు ఎవరైనా తప్పు చేసి ఉంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ చట్టప్రకారం ఎలాంటి చర్యలైనా తీసుకోవచ్చని కేటీఆర్ అన్నారు. అయితే కాంగ్రెస్ నాయకులు భూముల వద్దకు వెళ్లి డ్రామాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతల ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని తాము చేసిన సవాల్‌కు ఇప్పటివరకు ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. "సిరిసిల్లకు వెళ్తానని చెబుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అక్కడికి వెళ్లి ప్రజలకు ఏం సమాధానం చెబుతారు? సిరిసిల్ల నేతన్నల ఆత్మహత్యలకు తానే కారణమని చెప్పుకుంటారా? మూడుసార్లు ఎగ్గొట్టిన రైతుబంధు గురించి ప్రజలకు వివరిస్తారా?" అని నిలదీశారు. అసెంబ్లీలో సీఎం ప్రకటించినట్లుగా సిరిసిల్లలో 8 వేల ఎకరాలు కబ్జా చేసిన వారి వివరాలను బయటపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఆ వివరాలు బయటపెట్టలేకపోతే తప్పుడు ఆరోపణలు చేసినట్లు అంగీకరించి సిరిసిల్ల ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు.

ఒక్క చుక్క నీళ్లొస్తలేవ్

మొదటి పేజీ తరువాయి...

జూరాల వద్ద ఎందుకు అదనంగా రిజర్వాయర్ నిర్మాణం ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. కాళేశ్వరం నుంచి ఎర్రవల్లికి నీళ్లు వస్తున్నాయన్న మంత్రి జూపల్లి జూరాల వద్ద 21 టీఎంసీల గట్టు నిర్మిస్తామన్నారు.. ఒక్క టీఎంసీ గట్టు కూడా నిర్మించలేదని మండిపడ్డారు. జూరాల ఆయకట్టుకు నీళ్లు ఇవ్వలేకపోవడానికి కారణం బీఆర్ఎస్సేనని ఆరోపించారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ ఒక్క రిజర్వాయర్ కూడా నిర్మించలేదని విమర్శించారు. ఆరోజు రిజర్వా యర్ నిర్మించి ఉంటే ఈనాడు ఇబ్బంది ఉండేది కాదన్నారు. జూరాల ఆయకట్టుకు నీటి ఎద్దడి ఉన్నది వాస్తవమని మంత్రి స్పష్టం చేశారు. ఎల్ నినో వల్ల వ్రత్యామ్నాయ వంటలు వేసుకోవాలని రైతులకు చెప్పినట్లు మంత్రి గుర్తుచేశారు. నీటి విడుదల కోసం కర్ణాటక ప్రభుత్వంతో కూడా మాట్లాడుతు న్నామని నూచించారు. కృష్ణా జలాలను ఏపీ ఎక్కువగా వాడుకుంటుందని కేసీఆర్ అంటున్నారు. బీఆర్ఎస్ హయాంలోనే కృష్ణా జలాలను ఏపీ ఎక్కువగా వాడుకుందని జూపల్లి ఆరోపించారు. ఇరిగేషన్ పై అవగాహన ఉండే కేటీఆర్ మాట్లాడుతున్నారా? ఐదు మోటర్లు ఉంటే మూడే నడిపించారని ఆరోపించారు. రైతులకు 6 గంటలకు మించి కరెంట్ ఇవ్వట్లేదని మాట్లాడుతున్నారని, గతంలో లాగ్ బుక్ లు కూడా చూడనివ్వలేదని ఎద్దేవా చేశారు. డిసెంబర్ లో 19,542 మెగా వాట్ల విద్యుత్ వినియోగం జరిగిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో 15 వేల మెగా వాట్లే విద్యుత్ ఉపయోగించారని వివరించారు.

వానమ్మ నీ జాడ ఎక్కడ..!?

మొదటి పేజీ తరువాయి...

పవనాలు తారుమరవుతున్నాయి.! రోజురోజుకు వర్షాభావ చక్రం తలకిందులు అవుతుంది. తద్వారా రైతన్నలు జూన్ నెల ప్రారంభం నుంచే వ్యవసాయానికి సిద్ధమవుతున్నా అందుకు వర్షా దేవుడు కూడా కనికరించడం లేదు.! మనిషి చేజేతులా చేసుకుంటున్నా పర్యవ సనాలకు మనిషే మచ్చగా మిగిలిపోతున్నారు. విపరీత స్వార్థ బుద్ధి వల్ల ఊహించని పరిణామాలు కొని తెచ్చుకుని "మా" "నవ" జీవనానికి మాయని మచ్చగా మిగిలిపోతున్నాము.!

వ్యవసాయమే లేకుంటే
ఏ సాయము ఉండదు ఇక..!

భారతదేశం లాంటి వ్యవసాయ ప్రాధాన్యత దేశాల్లో వ్యవసాయం అసహనంగా మారిపోతుంది.! అన్నం పెట్టె రైతన్నకి కష్టకాలం వస్తే మనకు అన్నం పెట్టే వారే కరవవుతారు.! ఆరుగాలం కష్టించి పనిచేయడానికి అన్నదాతలు సిద్ధంగా ఉన్నా అందుకు పరిస్థితులు, పర్యావరణం సహకరించక దిక్కు తోచని స్థితిలో రైతన్న విలవిలలాడుతున్నారు.! వ్యవసాయాన్ని జీవనాధారంగా చేసుకొని బ్రతుకు ఈడుస్తున్న అన్నదాతలకు కన్నీటి గాథలు మిగులుతున్నాయి.! కొందరు రైతులు ఉన్న కాస్త భూమిని అమ్ముకొని వ్యవసాయాన్ని విడిచి ప్రత్యామ్నాయ మార్గాల అన్వేషణకు బయలుదేరుతున్నారు.!

వర్ష గండంతో మరింత
ప్రీమియం కానున్న రేట్లు..!?

నేటి ఉరుకుల పరుగుల ప్రపంచంలో వర్షాభావ పరిస్థితులు ముఖ్యంగా వ్యవసాయ రంగం మీద తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. తద్వారా రైతులు పండించే వరితో పాటు ఇతర ధాన్యాల రేట్లు విపరీతంగా పెరగనున్నాయని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు.! మార్కెట్లో డిమాండ్కు తగ్గ సప్లై లేకపోవడంతో రైస్ తో పాటు నిత్యవసర సరుకులకు, ఇతర చిరుధాన్యాలకు రెక్కలు రానున్నాయి.! ఎప్పుడు లేని విధంగా రైతులు కొత్త కొత్త నష్టాలను వ్యవసాయంలో చవిచూ స్తుండడంతో ఏం చేయాలో పాలుపోవడం లేదు. ప్రభుత్వాలు పెద్ద మనసుతో ఆలోచించి రైతన్నకు కొండంత అండ ఇవ్వాల్సిన అవసరం ఉంది. వ్యవసాయ ఆధారిత ప్రాంతాలకు ప్రాముఖ్యత ఇచ్చి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుని వ్యవసాయ ప్రకృతిని పరిరక్షించాల్సిన బాధ్యత ఇటు ప్రభుత్వాలపైన, ప్రజలందరిపై ఎంతైనా ఉంది.!

బీసీ సంక్షేమంపై మంత్రి పొన్నం సమీక్ష

మొదటి పేజీ తరువాయి...

నాణ్యమైన విద్య.. పౌష్టికాహారంపై దృష్టి

మహాత్మా జ్యోతిబా ఫూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల విద్యాసంస్థలు, బీసీ వనితిగృహాల వనితీరును మంత్రి సమీక్షించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని సూచించారు. చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వాలని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి మెరుగైన ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. విద్యా ప్రమాణాల పెంపు, మౌలిక వసతులు, క్రీడలు, సిబ్బంది నియామకాలు, డిజిటల్ విద్య, ఉన్నత విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై సమావేశంలో చర్చించారు.

బీసీల ఆర్థికాభివృద్ధికి చర్యలు

బీసీల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బీసీ స్టడీ సర్కిల్ ద్వారా నైపుణ్యాభివృద్ధి, పోటీ పరీక్షలకు శిక్షణ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతోపాటు వివిధ రంగాల్లో ప్రతిభను పెంపొందించుకునేలా అవకాశాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.

327 గురుకులాలు.. 21కే సొంత భవనాలు

రాష్ట్రంలో 327 బీసీ గురుకుల పాఠశాలలు ఉండగా, వాటిలో కేవలం 21 పాఠశాలలకే సొంత భవనాలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. మిగిలినవి అద్దె భవనాల్లో కొనసాగుతున్న నేపథ్యంలో సొంత భవనాల నిర్మాణానికి అవసరమైన స్థలాలను గుర్తించాలని మంత్రి ఆదేశించారు. ఇందుకోసం జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

ఇప్పటికే స్థలం అందుబాటులో ఉన్న గురుకులాలకు భవనాల నిర్మాణం చేపట్టేందుకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో చర్చించి అవసరమైన నిధులు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

అనుమతులు ఒకలా.. నిర్మాణాలు మరోలా!

మొదటి పేజీ తరువాయి...

పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఉన్నతాధికారులు ప్రత్యేకంగా దృష్టిసారించి మున్సిపల్ పరిధిలోని నిర్మాణాలపై సమగ్ర తనిఖీలు నిర్వహించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

అనుమతులు గృహ నిర్మాణానికి..
నిర్మాణాలు వాణిజ్యానికి?

మెట్‌పల్లి పట్టణంలో కొన్ని నిర్మాణాలకు గృహ నిర్మాణం కోసం అనుమతులు తీసుకుని, క్షేత్రస్థాయిలో మాత్రం వాణిజ్య అవసరా లకు అనుగుణంగా నిర్మాణాలు చేపడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. టీఎస్‌బీపాస్ ద్వారా దరఖాస్తు చేసుకునే సమయంలో పేర్కొన్న నిర్మాణ వివరాలకు, వాస్తవంగా జరుగుతున్న నిర్మాణాల కు మధ్య వ్యత్యాసం ఉంటే సంబంధిత అధికారులు తనిఖీ చేసి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకో వాల్సి ఉంటుంది. అయితే కొన్ని ప్రాంతాల్లో నిర్మాణాలు జరుగుతున్న తీరుపై పర్యవేక్షణ లోపించిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. నిర్మాణ అనుమతులు, సెట్‌బ్యాక్‌లు, అదనపు అంతస్తులు, భవన వినియోగం వంటి అంశాలపై అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

పర్యవేక్షణ కమిటీ ఏం చేస్తోంది?

అక్రమ అంతస్తులు, నిబంధనలకు విరుద్ధమైన నిర్మాణాలపై పర్యవేక్షణ కోసం సంబంధిత అధికారులతో కూడిన కమిటీ ఉన్నప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టారనే అంశంపై స్పష్టత లేదని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై రాతపూర్వక ఫిర్యాదు చేయాలని అధికారులు సూచిస్తున్నప్పటికీ, ఇప్పటికే ఫిర్యాదులు చేసిన సందర్భాల్లో తీసుకున్న చర్యలను ప్రజలకు వెల్లడించాలని వారు కోరుతున్నారు. మెట్‌పల్లి పట్టణంలో నిర్మాణ అనుమతులు, క్షేత్రస్థాయి నిర్మాణాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, అధికారుల పర్యవేక్షణ తీరుపైనా ఉన్నతాధికారులు సమీక్షించాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

యాదా రాజా..! తదా ప్రజా.!!
అన్న రీతిలో అక్రమ నిర్మాణాలు..

వెరసి మెట్‌పల్లి మున్సిపాలిటీ అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారిందన్న ఆరోపణలు మెట్‌పల్లి పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనుమతులు ఒక రీతిలో తీసుకుని.. క్షేత్రస్థాయిలో నిర్మాణాలు మరో రీతిలో చేపడుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.నిబంధనల ప్రకారం పాటించాల్సిన సెట్ బ్యాక్‌లు, నిర్మాణ అనుమతులు, పార్కింగ్ తదితర అంశాలను పక్కనపెట్టి కొందరు నిర్మాణదారులు పనులు చేపడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు స్థానికంగా వినిపిస్తున్నాయి.అయితే నిబంధనలు ఉల్లంఘిస్తున్న నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేసి, అనుమతులకు అనుగుణంగానే నిర్మాణాలు జరిగేలా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

నిద్రావస్థలో టౌన్ ప్లానింగ్ విభాగం...?

అనుమతులకు సంబంధించిన పత్రాలు జారీ చేసిన తర్వాత నిర్మాణాలు నిబంధనలకు అనుగుణంగా జరుగుతున్నాయా లేదా అన్న విషయాన్ని టౌన్ ప్లానింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాల్సి ఉంటుంది. అయితే మెట్‌పల్లి మున్సిపాలిటీలో కొందరు ఇంటి నిర్మాణదారులు స్థానిక నేతల అండదండలతో నిబంధనలను పక్కనపెట్టి ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేపడుతున్నారనే విమర్శలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. అనుమతుల్లో పేర్కొన్న నిబంధనలకు భిన్నంగా నిర్మాణాలు చేపడుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా కొందరు నేతలకు ముడుపులు ముట్టజెప్పడం వల్లే అక్రమ నిర్మాణాలకు అడ్డంకులు లేకుండా పోతున్నాయనే అభిప్రాయాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ అనుమతులు ఒకలా ఉండగా.. క్షేత్రస్థాయిలో నిర్మాణాలు మరోలా సాగుతున్నాయనే ఆరోపణల నేపథ్యంలో టౌన్ ప్లానింగ్ విభాగం సమగ్రంగా తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు.

కోడేరు పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత

డిప్యూటేషన్‌పై వెళ్లిన ఉపాధ్యాయులను వెంటనే వెనక్కి రప్పించాలని ఎస్ఎఫ్ఐ, కోడేరు యూత్ క్లబ్ డిమాండ్



నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 21 ప్రజాకలం (ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉన్నప్పటికీ ఉన్న ఉపాధ్యాయులను సైతం డిప్యూటేషన్ పేరుతో ఇతర ప్రాంతాలకు పంపించడం సరికాదని ఎస్ఎఫ్ఐ, కోడేరు యూత్ క్లబ్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల కొరత కారణంగా కొన్ని తరగతులను ఒకే గదిలో నిర్వహిస్తూ విద్యార్థులకు బోధన కొనసాగిస్తున్న పరిస్థితుల్లో డిప్యూటేషన్లతో మరింత ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వారు పేర్కొన్నారు.

ఈ సమస్యపై ఎస్ఎఫ్ఐ నాయకులు వి. రాజేష్, గణేష్, కోడేరు యూత్ క్లబ్ వ్యవస్థాపకులు పి. తిరుపతయ్య ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి పాఠశాల ఎదుట బైఠాయించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన మేరకు ఉపాధ్యాయులను నియమించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఉపాధ్యాయుల కొరతతో ఇప్పటికే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న సమయంలో అదే పాఠశాల నుంచి ఉపాధ్యాయులను ఇతర ప్రాంతాలకు డిప్యూటేషన్‌పై పంపడం వల్ల బోధనా ప్రక్రియ మరింత దెబ్బతింటుందని అన్నారు. డిప్యూటేషన్‌పై వెళ్లిన ఉపాధ్యాయులను వెంటనే తిరిగి సంబంధిత పాఠశాలకు రప్పించాలని డిమాండ్ చేశారు.అలాగే డిప్యూటేషన్లపై సమగ్రంగా విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా ఉంటే బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేసి, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బోధనా సిబ్బందిని కేటాయించాలని డిమాండ్ చేశారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే విద్యార్థులతో కలిసి మండల కేంద్రంలోని సంబంధిత ప్రభుత్వ ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసి విద్యార్థుల విద్యా హక్కును కాపాడాలని కోరారు.

ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ



రుద్రంగి, సెప్టెంబర్ 21, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రానికి చెందిన లబ్ధిదారులు పున్నూరి మల్లవ్వ మరియు రేగుల మల్లవ్వ లకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా అట్టి ఇంటి నిర్మాణ పనులకు సోమవారం గ్రామ సర్పంచ్ గండి నారాయణ భూమిపూజ చేసి పనులు ప్రారంబించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అందిస్తున్న సహాయంతో సొంతింటి కలను సాకారం చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు తర్రె లింగం, మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రం గంగనర్సయ్య , వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రోడ్లపై నిర్మాణ వ్యర్థాలు..!

- కాలనీ వాసుల అవస్థలు..!!

మెట్ పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 21 (ప్రజాకలం):-

భవన నిర్మాణ వ్యర్థాలను తరలించే ట్రాక్టర్ డ్రైవర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా, ట్రాక్టర్లకు తగిన రక్షణ ఏర్పాట్లు లేకుండానే నిర్మాణ వ్యర్థాలను తరలిస్తుండటంతో రోడ్ల పై దుమ్ము, దూళి వ్యాపించడంతోపాటు వ్యర్థాలు పడిపోతున్నాయని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మెటపల్లి పట్టణంలో ని కాలనిలో ఆదివారం ఓ ట్రాక్టర్ నిర్మాణ వ్యర్థాలను తరలిస్తూ వేగంగా వెళ్లడంతో రోడ్డుపై వ్యర్థాలు పడిపోయి ప్రజలకు అసౌకర్యంగా మార్చినట్లు స్థానికులు ఆరోపించారు. సామర్థ్యానికి మించి వ్యర్థాలను తరలించడం, వాహనాలను సక్రమంగా కవరింగ్ చేయకపోవడం వల్ల వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిర్మాణ వ్యర్థాలను తరలించే వాహనాలపై పర్యవేక్షణ పెంచాలని, నిబంధనలు ఉల్లంఘించే డ్రైవర్లపై చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు. వాహనాల సామర్థ్యానికి మించి వ్యర్థాలను తరలించకుండా చర్యలు తీసుకోవడంతోపాటు డ్రైవర్లకు ట్రాఫిక్, పారిశుధ్య నిబంధనలపై అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు.



కౌన్సిలర్ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



మెట్ పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 21 (ప్రజాకలం):

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మెట్పల్లి పట్టణంలోని 3వ వార్డు ఇంద్రానగర్‌లో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. 3వ వార్డు కౌన్సిలర్, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ స్పోక్స్‌పర్సన్ బత్తుల నరేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ స్మార్ట్ రేషన్ కార్డు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, వార్డు ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కొండ లక్ష్మణ్ బాపూజీ కి ఘన నివాళి

గొల్లపల్లి సెప్టెంబర్ 21 ప్రజాకలం ప్రతినిధి

గొల్లపల్లి మండలం రంగదామునిపల్లిలోస్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కుల బాంధవులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన మంత్రి పదవినే తృణప్రాయంగా త్యాగం చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. వారు చేసిన నిస్వార్థ సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం ఆయనను 'తెలంగాణ జాతిపిత'గా ప్రకటించి సముచితంగా గౌరవించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, వరంగల్ పట్టణంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన విమానాశ్రయానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు గుంటుకుల మహేందర్, ఉప సర్పంచ్ ఎనగందుల శ్రీనివాస్, నాయకులు పెద్దూరి తిరుపతి, జక్కుల మల్లేశం, భోగ ప్రశాంత్, రాపల్లి శ్రీహరి, మాటేటి రమణ, పతి, నడిమిట్ల రాజేశం, రాపల్లి కైలాసం, మాటేటి శ్రీను, నడిమెట్ల సత్తయ్య, పెద్దూరి ప్రభాకర్, పెద్దూరి శంకరయ్య, పెద్దూరి సంతోష్, నడిమెట్ల రవి, మాటేటి భీమరాజు, ఓల్లాల శివ, పెద్దూరి కుమారస్వామి తదితర కుల బాంధవులు పాల్గొన్నారు.



అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా పోషణ మాసం

రుద్రంగి, సెప్టెంబర్ 21,(ప్రజాకలం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని ఒకటవ వార్డులోని అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ అంబటి సరితా ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఒకటవ వార్డు సభ్యులు గసికంటి ప్రేమల రాజు, గ్రామ కార్యదర్శి స్వామి, ముఖ్య అతిథులుగా హాజరై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం వార్డు సభ్యురాలిని సన్మానించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు గసికంటి ప్రేమల మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలు పోషకాహారం తీసుకోవడం ద్వారానే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అనంతరం గ్రామ కార్యదర్శి స్వామి మాట్లాడుతూ.. గ్రామంలోని గర్భిణులు, బాలింతలు రక్తహీనత బారిన పడకుండా ఉండటానికి ఆకుకూరలు, పండ్లు, పాలు, గుడ్లు వంటి పోషకాలు ఉన్న ఆహారాన్ని రోజువారీగా తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని,



అంగన్వాడీ కేంద్రాల పనితీరుపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు.

అంగన్వాడీ టీచర్ అంబటి సరిత మాట్లాడుతూ.. సెప్టెంబర్ నెలలో నిర్వహిస్తున్న ఈ పోషణ మాసం ఉద్దేశాలను వివరించారు.

చిన్నపిల్లల్లో కుంగుబాటు, బరువు తక్కువగా ఉండటం వంటి సమస్యలను నివారించడానికి తల్లులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, పిల్లల ఎదుగుదలకు అవసరమైన ఆహార నియమాలను ఆమె తల్లులకు అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రంలో ఉన్న సమస్యలను గ్రామ కార్యదర్శి కి,వార్డు సభ్యుల కు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి



- మెట్ పల్లి ఎస్సై కిరణ్

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి సెప్టెంబర్ 21(ప్రజాకలం): వినాయక నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని మెట్ పల్లి ఎస్సై కిరణ్ సూచించారు. మెట్పల్లి మండలం వేంపేట్ గ్రామంలో గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో వినాయక మండపాల నిర్వాహకులు, యూత్ అధ్యక్షులు, సభ్యులతో నిమజ్జన ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎస్సై కిరణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్సై కిరణ్ మాట్లాడుతూ నిమజ్జన సమయంలో భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, యువత తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. ముఖ్యంగా డీజే వినియోగం, అధిక శబ్దం, శబ్ద కాలుష్యానికి సంబంధించి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. పోలీసుల సూచనలకు అనుగుణంగా నిమజ్జన వేడుకలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా నిర్వహించాలని సూచించారు.సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని అందరూ ఐక్యత, సోదరభావంతో విజయవంతం చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా సహకరించాలని సూచించారు. మండపాల నిర్వాహకులు, యూత్ ప్రతినిధులు మాట్లాడుతూ నిమజ్జన కార్యక్రమం విజయవంతంగా జరిగేలా గ్రామపంచాయతీ పాలకవర్గం, పోలీసులకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

అనంతరం ఎస్సై కిరణ్‌ను గ్రామపంచాయతీ పాలకవర్గం, మండపాల నిర్వాహకులు, యూత్ ప్రతినిధులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అల్లూరి సురేందర్ రెడ్డి, వార్డు సభ్యులు చంద్రాచారి దశకంఠ రాజు, జెల్ల శ్రీనివాస్ యాదవ్, నల్ల రాజశేఖర్ రెడ్డి, నలిమేల అంజిరెడ్డి, పాలకవర్గ సభ్యులు గోరుమంతుల రఘు, మారంపెల్లి లత-రమేశ్, బీర్కుల మౌనిక-మహేశ్, మగ్గిడి శైలజ-రాము, వివిధ వినాయక మండపాల నిర్వాహకులు, యూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

సత్వర పరిష్కారానికి చొరవ చూపాలి

ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 21 (ప్రజాకలం):

ప్రజావాణి ద్వారా ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులు, వినతులపై సమగ్ర విచారణ జరిపి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. జిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల నుంచి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల నుంచి అందే ప్రతి ఫిర్యాదును అధికారులు బాధ్యతాయుతంగా పరిశీలించి, సంబంధిత అంశంపై సమగ్ర విచారణ జరిపి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని సూచించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి, దరఖాస్తుదారులకు తగిన సమాచారం అందించాలని ఆదేశించారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 57 ఫిర్యాదులు, వినతులు అందాయని అధికారులు తెలిపారు.



ఆయా దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజ గౌడ్, డీఆర్వో కె. వై. ప్రసాద్, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

ఏండ్లు గడుస్తున్నా.. రైతుల కేసులు పోవు!

సమస్యలు పరిష్కారం కావు.. కోర్టుల చుట్టూ కర్షకుల ప్రదక్షిణలు



మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి సెప్టెంబర్ 21 (ప్రజాకలం): రైతుల సమస్యలపై శాంతియుతంగా ఆందోళన చేపట్టిన కర్షకులపై నమోదైన కేసులు ఏండ్లు గడుస్తున్నా ఇంకా కొనసాగుతుండటంతో బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమపై నమోదైన కేసులను వెంటనే రద్దు చేసి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. 2021 సెప్టెంబర్‌లో మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు మూతపడిన చెరుకు ఫ్యాక్టరీని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో రైతులు మెట్‌పల్లి డివిజన్ కేంద్రంలో శాంతియుతంగా నిరసన చేపట్టారు. అనంతరం అధికారులను కలిసి తమ సమస్యలతో కూడిన వినతిపత్రం అందించేందుకు వెళ్లిన సమయంలో అప్పటి ప్రభుత్వం రెండు కేసుల్లో 18 మంది రైతులపై కేసులు నమోదు చేసిందని రైతు నాయకులు తెలిపారు. కేసులు నమోదైనప్పటి నుంచి ఐదేళ్లుగా కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తోందని, వ్యవసాయాన్ని, పశువులను వదిలి కోర్టులకు హాజరు కావడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

మరోవైపు 2021లో రైతులు ప్రధానంగా లేవనెత్తిన అంశాల్లో ఒకటైన చెరుకు ఫ్యాక్టరీ పునరుద్ధరణ అంశం కూడా ఇప్పటికీ పరిష్కారం కాలేదని వారు పేర్కొన్నారు. రైతులపై నమోదైన కేసులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతులపై నమోదైన కేసుల నుంచి విముక్తి కల్పించడంతో పాటు అప్పటి హామీల్లో ఒకటైన షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటే రైతులకు మేలు జరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న రైతులను కోర్టుల చుట్టూ తిప్పకుండా ప్రభుత్వం సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి, బండెల మల్లన్న, మారు మురళీధర్‌రెడ్డి, కొట్టాల మోహన్‌రెడ్డి, బద్దం శ్రీనివాస్‌రెడ్డి, ఎలీషా పాపన్న, శంకర్‌రెడ్డి, వేముల కరుణాకర్‌రెడ్డి, కొమిరెడ్డి లింగారెడ్డి, వామన్‌రెడ్డి, ముత్యంరెడ్డి, కొమ్ము సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

చినుకు పడితే రోడ్డే వరద కాలువ..?

- 9వ వార్డులో రోడ్డుపై నిలిచిన వర్షం నీరు..

- ఇబ్బందులు పడ్డ కాలనీ వాసులు..

మెట్ పల్లి: టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 21 (ప్రజాకలం) పట్టణంలోని ఆదివారం భారీ వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కురిసిన భారీ వర్షంతో పట్టణంలోని 9 వార్డు రోడ్లపై వర్షపు నీరు నిలిచిపోయింది.



దీంతో స్థానికులు, వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రధాన రహదారిపై నీరు నిలవడంతో ద్విచక్ర వాహనదారులు, పాదచారులు అవస్థలు పడ్డారు. వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని స్థానికులు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు.

కోతుల బెడద - నివారణ చర్యలు

చేపట్టాలని ప్రజావాణిలో వినతిపత్రం



ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 21(ప్రజా కలం ప్రతినిధి)

ఇబ్రహీంపట్నంలో గత కొన్ని నెలలుగా కోతుల సంచారం తీవ్రమై, ప్రజలు భయాందోళనల మధ్య గడుపుతున్నారని, వెంటనే అధికారులు స్పందించి కోతుల బెడద నుండి రక్షణ కల్పించాలని తెలంగాణ జనసమితి (టీజెస్) నాయకులు, కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం రోజున ఇబ్రహీంపట్నం మండల ఎంపీడీఓ. తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ... గ్రామంలో కోతులు జనావాసాల్లోకి చొరబడి ఇళ్లలోని ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లడమే కాకుండా మహిళలు, చిన్నపిల్లలు, వృద్ధులపై దాడులు చేసి గాయపరుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా కోళ్లు, పెంపుడు జంతువులను సైతం చంపి తింటూ భయాందోళనకర వాతావరణాన్ని సృష్టిస్తున్నాయని తెలిపారు. ఊరిలో ప్రజలు నెమ్మదిగా జీవించలేని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, కోతులను పట్టుకుని అడవుల్లోకి తరలించేలా విధానపరమైన చర్యలు చేపట్టాలని, గ్రామ నివాసితులను ఈ సమస్య నుండి కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జనసమితి పార్టీ జిల్లా కార్యదర్శి చింతకుంట శంకర్, మండల అధ్యక్షులు కంతి రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు ఏశాల గంగారెడ్డి, నాయకులు ఎండీ రిజ్వాన్, కె. హరీష్, ఏ. సురేష్ , కస్తూరి భూమేశ్వర్ మరియు గ్రామస్థులు పాల్గొన్నార...

గ్రీవెన్స్ డేలో 12 మంది ఫిర్యాదుల స్వీకరణ

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి

జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్

జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 21 (ప్రజాకలం): ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ ఐపీఎస్ 12 మంది అర్జీదారుల




నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఫిర్యాదులకు సంబంధించి సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన ఎస్పీ, సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించి, వారి వినతులను స్వీకరించాలని, ప్రతి ఫిర్యాదుపై క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి వేగంగా స్పందించాలని అధికారులకు సూచించారు.

ఇంద్రసేన మహా గణపతిని దర్శించుకున్న భక్తులు

పెద్ద ఎత్తున అన్నదానం

మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 21 (ప్రజాకలం):-

మెట్‌పల్లి పట్టణంలోని ప్రసిద్ధ ఇంద్రసేన మహా గణపతి మండపం వద్ద మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి వేడుకల్లో భాగంగా ఇంద్రసేన మహా గణపతిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాద కార్యక్రమంలో సుమారు 3,000 మందికి పైగా భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించినట్లు నిర్వాహకులు తెలిపారు. మహిళలు, పిల్లలు, వృద్ధులు అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తుల సందడితో ఇంద్రసేన మహా గణపతి మండపం వద్ద పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన దాతలు, భక్తులు, యూత్ అధ్యక్షులు, సభ్యులకు ఉత్సవ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. దేవుని కృపతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా ప్రార్థించారు.



ప్రజా కలం
మంగళవారం, సెప్టెంబర్ 22, 2026

విద్యాసంస్థల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడాలి

దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుంది. అయితే మన విద్యావ్యవస్థలో ఇప్పటికీ ఒక ప్రాథమిక ప్రశ్నకు నరైన నమాధానం దొరకడం లేదు-పిల్లలు నిజంగా నేర్చుకుంటున్నారా? ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపడుతున్నప్పటికీ బోధన ప్రమాణాలు ప్రాంతానికోలా మారుతున్నాయి. మరోవైపు భారీ ఫీజులు వసూలు చేసే అనేక ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో కూడా పరీక్షా మార్కులు, కోచింగ్, జ్ఞాపకశక్తి ఆధారిత బోధనకే అధిక ప్రాధాన్యం కనిపిస్తోంది. విద్యార్థిలో ఆలోచన, ప్రశ్నించడం, సమస్య పరిష్కారం, సృజనాత్మకత పెంచే బోధన మాత్రం ఇంకా బలపడాల్సి ఉంది. 2024 వార్షిక విద్యా స్థితి నివేదిక ఈ సమస్యను స్పష్టంగా చూపుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో 5వ తరగతి చదువుతున్న పిల్లల్లో కేవలం 44.8 శాతం మంది మాత్రమే 2వ తరగతి స్థాయి పాఠ్యాన్ని సులభంగా చదవగలిగారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఈ సంఖ్య 59.3 శాతం. ప్రైవేట్ పాఠశాలలు కొంత మెరుగ్గా ఉన్నప్పటికీ, భారీ ఫీజులకు అనుగుణంగా ఫలితాలు అత్యుత్తమంగా ఉన్నాయని చెప్పలేం. ఇక్కడే అసలు సమస్య ఉంది. ప్రభుత్వ పాఠశాల అంటే తక్కువ నాణ్యత, ప్రైవేట్ పాఠశాల అంటే తప్పనిసరిగా ఉత్తమ విద్య అనే భావన సరైంది కాదు. బోధన నాణ్యతను ఫీజు నిర్ణయించదు; ఉపాధ్యాయుల సామర్థ్యం, తరగతి గది పద్ధతి, నిరంతర మూల్యాంకనం, విద్యార్థి అవగాహన, నాయకత్వం నిర్ణయిస్తాయి. అభివృద్ధి చెందిన, అధిక పనితీరు కలిగిన విద్యా వ్యవస్థలను పరిశీలిస్తే స్పష్టమైన తేడా కనిపిస్తుంది. సింగపూర్ 2022 పీసా పరీక్షల్లో గణితం, చదవడం, విజ్ఞాన శాస్త్రంలో ప్రపంచంలో అగ్రస్థానంలో నిలిచింది. జపాన్, కొరియా, ఎస్టోనియా, ఫిన్లాండ్ వంటి దేశాలు కూడా ఉన్నత స్థాయిలో ఉన్నాయి. ఈ దేశాల్లో పాఠ్యపుస్తకం పూర్తిచేయడమే బోధన లక్ష్యం కాదు. పిల్లవాడు భావాన్ని అర్థం చేసుకున్నాడా, దాన్ని కొత్త పరిస్థితిలో ఉపయోగించగలడా, సమస్యను స్వతంత్రంగా పరిష్కరించగలడా అన్నదే ప్రధాన ప్రమాణం. అక్కడ ఉపాధ్యాయ వృత్తికే అధిక ప్రాధాన్యం ఉంటుంది. ఫిన్లాండ్, సింగపూర్, జపాన్ వంటి వ్యవస్థల్లో ఉపాధ్యాయుల ఎంపిక కఠినంగా ఉండటంతో పాటు, సేవలో ఉన్నప్పుడు నిరంతర శిక్షణకు ప్రాధాన్యం ఇస్తారు. అధిక పనితీరు కలిగిన దేశాల్లో ఉపాధ్యాయుల పరస్పర సహకారం, శిక్షణా శిబిరాలు, నిపుణుల మార్గదర్శనం విస్తృతంగా ఉంటాయని ఓఈసీడీ విశ్లేషణ చెబుతోంది. మనకు కావాల్సింది ప్రభుత్వ పాఠశాలల్లో కేవలం భవనాలు, డిజిటల్ బోర్డులు, పుస్తకాలు పెంచడం కాదు; తరగతి గది బోధనను పూర్తిగా మెరుగుపరచడం. ప్రతి విద్యార్థి చదవడం, రాయడం, గణితం, విజ్ఞాన ఆలోచనలో కనీస ప్రమాణాన్ని సాధించే వరకు ప్రత్యేక సహాయం అందించాలి. ఉపాధ్యాయులకు నిరంతర శిక్షణ, తరగతి పరిశీలన, సహచర సమీక్ష, ఫలితాల ఆధారిత మార్గదర్శనం అవసరం. ఓఈసీడీ దేశాల్లో పాఠశాలలలో ఉపాధ్యాయ బోధనను పర్యవేక్షించేందుకు తరగతి పరిశీలనలు, విద్యార్థి ఫలితాలు, సహచర సమీక్షలను విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు కూడా ఇదే ప్రమాణం వర్తించాలి. ఫీజు ఎంత వసూలు చేస్తున్నారన్నది కాదు; పిల్లవాడు ఎంత నేర్చుకున్నాడన్నదే అసలు జవాబుదారీతనం. తల్లిదండ్రులు చెల్లిస్తున్న భారీ ఫీజుకు ప్రతిఫలం కేవలం ఎయిర్‌కండిషన్డ్ తరగతి గదులు, యూనిఫాం, ప్రచార ఫలితాలు కాకూడదు. విద్యలో నిజమైన సంస్కరణ అంటే ప్రభుత్వ పాఠశాలను ప్రైవేట్ పాఠశాలలా మార్చడం కాదు; ప్రతి పాఠశాలను నాణ్యమైన పాఠశాలగా మార్చడం. ఫీజు, భవనం, బ్రాండ్ కాదు-పిల్లవాడి అవగాహన, ఆలోచనా సామర్థ్యం, భవిష్యత్తును నిర్మించే నైపుణ్యాలే విద్యకు అసలైన కొలమానం.

- సి.హెచ్. ప్రతాప్

భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు..



మల్లాపూర్, సెప్టెంబర్ 21 (ప్రజా కలం ప్రతినిధి)

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో రెడ్డి సంఘాల ఆధ్వర్యంలో కుంకుమ పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సుమారు 50 మంది మహిళలు పూజలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేపట్టారు.సాయంత్రం స్వామివారికి 41 రకాల నైవేద్యాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో మండపం వద్ద ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మరిన్ని ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

గణేశ్ నిమజ్జన బందోబస్తులో
ట్రాన్స్‌జెండర్ల భాగస్వామ్యం
- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 21 (ప్రజాకలం):

గణేశ్ నిమజ్జనోత్సవాల సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణ విధుల్లో ట్రాన్స్‌జెండర్లను భాగస్వామ్యం చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. సమాజంలోని ప్రతి వర్గానికి సమాన గౌరవం, అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ట్రాన్స్‌జెండర్లతో ఎస్పీ సమావేశమయ్యారు. నిమజ్జన బందోబస్తులో ట్రాఫిక్ నియంత్రణ విధులు నిర్వహించనున్న 17 మంది ట్రాన్స్‌జెండర్లకు టీ-షర్ట్‌లను అందజేశారు. విధుల నిర్వహణపై వారికి పలు సూచనలు, మార్గదర్శకాలు ఇచ్చారు. గణేశ్ విగ్రహాలు, భక్తులు భారీగా తరలివచ్చే ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీస్ సిబ్బందితో కలిసి వారు విధులు నిర్వహిస్తారని ఎస్పీ తెలిపారు. ప్రజల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ వంటి బాధ్యతాయుతమైన విధుల్లో భాగస్వామ్యం కావడం అభినందనీయమన్నారు.గణేశ్ నిమజ్జనోత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ విస్తృత బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టిందని తెలిపారు. నిమజ్జన మార్గాల్లో వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించడంతో పాటు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.ప్రజలు పోలీస్ శాఖ సూచనలు పాటిస్తూ ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలని ఎస్పీ కోరారు. నిమజ్జనోత్సవాలను ప్రశాంతంగా, క్రమశిక్షణతో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, టౌన్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, ట్రాన్స్‌జెండర్లు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు చేయాలి
- ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు


పెద్దపల్లి:సెప్టెంబర్21:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

గణేష్ నిమజ్జన వేడుకలను భక్తులు శాంతియుత వాతావరణంలో,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు సూచించారు.గణేష్ నవరాత్రుల సందర్భంగా పట్టణంలోని ఎల్లమ్మ గుండమ్మ చెరువు కట్ట వద్ద చేపడుతున్న నిమజ్జన ముందస్తు ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్, కమిషనర్ మరియు పోలీను అధికారులతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అనంతరం పట్టణంలోని పలు వినాయక మండపాలను స్థానిక నాయకులతో కలిసి సందర్శించి, గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా విజయరమణ రావు మాట్లాడుతూ నిమజ్జనానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు



సరైన సౌకర్యాలు కల్పించాలని,నిరంతరం అందుబాటులో ఉంటూ వేడుకలను ఘనంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్,కౌన్సిలర్లు, సంబంధిత ప్రభుత్వ అధికారులు,పోలీసు సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి
- రాష్ట్ర సీఈవో సి. సుదర్శన్ రెడ్డి



పెద్దపల్లి,సెప్టెంబర్ 21:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ఎస్ఐఆర్-2026 ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా రానున్న 30 రోజులు ప్రత్యేక దృష్టి సారించి,అక్టోబర్ 25 నాటికి అన్ని పనులను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎన్నికల అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో పెద్దపల్లి కలెక్టరేట్ నుంచి కలెక్టర్ కోయ శ్రీహర్ష,అదనపు కలెక్టర్లు శ్రీరాములు,అరుణ శ్రీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ ఫారం-6, 7, 8 దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని,చివరి నిమిషం వరకు పెండింగ్‌లో ఉంచకుండా ముందే పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ప్రతి బీఎల్ఓకు స్పష్టమైన లక్ష్యాలను కేటాయించి పర్యవేక్షించాలని సూచించారు. నోటీసుల పంపిణీని కేవలం బీఎల్ఓలే చేపట్టాలని, బీఎల్ఏలతో పంపిణీ చేయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వయోవృద్ధులు,దివ్యాంగులు,విదేశీ ఓటర్ల తరఫున వారి కుటుంబ సభ్యులు విచారణకు హాజరై పత్రాలు సమర్పించవచ్చని తెలిపారు.బీఎల్ఓ స్థాయిలో 5 రోజులకు మించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను కలెక్టర్లు క్రమం తప్పకుండా సమీక్షించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో పెండింగ్ దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ,అక్టోబర్ 25 గడువులోగా ఎస్ఐఆర్-2026 ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేస్తామని అధికారులను ఆదేశించారు.

భూసేకరణ పరిహారం పంపిణీలో జాప్యం వద్దు
మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి - భూసేకరణకు రూ.6వేల కోట్లు కేటాయింపు



పెద్దపల్లి,సెప్టెంబర్ 21:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ,అటవీ భూముల పరిహారం, ఆర్‌అండ్‌ఆర్ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో కలిసి జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుండి కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 2026-27 ఆర్థిక సంవత్సరంలో భూసేకరణ కోసం బడ్జెట్ అదనపు వనరుల ద్వారా మొత్తం రూ.6వేల కోట్లు కేటాయించనున్నామని,ఇప్పటికే విడుదల చేసిన రూ.2,550 కోట్లలో సింహభాగం అధికారుల ఖాతాల్లోనే ఉండిపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ పరిహారాన్ని వెంటనే రైతులకు అందజేయాలని స్పష్టం చేశారు.భూసేకరణలో రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా మార్కెట్ విలువకు సమీపంగా పరిహారం అందిస్తూ, స్నేహపూర్వక వాతావరణంలో చర్చలు జరపాలని,ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తయ్యేలోపు పెండ్లిపాకల రిజర్వాయర్ పనులను ప్రాధాన్యతగా పూర్తి చేయాలని ఆదేశించారు.రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఇప్పటికే అవార్డులు జారీ చేసిన భూములకు వెంటనే పరిహారం చెల్లించి,నిరంతరం సమీక్షలు నిర్వహించాలని సూచించగా,ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గుర్తించిన రూ.3,100 కోట్ల పనులకు గాను రూ.2,514 కోట్లు విడుదల చేశామని,ఈ ప్రక్రియను కలెక్టర్లు సాధ్యమైనంత త్వరగా ముగించాలని సీఎస్ సంజయ్ జాజు పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సంబంధిత శాఖల ఉన్నతాధికారులు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

డాక్టర్ రఘు కుటుంబానికి సీపీఐ, ఏఐటీయూసీ నేతల పరామర్శ



మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 21 (ప్రజాకలం):-

తెలంగాణ రక్షణ సేన కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ చిట్నేని రఘు మాతృమూర్తి పుష్పలత ఇటీవల మరణించగా సీపీఐ పార్టీ జగిత్యాల జిల్లా కార్యదర్శి చెన్నా విశ్వనాథం, ఏఐటీయూసీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఏశమేని గణేష్ సోమవారం మెట్‌పల్లిలోని డాక్టర్ రఘు నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా పుష్పలత చిత్రపటానికి పుష్పాంజలి ఘటించినివాళులర్పించారు. ఆమె మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు కాతా వినయ్,జంగా ధ్యావతి స్వామి లతో పాటు పలువురు పాల్గొన్నారు.

నిర్మల్ జిల్లా మహిళా మోర్చా ఇన్‌చార్జిగా నల్లుల సంగీత

బెల్లంపల్లి, సెప్టెంబర్ 21, (ప్రజాకలం) ప్రతినిధి బీజేపీ మహిళా మోర్చా నిర్మల్ జిల్లా ఇన్‌చార్జిగా బెల్లంపల్లికి చెందిన ప్రముఖ న్యాయవాది నల్లుల సంగీత నియమితులయ్యారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు,మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి ఆమెను నియమించారు.ఈ సందర్భంగా నల్లుల సంగీత మాట్లాడుతూ తనకు బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ బలోపేతానికి, మహిళా మోర్చా విస్తరణకు కృషి చేస్తానన్నారు. నిర్మల్ జిల్లాలో మహిళలను పెద్ద సంఖ్యలో పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తూ సంస్థాగతంగా మహిళా మోర్చాను బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆమె అన్నారు.తన నియామకానికి సహకరించిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి రఘునాథ్,జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ,పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.



తాహసిల్దార్ కు బర్దిపూర్ గ్రామస్తుల వినతి పత్రం



ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 21 (ప్రజా కలంప్రతినిధి)

ఇబ్రహీంపట్నం మండలం లోని బర్తిపూర్ గ్రామస్తులు భూమి సమస్యపై రైతుతో కలిసి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ 376/ 3 సర్వే నెంబర్ లోగల స్మశాన వాటిక సంబంధించిన భూమి గ్రామ రైతులు కల్లాల కోసం అనుమతి ఇవ్వవలసిందిగా కోరుచున్నాం. అదేవిధంగా 376/2 ప్రభుత్వ భూమి అక్రమంగా డి వన్ పారం ద్వారా పట్టా చేసుకున్న భూమిని పరిశీలించి పట్టా రద్దు చేయవలసిందిగా కోరుచున్నాం ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంగం సాగర్. ఉప సర్పంచ్ అఖిలేష్. సాయన్న. దేవాన. సాయి. రమణ.మోహన్. ప్రతీప్ గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

సిబ్బంది కొరతతో వైద్య సేవలకు ఆటంకం
- పీహెచ్‌సీలో పెరుగుతున్న పని ఒత్తిడి



మల్లాపూర్, సెప్టెంబర్ 21 (ప్రజా కలం ప్రతినిధి)మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రోగుల రద్దీ రోజురోజుకూ పెరుగుతోంది. ప్రతిరోజూ వంద మందికి పైగా వైద్య సేవల కోసం వస్తుండగా, అందుకు తగిన స్థాయిలో సిబ్బంది లేకపోవడంతో ఆస్పత్రి సిబ్బందిపై పని ఒత్తిడి పెరుగుతోంది. ప్రస్తుతం స్టాఫ్ నర్స్ ఒక్కరే విధులు నిర్వహిస్తుండటంతో రోగులకు వైద్యం అందించడం, ఇంజెక్షన్లు, డ్రెస్సింగ్, మందుల పంపిణీ తదితర సేవలను నిర్వహించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అత్యవసర సమయాల్లో మరింత ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని రోగులు పేర్కొంటున్నారు. పీహెచ్‌సీలో అవసరమైన మేరకు సిబ్బందిని అందుబాటులో ఉంచి వైద్య సేవలకు అంతరాయం లేకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ ను బహుకరణ

గొల్లపల్లి సెప్టెంబర్ 21 ప్రజాకలం ప్రతినిధి గొల్లపల్లి మండలం ఇస్రాజ్ పల్లి గ్రామంలో ప్రగతిశీల కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్‌ను విరాళంగా అందజేశారు. పాఠశాలలో తాగునీటి సమస్య ఉందని తెలుసుకున్న కమిటీ సభ్యులు, విద్యార్థుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ప్రగతిశీల కార్యాచరణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో విద్య, వైద్యం, క్రీడలు, గ్రామాభివృద్ధి, మౌలిక వసతులు కల్పించడానికి ఈ సేవా కార్యక్రమాలను ప్రధానంగా తీసుకుని, ప్రజలకు అవసరమైన సందర్భాల్లో తమ వంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో కమిటీని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.అందులో భాగంగానే పాఠశాలలో తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు వాటర్ ప్యూరిఫైయర్‌ను అందజేసినట్లు తెలిపారు.గ్రామంలో ముందుండి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు

పటిష్టమైన చర్యలు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా// ప్రజాకలం జిల్లా ప్రతినిధి

జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి రహదారి భద్రత నమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రహదారి ప్రమాదాలు తగ్గించేందుకు, నివారణకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు పటిష్టంగా అమలు చేయాలని, వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లు, ఇతర రోడ్డు భద్రత సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని రోడ్లపై చెత్త, ఆటంకాలను వెంటనే తొలగించాలని,హోట్రాఫిక్ పోలీసు విభాగం రోడ్లపై అనధికార వాహన నిలుపుదల, నిబంధనల ఉల్లంఘన పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్లపైహోతక్కువ విజిబిలిటీ ఉన్న చోట్ల లైటింగ్ ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారులపై రంబుల్ స్ట్రిప్స్, లైటింగ్, జాగ్రత్త సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, రహదారులపై వాహనాలు నిలపకుండా రహదారులు భవనాలు, పోలీసు శాఖల ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవాలని తెలిపారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్లపై అదుపు తప్పిన, ఓవర్ లోడెడ్ వాహనాలు, పరిమితికి మించి వేగంగా వెళ్లే వాహనాలు, ఫిట్ నెస్ లేని స్కూల్ బస్సులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ట్రాఫిక్ పోలీసు అధికారులు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి చేయడంలో కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలో రోడ్డు భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని, గ్రామీణ ప్రాంతాలలో, అంతర్గత రహదారులలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా వేగ పరిమితి బోర్డులు, హెచ్చరిక బోర్డులు, జాగ్రత్త సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఓవర్ లోడింగ్, మితిమీరిన వేగం, డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్ లపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్లపై సంచరించే పశువులను అందుబాటులో ఉన్న గోశాలకు తరలించాలని, నూతన గోశాల ఏర్పాటుకు భూమిని కేటాయించడం జరిగిందని త్వరితగతిన పనులు చేపట్టి పూర్తి చేయాలని తెలిపారు. రహదారి ప్రమాదాలు, మరణాలు తగ్గించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. డి.సి.పి. మాట్లాడుతూ జిల్లాలో 2026 సంవత్సరంలో ఇప్పటివరకు 429 ప్రమాదాలు జరిగాయని, ఈ ప్రమాదాలలో 95 మంది మృతి చెందారని తెలిపారు. జిల్లాలో ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బెల్లంపల్లి కన్నాల ప్రాంతంలో, నస్పూర్ లోని కలెక్టరేట్ కమాన్ ప్రాంతంలో రంబల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

మెగా హెల్త్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి,సెప్టెంబర్ 21:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష మెగా హెల్త్ క్యాంప్ పోస్టర్‌ను సోమవారం తన ఛాంబర్ లో ఆవిష్కరించారు.సెప్టెంబర్ 23న స్థానిక ఆయుష్ వింగ్స్ హాస్పిటల్,జిల్లా ఆసుపత్రి, పెద్దపల్లిలో జరిగే ఈ మెగా హెల్త్ ఆయుర్వేద క్యాంప్‌ను పెద్దపల్లి జిల్లా ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.?ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయుష్ జిల్లా ఇంచార్జ్ డాక్టర్ జి. ఎన్.అరుణ,ఆయుర్వేద సీనియర్ వైద్యాధికారి డాక్టర్ పి.శోభారాణి, వైద్యాధికారులు డాక్టర్ కె.అమర్‌నాథ్, డాక్టర్ వి.మారుతి,జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ ఎస్.విద్యాసాగర్,తదితరులు పాల్గొన్నారు.

మడికొండకు చెందిన ఆకుతోట రాజేందర్‌కు 'అక్షర కిరీటి' బిరుదు



ఖాజీపేట సెప్టెంబర్ 20:-(ప్రజాకలం ప్రతినిధి) హనుమకొండ జిల్లా మాడికొండకు చెందిన ప్రముఖ సాహితీవేత్త ఆకుతోట రాజేందర్కు "అక్షర కిరీటి" బిరుదు లభించింది. భద్రాచలంలోని డా. పాల్ రాజు ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం శ్రీ శ్రీ కళావేదిక ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నిర్వహించిన "కవితా గాన వైభవం" 176వ శతాధిక కవి సమ్మేళనంలో ఈ బిరుదును ప్రదానం చేశారు.

సాహిత్య సేవలకు గుర్తింపు...ఐ. ఎస్. ఓ. గుర్తింపు పొందిన శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఆకుతోట రాజేందర్‌ను "అక్షర కిరీటి" బిరుదుతో ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఐఏఎస్ అధికారి బి. రాహుల్ ఆయనను అభినందించి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కవిత్వం, సాహిత్య రంగంలో ఆకుతోట రాజేందర్ అందిస్తున్న సేవలను పలువురు ప్రముఖులు అభినందించారు. సాహిత్యంపై ఆయనకున్న ఆసక్తి, సేవలను గుర్తించి ప్రతిష్టాత్మక బిరుదు అందించడం పట్ల సాహిత్యాభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షులు తాళ్లూరి పంచాక్షరయ్య, ఈశ్వరి భూషణం, వరలక్ష్మి, శ్రీనివాస చార్యులు తదితర సాహితీవేత్తలు, కవులు, కళాభిమానులు పాల్గొన్నారు.

దర్గా ఖాజీపేట పీఏసీఎస్ అధ్యక్షుడిగా గంగుల శ్రీనివాస్‌రెడ్డి

- డైరెక్టర్‌గా పోలేపల్లి దివాకర్‌రెడ్డికి సన్మానం



ఖాజీపేట సెప్టెంబర్ 21:(ప్రజాకలం (ప్రతినిధి)దర్గా కాజీపేట పీఏసీఎస్ సొసైటీ అధ్యక్షుడిగా గంగుల శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్‌గా పోలేపల్లి దివాకర్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వారిని ఐనవోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నకరకంటి మోహన్‌గౌడ్, ఐనవోలు సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పోలేపల్లి శివశంకర్‌రెడ్డి శాలువాల తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వారికి ఈ సదావకాశాన్ని కల్పించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు, డైరెక్టర్‌కు అభినందనలు తెలియజేస్తూ, రైతుల సంక్షేమం కోసం పీఏసీఎస్ ద్వారా మరింత సమర్థవంతమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోలేపల్లి సురేందర్‌రెడ్డి, చెన్నారెడ్డి, శ్రీనివాస్‌రావు, కిషన్‌రావు, తిరుపతిరెడ్డి, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మన్‌గా అబ్బిడి రాజిరెడ్డి

- రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా సహకార సంఘం బలోపేతానికి కృషి.

వర్ధన్నపేట, సెప్టెంబర్ 21 (ప్రజాకలం): వర్ధన్నపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) నూతన చైర్మన్‌గా దమ్మన్నపేట గ్రామానికి చెందిన అబ్బిడి రాజిరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం సహకార శాఖ ద్వారా అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. రాజిరెడ్డితో పాటు నూతన పాలకవర్గ సభ్యులను సైతం ప్రభుత్వం నియమించింది.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పీఏసీఎస్ చైర్మన్‌గా అబ్బిడి రాజిరెడ్డి బాధ్యతలు చేపట్ట నుండగా.. పాలకవర్గ సభ్యులుగా బిర్రు మధు, జన్నపురెడ్డి సంపత్‌రెడ్డి, ఎద్దు రామకృష్ణ, దాడి రాజు, బిసుపాక పూలమ్మ, బెల్లపు ఉప్పలయ్య, నక్క స్వప్న, మొహమ్మద్ వల్లి,బక్కతట్ల రాజు,దొమ్మటి రాజన్న, కొండేటి మహేందర్, అంగోతులచ్చిరాంలను నియమించారు.



రైతుల సంక్షేమమే ధ్యేయం...పీఏసీఎస్ పరిధిలోని రైతులకు మరింత మెరుగైన సేవలు అందించడంతో పాటు సహకార సంఘాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని నూతన చైర్మన్ అబ్బిడి రాజిరెడ్డి తెలిపారు. రైతులకు అవసరమైన సహకార సేవలు, వ్యవసాయ సంబంధిత కార్యక్రమాలను సమర్థవంతంగా అందించేందుకు పాలకవర్గంతో కలిసి పనిచేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన తెలంగాణ ప్రభుత్వం, సహకార శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

అభినందనల వెల్లువ... అబ్బిడి రాజిరెడ్డి పీఏసీఎస్ చైర్మన్‌గా నియమితులైన విషయం తెలియడంతో దమ్మన్నపేటతో పాటు వర్ధన్నపేట ప్రాంతంలో ఆయన అనుచరులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు. పలువురు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాజిరెడ్డిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. రైతుల సమస్యలపై అవగాహన ఉన్న రాజిరెడ్డి నేతృత్వంలో పీఏసీఎస్ మరింత అభివృద్ధి సాధించాలని వారు ఆకాంక్షించారు.

సంప్రదాయ బాజాలతోనే నిమజ్జన వేడుకలు నిర్వహించాలి

- పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ

పెద్దపల్లి:సెప్టెంబర్ 21:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

గణేశ్ నిమజ్జనోత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు పెద్దపల్లి రూరల్ పోలీస్,రెవెన్యూ యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోంది.ఈ నెల 23న రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో గణపతి నిమజ్జనం పూర్తి చేయాలని అధికారులు స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో సోమవారం రంగంపల్లిలోని సాయిరాం ఫంక్షన్ హాల్‌లో మండపాల నిర్వాహకులతో నిర్వహించిన సమావేశంలో ఏసీపీ గజ్జి కృష్ణ,తహసీల్దార్ రాజయ్య,సీఐ ప్రవీణ్ కుమార్ పాల్గొని కీలక సూచనలు చేశారు.డీజే వద్దు..బాజానే ముద్దు అని పిలుపునిస్తూ,డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని,శబ్ద కాలుష్యానికి దూరంగా ఉంటూ సంప్రదాయ పద్ధతుల్లో వేడుకలు జరుపుకోవాలని స్పష్టం చేశారు. 23న మధ్యాహ్నం నుంచే విగ్రహాల ఊరేగింపు ప్రారంభించి సమయపాలన పాటించాలని,మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజా సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని,పోలీసుల మార్గదర్శకాలను పాటిస్తూ నిమజ్జన వేడుకలను విజయవంతం చేయడానికి గ్రామ ప్రజలు,ఉత్సవ కమిటీ నిర్వాహకులు అధికారులకు పూర్తి సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సైలు నాయిని మధుకర్, శ్వేతలతో పాటు స్థానిక సర్పంచులు, మండపాల ప్రతినిధులు పాల్గొన్నారు.

దేవిలాల్ తండాలో ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం



(వరంగల్ /పర్వతగిరి)సెప్టెంబర్ 21, ప్రజాకలం ప్రతినిధి: పర్వతగిరి మండల కేంద్రంలోని దేవీలాల్ తండాలో తండా ప్రజలంతా కలిసి గణనాథుడికి ఘనంగా పూజలు నిర్వహించి, ఆయురారోగ్యాలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, పశువులు, పంట పొలాలు బాగుండాలని వినాయకుడిని వేడుకున్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన దేవిలాల్ తండాకు చెందిన మహిళా సంఘం సభ్యురాలులు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం సభ్యురాలులు, తండా పెద్దలు, నాయకులు, తండా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

యూనియన్ బ్యాంక్ గృహ రుణాలు

- ఇళ్ల నిర్మాణం,మరమ్మతులకు తక్కువ వడ్డీకే బ్యాంక్ రుణాలు



పెద్దపల్లి:సెప్టెంబర్ 21:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ప్రజల సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రత్యేక గృహ రుణ సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది.రీజినల్ హెడ్ కె. నటరాజ్ సూచనల మేరకు పెద్దపల్లి జెండా రోడ్డులోని బ్యాంకు శాఖలో ఈ పథకంపై ఒక ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రిటైల్ లోన్ విభాగం అధిపతి సంతోష్ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు ఆకర్షణీయమైన వడ్డీ రేట్లతో గృహ రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. కొత్త ఇంటి నిర్మాణంతో పాటు ఇళ్ల మరమ్మతులు,పునరుద్ధరణ పనులకు కూడా ఈ రుణ సదుపాయం వర్తిస్తుందని స్పష్టం చేశారు.ఆసక్తి ఉన్నవారు జన్-సమర్థ్ అంతర్జాల వేదిక ద్వారా సులభంగా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.పూర్తి వివరాలు,అర్హతల కోసం సమీపంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖను గానీ,రిటైల్ లోన్ విభాగాన్ని గానీ సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, బ్రాంచ్ మేనేజర్ వైకుంఠ రావు,బ్యాంకు సిబ్బంది,మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి:సెప్టెంబర్ 21:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని,ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,అదనపు కలెక్టర్ శ్రీరాములుతో కలిసి కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.రామగుండం మండలం గోదావరిఖని సిక్కు వాడకు చెందిన మేదరి లలిత తన కూతురు మేదరి సౌజన్య తన పేరు మీద ఉన్న ఇల్లును రిజిస్ట్రేషన్ చేసుకొని తమ బాగోగులు చూసుకోకుండా ఇంటి నుంచి వెళ్లిపోవాలని వేధింపులకు గురి చేస్తున్నారని,దరఖాస్తు చేసుకోగా ఆర్డిఓ పెద్దపల్లి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పెద్దపల్లి మండలం గుర్రంపల్లి గ్రామానికి చెందిన పైడిపండ్ల తిరుపతమ్మ గృహ జ్యోతి పథకంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సబ్సిడీ అమలు కోసం దరఖాస్తు చేసుకోగా ఎంపీడీవో పెద్దపల్లి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.కమాన్ పూర్ మండలానికి చెందిన చాట్ల అనూష తాము నిరుపేద కుటుంబానికి చెందిన వారమని తమకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు తీసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.మంథని మండలం బిట్టుపల్లి గ్రామానికి చెందిన జె.కృష్ణయ్య గ్రామ శివారులోని సర్వేనెంబర్ 56 లో గల భూమి సాదా బైనామ అమలు గురించి కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసీల్దార్ మంథనికి రాస్తూ విచారణ చేసి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

దిల్‌సుఖ్‌నగర్ కా రాజా మండపంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

దిల్‌సుఖ్‌నగర్ సెప్టెంబర్ ;22(ప్రజా కలం న్యూస్)

ఎల్బీనగర్ నియోజకవర్గం దిల్‌సుఖ్‌నగర్‌లో వీర్ హనుమాన్ సేన అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బండి ప్రభాకర్, బండి విఘ్నేష్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తుల నుంచి విశేష స్పందన లభించింది. సుమారు 3000 మందికి పైగా భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, భక్తులకు సేవ చేస్తున్న బండి ప్రభాకర్ కుటుంబ సభ్యులకు వీర్ హనుమాన్ సేన అసోసియేషన్ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అసోసియేషన్ సభ్యులు వారి సేవా భావాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీర్ హనుమాన్ సేన అసోసియేషన్ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



కుటుంబ కలహాలతో తల్లి, భార్య కళ్ళముందే

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

(వరంగల్/పర్వతగిరి)సెప్టెంబర్ 21, ప్రజాకలం ప్రతినిధి:

కుటుంబ కలహాలు ఓ వ్యక్తి ప్రాణాలను బలితీసుకున్నాయి. తల్లి, మొదటి భార్య కళ్లముందే ఓ వ్యక్తి లైవ్‌లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన విషాద సంఘటన పర్వత గిరి మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పర్వతగిరి మండలం ముంజాల కుంట తండా పరిధిలోని నర్సింగతండాకు చెందిన బానోత్ జవహర్‌లాల్ కుటుంబంలో కొంతకాలంగా వివాదాలు నడుస్తున్నాయి. ఈ క్రమంలో సోమవారం రోజున తల్లి,మొదటి భార్య సమక్షంలో కుటుంబ గొడవలు తీవ్రస్థాయికి చేరాయి. ఈ ఘర్షణ జరుగుతుండగానే జవహర్‌లాల్ కోడలు తన సెల్‌ఫోన్‌లో వీడియో రికార్డు చేయడం ప్రారంభించింది. తీవ్ర మనస్తాపానికి గురైన జవహర్‌లాల్ వారు చూస్తుండగానే, ఫోన్ రికార్డవుతున్న సమయంలోనే ఉరేసుకుని ప్రాణాలు విడిచాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



భవిష్యత్తులో బడుగు బలహీన వర్గాలకు సేవ చేయాలి

- మాజీ సైనికుడు ఇటిక్యాల మైరాముడు


- ఎంబీబీఎస్, హెచ్‌సీఎల్ టెక్‌బీకి ఎంపికైన విద్యార్థులకు ఘన సన్మానం



గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 21 (ప్రజా కలం): అయిజ పట్టణానికి చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంబీబీఎస్ సీట్లు సాధించడంతో పాటు మరో విద్యార్థి హెచ్‌సీఎల్ టెక్‌బీకి ఎంపికైన సందర్భంగా మాజీ సైనికుడు ఇటిక్యాల మైరాముడు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఘన సన్మానం నిర్వహించారు. పులికల్ ప్రభాకర్ స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంబీబీఎస్‌కు ఎంపికైన సత్యాన్వేష్ (తండ్రి ప్రభాకర్), కళ్యాణ్ రాజ్ (తండ్రి రాజు), గీతిక (తండ్రి రమేష్), హెచ్‌సీఎల్ టెక్‌బీకి ఎంపికైన వి. సువాబన్ (తండ్రి వి. రాజు)లను వారి తల్లిదండ్రులతో కలిసి శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మైరాముడు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దళితులు, బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు. విద్య ద్వారానే సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని పేర్కొన్నారు. ఎంబీబీఎస్ సీట్లు సాధించడం విద్యార్థులు కష్టపడి చదివిన తీరుకు నిదర్శనమని, ఇది గర్వించదగ్గ విషయమన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో వైద్యులుగా స్థిరపడిన అనంతరం సమాజంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ సామాజిక బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. అదేవిధంగా హెచ్‌సీఎల్ టెక్‌బీకి ఎంపికైన విద్యార్థి సాఫ్ట్‌వేర్ రంగంలో ఉన్నత స్థాయికి ఎదగాలని, భవిష్యత్తులో సొంతంగా కంపెనీ స్థాపించే స్థాయికి చేరుకోవాలని మైరాముడు ఆకాంక్షించారు. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ పిల్లలకు దిశానిర్దేశం చేస్తూ, ఉన్నత విలువలతో ముందుకు సాగేలా ప్రోత్సహిస్తున్న ప్రజాసంఘాల నాయకులకు, ముఖ్యంగా మాజీ సైనికుడు మైరాముడుకు కృతజ్ఞతలు తెలిపారు. తమ పిల్లల విజయాన్ని గుర్తించి సన్మానించడం మరింత ఉత్సాహాన్ని, ప్రోత్సాహాన్ని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు విశ్రాంత ఉపాధ్యాయులు ప్రభుదాసు, అలెగ్జాండర్, ప్రసంగి, ఇమ్మానేలు, బుచ్చన్న, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆలూర్ రవికి ఘన సన్మానం

- జిల్లా ఇన్‌చార్జ్‌గా నియామకంపై సరితమ్మ అభినందనలు



గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 21 (ప్రజా కలం): జోగులాంబ గద్వాల జిల్లా తెలంగాణ రాష్ట్ర వార్డు మెంబర్స్ ఫోరం జిల్లా ఇన్‌చార్జ్‌గా ఆలూరు గ్రామానికి చెందిన ఆలూర్ బోయ రవి నియమితులైన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర షీప్స్ అండ్ గోట్స్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ సరితమ్మ ఆయనను తన క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సరితమ్మ ఆలూర్ రవిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. జిల్లా ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు చేపట్టిన రవి వార్డు సభ్యుల సమస్యలను ప్రభుత్వం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ఫోరంను జిల్లాలో మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.

తనపై నమ్మకంతో జిల్లా ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు అప్పగించిన తెలంగాణ రాష్ట్ర వార్డు మెంబర్స్ ఫోరం స్టేట్ ఫౌండింగ్ ప్రెసిడెంట్ నాగబెల్లి జ్యోతికి ఆలూర్ రవి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని వార్డు సభ్యుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, వార్డు సభ్యులు, ఫోరం ప్రతినిధులు పాల్గొని ఆలూర్ రవికి శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే జన్మదిన వేళ విద్యార్థులకు కానుక

- నర్సింగ్ విద్యార్థులకు నూతన బస్సు



గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 21 (ప్రజా కలం): గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నర్సింగ్ కళాశాల విద్యార్థులకు నూతన బస్సును అందజేశారు. దాత సహకారంతో సుమారు రూ.35 లక్షల వ్యయంతో సమకూర్చిన నూతన బస్సును గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ప్రారంభించారు. ఎమ్మెల్యే సతీమణి జ్యోతి రిబ్బన్ కట్ చేసి నూతన బస్సును ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ఆయన సతీమణి జ్యోతి విద్యార్థులతో కలిసి నూతన బస్సులో ప్రయాణించారు. విద్యార్థుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా నూతన బస్సు అందుబాటులోకి రావడంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి, దాతకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల సంక్షేమం, విద్యాభివృద్ధికి అవసరమైన సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువజన సభ్యులు, నర్సింగ్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జూరాల నీటి కోసం రైతుల కన్నీటి పోరాటం

- పంటలు ఎండిపోతుంటే రైతుల గుండెల్లో మంట.. జమ్మిచేడు వద్ద రోడ్డెక్కిన అన్నదాతలు!

- "నీళ్లు ఇవ్వండి.. మా పంటలను కాపాడండి" అంటూ రైతుల ఆవేదన

- 24 గంటల్లో నీరు విడుదల చేస్తామని అధికారుల హామీ.. ధర్నా విరమించిన రైతులు



గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 21 (ప్రజా కలం):

జూరాల కుడి కాలువలకు సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గద్వాల జిల్లా జమ్మిచేడు వద్ద రైతులు చేపట్టిన ఆందోళన ఉద్రిక్త వాతావరణాన్ని తలపించింది. పంటలకు నీరు అందకపోవడంతో ఆవేదనకు గురైన రైతులు వరి నాట్లను చేతబట్టి గద్వాల–కర్నూలు ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. రైతుల ఆందోళనకు బీఆర్ఎస్ నాయకులు మద్దతు తెలిపారు. మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు రైతులతో కలిసి ధర్నాలో పాల్గొని, సాగునీటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంతకుముందు రైతులతో కలిసి కలెక్టరేట్ నుంచి జమ్మిచేడు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు తమ పంటలను కాపాడాలని, జూరాల నీటిని వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేశారు.

"రైతుల పంటలు ఎండిపోతుంటే చూస్తూ ఊరుకోం"

ఈ సందర్భంగా బాసు శ్యామల హనుమంతు నాయుడు మాట్లాడుతూ జూరాల కుడి కాలువలకు వెంటనే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పెట్టుబడులు పెట్టి వంటలు సాగు చేశారని, కీలక సమయంలో సాగునీరు అందకపోతే రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. జూరాల నీటి విడుదలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఆమె కోరారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సాగునీటిని అందించాలని డిమాండ్ చేశారు. "రైతులకు జూరాల నుంచి నీటిని విడుదల చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ రైతుల తరఫున పోరాటం కొనసాగిస్తుంది" అని ఆమె స్పష్టం చేశారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు 24 గంటల్లో నీటిని విడుదల చేయాలని, లేకపోతే రైతులతో కలిసి తదుపరి కార్యాచరణ చేపడతామని తెలిపారు.

అధికారుల హామీతో ధర్నా విరమణ

రైతుల ఆందోళన నేపథ్యంలో అధికారులు స్పందించి 24 గంటల్లో రైతులకు నీటిని విడుదల చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. హామీ మేరకు సాగునీరు అందించాలని రైతులు కోరారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఫినైల్ ఇంప్లాంట్స్తో అంగస్తంభన శస్త్రచికిత్స

- ప్రముఖ యూరాలజిస్ట్,యాండ్రాలజిస్ట్ డా.భైరం రణధీర్



హనుమకొండ సెప్టెంబర్ 21 ప్రజా కలం ప్రతినిధి : తీవ్రమైన అంగస్తంభన సమస్యతో బాధపడుతున్న రోగికి ఫినైల్ ఇంప్లాంట్ అనే పరికరాన్ని అంగంలో అమర్చి శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి చేసినట్లు హనుమకొండ భైరం హాస్పిటల్ ప్రముఖ యూరాలజిస్ట్,యాండ్రాలజిస్ట్ డాక్టర్ భైరం రణధీర్ తెలిపారు. హైదరాబాద్ లో జరిగే ఈ తరహా అత్యంత అరుదైన శస్త్రచికిత్సను హనుమకొండ లోనే ప్రప్రథమంగా నిర్వహించినట్లు చెప్పారు. మందులు, ఇంజక్షన్లతో అంగస్తంభన సమస్య పరిష్కారం కాకపోయినా,షుగర్,వేరే ఏ సమస్యలలోనైనా అంగస్తంభన సమస్య పరిష్కారానికి ఫినైల్ ఇంప్లాంట్ అత్యంత సురక్షితమని పేర్కొన్నారు.ఎంతో నైపుణ్యం, నేర్పు ప్రావీణ్యం గల వైద్యుల వద్ద మాత్రమే ఈ చికిత్స పొందాలని సూచించారు. హైదరాబాద్ కంటే తక్కువ ధరలో ఉన్న ఈ సేవలను ఉపయోగించుకోవాలని డాక్టర్ భైరం రణధీర్ అన్నారు.

దేవుడి మాన్యం భూమికి సరిహద్దులు ఏర్పాటు చేయాలి

(వరంగల్ /పర్వతగిరి)సెప్టెంబర్ 21, ప్రజాకలం ప్రతినిధి: పర్వతగిరి మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి దేవస్థానానికి సంబంధించిన భూమిని సర్వే చేసి, హద్దులు నిర్ణయించి సంరక్షించాలని కోరుతూ దేవస్థానం సభ్యులు మండల ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. దేవస్థానానికి సంబంధించిన సర్వే నంబర్లు 932, 933, 934లో మొత్తం 4 ఎకరాల 5 గుంటల భూమి ఉండాల్సి ఉండగా, భూమిపై అనుమానం రావడంతో దేవస్థానం సభ్యులు ఇటీవల కొలతలు వేయించినట్లు తెలిపారు. కొలతల్లో 3 ఎకరాల 22 గుంటల భూమి మాత్రమే ఉన్నట్లు తేలిందని, మిగిలిన 23 గుంటల భూమి కనిపించకపోవడంతో కొందరు వ్యక్తులు ఆక్రమించి ఉండవచ్చని వారు అనుమానం వ్యక్తం చేశారు. దేవస్థానానికి చెందిన మాన్యం భూమి కావడంతో అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించి, అసలు విస్తీర్ణాన్ని నిర్ధారించి, భూమికి స్పష్టమైన సరిహద్దులు ఏర్పాటు చేయాలని వారు ప్రజావాణిలో కోరారు. దేవస్థానం భూమిని రక్షించేందుకు రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారులు సంయుక్తంగా విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల స్వామి దేవస్థానం సభ్యులు, వేణుగోపాల స్వామి యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



బెల్లంపల్లి 3వ వార్డ్ అంబేద్కర్ నగర్ చెరువులో వినాయక నిమజ్జన ఏర్పాట్లు ముమ్మరం

- కౌన్సిలర్ బెడ్డల సౌజన్య విజయ్ కుమార్..



బెల్లంపల్లి, సెప్టెంబర్ 21, (ప్రజాకలం) ప్రతినిధి బెల్లంపల్లి మున్సిపాలిటీ 3వ వార్డ్ అంబేద్కర్ నగర్ చెరువు వద్ద జరిగే వినాయక నిమజ్జన ఏర్పాట్లను 3వవార్డ్ కౌన్సిలర్ బెడ్డల సౌజన్య విజయ్ కుమార్ సోమవారం పర్యవేక్షించారు.వినాయక చవితి ఉత్సవాలు ముగింపు దశకు చేరుకోవడంతో నిమజ్జనానికి భక్తులు అంబేద్కర్ నగర్ చెరువు వద్దకు పెద్ద సంఖ్యలో తరలి వస్తారు.గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువు,పరిసర ప్రాంతంలో పిచ్చి మొక్కలు,చెత్త పేరుకపోవడంతో నిమజ్జనం సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడవద్దని మున్సిపల్ అధికారులకు కౌన్సిలర్ సమాచారం అందించారు.వారు జెసిబి సహాయంతో కౌన్సిలర్ బెడ్డల సౌజన్య విజయకుమార్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై ,చెరువు వద్ద పేరుకుపోయిన చెత్తను,పిచ్చి మొక్కలను తొలగించారు.బెల్లంపల్లి మున్సిపాలిటీలోనే 3వ వార్డ్ నీ అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు తీసుకెళుతున్నామని కౌన్సిలర్ బెడ్డల సౌజన్య విజయకుమార్ పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తూ,వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తున్న కౌన్సిలర్ బెడ్డల సౌజన్య విజయకుమార్ లను ప్రజలు అభినందించారు...

బోడ అమ్ము తండాలోనీ గణపతి సన్నిధిలో ఘనంగా అన్న ప్రసాద వితరణ

-పాల్గొన్న డోర్నకల్ మాజీ మంత్రి డీఎస్ రెడ్యానాయక్



మరిపెడ సెప్టెంబర్ 21(ప్రజా కలం)

మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఐదవ వార్డు బోడ అమ్ము నాయక్ తండాలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద విధరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక మాజీ మంత్రి రెడ్యానాయక్ మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు హాజరయ్యారు వారి వెంట మాజీ ఎంపీపీ వెంకన్న కౌన్సిలర్ బోడ భాస్కర్ లు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. విఘ్నాలను తొలగించి శుభాలను ప్రసాదించాలి అన్నారు విఘ్నేశ్వరుడిని భక్తులు భక్తిప్రపత్తులతో పూజిస్తూ ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహిస్తున్నారు. గణనాథుడి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు గణపతి .ఉత్సవాల్లో భాగంగా . హిందూ ధార్మిక సంప్రదాయంలో అన్నదానానికి ఎంతో విశిష్టమైన స్థానం ఉంది.ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం అత్యున్నత సేవగా భావిస్తారు. "అన్నదానం మహాదానం" అనే భావనకు అనుగుణంగా భక్తులకు అన్నప్రసాదాన్ని అందించడం ద్వారా సేవాభావాన్ని చాటుకున్నారు.గణపతి సన్నిధిలో భక్తులకు అన్నప్రసాదం అందించడం ఆధ్యాత్మికంగా పవిత్రమైన సేవగా భావిస్తూ నిర్వాహకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు,స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.భక్తితో చేసిన అన్నదానం ద్వారా సమాజంలో పరస్పర ప్రేమ, సేవాభావం,మానవతా విలువలు మరింత బలపడతాయని పేర్కొన్నారు.గణనాథుడి ఆశీస్సులతో ప్రతి ఇంటా ఆనందం, ఐశ్వర్యం,శాంతి నెలకొనాలని ఆకాంక్షిస్తూ అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బోడ భాస్కర్ బోడ రెడ్డి బోడ చరణ్ గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు ,భక్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు...

కోలూర్ లో బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి పరామర్శ

తానూర్, సెప్టెంబర్ 21(ప్రజా కలం): మండలంలోని కోలూర్ గ్రామానికి చెందిన పి. సాయరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు,ఈ విషయం తెలుసుకున్న ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి సోమవారం కోలూర్ గ్రామాన్ని సందర్శించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు,వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు,

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజన్న, సర్పంచ్ నిర్మలా -గణేష్, మాజీ సర్పంచ్ చంద్రకళ -శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పోశెట్టి, నర్సారెడ్డి, ధర్మేందర్, షేక్ అహ్మద్, గంగాధర్ పటేల్, శంకర్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్ఆర్ఎస్‌లో నమోదైతేనే వేతనం

వచ్చే నెల నుంచి ముఖ హాజరు ఆధారంగానే వేతనాల చెల్లింపు



నాగర్‌కర్నూల్ సెప్టెంబర్ 21 (ప్రజా కలం): జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది ఈ నెలలోపు ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ (ఎఫ్ఆర్ఎస్)లో తప్పనిసరిగా నమోదు కావాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఆదేశించారు. వచ్చే నెల నుంచి ఎఫ్ఆర్ఎస్ ఆధారిత హాజరు విధానాన్ని కఠినంగా అమలు చేసి హాజరుకు అనుగుణంగానే వేతనాల చెల్లింపుపై చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టరేట్‌లో ఎఫ్ఆర్ఎస్ హాజరు విధానంపై నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ మండల, డివిజన్, క్లస్టర్, గ్రామ స్థాయిల్లో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగిని ఎఫ్ఆర్ఎస్ పరిధిలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా మొత్తం సిబ్బంది సంఖ్య, ఎఫ్ఆర్ఎస్‌లో నమోదైన ఉద్యోగుల వివరాలను పరిశీలించి, నమోదు ప్రక్రియను ఈ నెలలోపు పూర్తి చేయాలన్నారు. ఎఫ్ఆర్ఎస్ నమోదులో సాంకేతిక సమస్యలు ఎదురైతే ఈడీఎంతో సమన్వయం చేసుకుని వెంటనే పరిష్కరించాలని సూచించారు. నమోదు ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత శాఖల అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

మాలవాడ గణపతి మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు



మల్హర్, సెప్టెంబర్ 21 ప్రజాకలం ప్రతినిధి... మండల కేంద్రమైన తాడిచెర్లలోని మాలవాడ గణపతి మండపంలో సోమవారం కుంకుమ పూజ కార్యక్రమాన్ని నిర్వాహకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పురోహితుడు సంతోష్ అయ్యగారి ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, మాల మహానాడు రాష్ట్ర నాయకుడు బండి రాజయ్య మాలవాడ గణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మహిళలు, భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తానూర్ ఎస్సై జుబేర్‌కు గ్రామస్తుల ప్రత్యేక ధన్యవాదాలు



తానూర్,సెప్టెంబర్ 21(ప్రజా కలం): మండలంలోని ఝరి(బి) గ్రామంలో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా పూర్తయినందుకు ఎస్సై షేక్ జుబేర్‌తో పాటు పోలీసు బృందానికి గ్రామస్తులు, గణేష్ మండలి సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిమజ్జన సమయంలో భక్తులకు పూర్తి భద్రతా ఏర్పాట్లు కల్పించి, ఉత్సవం సజావుగా సాగేలా సహకరించినందుకు పోలీసుల సేవలను గ్రామస్తులు కొనియాడారు.

ఆపద వేళ 108ను వినియోగించుకోండి

అత్యవసర పరిస్థితుల్లో ఆలస్యం చేయొద్దు.. 108 అంబులెన్స్ తనిఖీ చేసిన జిల్లా అధికారి సతీష్‌కుమార్



ఆళ్లపల్లి, సెప్టెంబరు21,ప్రజాకలం : అత్యవ సర పరిస్థితుల్లో ప్రజలు 108 అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 108 అధికారి సతీష్‌కుమా ర్ సూచించారు. ప్రమాదాలు, గుండెపోటు, పాముకాటు, పురుగుమందు సేవించడం, గర్భిణుల అత్యవసర పరిస్థితుల్లో వెంటనే 108కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఆళ్లపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఉన్న 108 అంబులెన్స్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, అత్యవసర వైద్య పరికరాలు, మందులు, ఆక్సిజన్ సిలిండర్, స్ట్రెచర్, వీల్‌చైర్ తదితరాల పనితీరును పరిశీలించారు. అంబులెన్స్‌ను పరిశుభ్రంగా ఉంచి, అవసరమైన సామగ్రిని సిద్ధంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. 108కు సమాచారం అందిన వెంటనే సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని ప్రాథమిక వైద్యం అందిస్తూ బాధితులను సమీప ఆస్పత్రికి తరలిస్తారని తెలిపారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాద బాధితులకు గోల్డెన్ అవర్‌లో చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జీపీఎస్ ఆధారిత ట్యాబ్‌లతో ప్రమాద ప్రాంతాలకు వేగంగా చేరుకోవచ్చని పేర్కొన్నారు.ఆళ్లపల్లి మండలంలో 24 గంటలూ సేవలు అందేలా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఈఎంటీ పరమ ఆకాష్, పైలెట్ పరమ సునీల్‌కుమార్‌లను ఆదేశించారు

తాడిచెర్ల గ్రామ పంచాయతీలో ఫాగింగ్ మిషన్‌పై అవగాహన

చిన్నారి ఆరోహి జన్మదిన వేడుకలు...



మల్హర్, సెప్టెంబర్ 21 ప్రజాకలం ప్రతినిధి మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సోమవారం పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్‌రెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులకు ఫాగింగ్ మిషన్ ఆపరేషన్‌పై అవగాహన కల్పించారు. దోమల నివారణకు మిషన్‌ను సురక్షితంగా ఎలా వినియోగించాలనే విషయాలను వివరించారు.అనంతరం కార్యదర్శి మల్లికార్జున్‌రెడ్డి కుమార్తె బేబీ ఆరోహి జన్మదినాన్ని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, అధికారులు, పాత్రికేయులు ఆరోహికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు పైడాకుల దేవేంద్ర సమ్మయ్య, ఇందారపు రాజేశ్వరి పోచయ్య, ఇందారపు సారయ్య, తిర్రి అశోక్, పమ్మడి నిరంజన్‌రావు, కొత్తగొల్ల వనమ్మ రాజైలు, మేనం సంగీత రాకేష్, చల్లా మహేందర్, ఇందారపు శ్యామల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంట వెంటనే పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు



నిర్మల్ ,సెప్టెంబర్ 21(ప్రజా కలం): ప్రజావాణి దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ రాథోడ్ రమేష్, డిప్యూటీ కలెక్టర్ రాకేష్, ఆర్డీవో దేవీదాస్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట పీఏసీఎస్ డైరెక్టర్‌గా కొండేటి మహేందర్

- రైతులకు సకాలంలో రుణాలు అందించడమే లక్ష్యం.
- అవకాశం కల్పించిన ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజుకు కృతజ్ఞతలు.

సెప్టెంబర్ 21 ప్రజాకలం ప్రతినిధి: (వరంగల్ /వర్ధన్నపేట)

వర్ధన్నపేట పట్టణానికి చెందిన కొండేటి మహేందర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో డైరెక్టర్‌గా అవకాశం కల్పించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.పీఏసీఎస్ ద్వారా అర్హులైన రైతులకు సకాలంలో రుణాలు అందేలా తనవంతు కృషి చేస్తానని మహేందర్ పేర్కొన్నారు. రైతుల అవసరాలను గుర్తించి వారికి అందుబాటులో ఉండేలా సహకార సంఘం సేవలను మరింత చేరువ చేసేందుకు కృషి చేస్తానన్నారు. రైతులకు పంట రుణాలతో పాటు ప్రభుత్వం, సహకార శాఖ ద్వారా అందే ప్రయోజనాలు సకాలంలో అందేలా తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని తెలిపారు.తాను రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తినని, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ఆర్థిక ఒడిదుడుకులు తనకు తెలుసన్నారు. రైతుల సమస్యలపై



అవగాహన ఉన్న ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు సహకారంతో నియోజకవర్గంలోని రైతులకు మరింత మేలు జరిగేలా పనిచేస్తానని చెప్పారు. ముఖ్యంగా పంటల సాగు సమయంలో రైతులకు రుణ సదుపాయం అందుబాటులో ఉండేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటానన్నారు.పీఏసీఎస్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించడంతో పాటు, వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని మహేందర్ తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు.

వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పనులు కల్పించాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి. నరసింహా



నాగర్‌కర్నూల్ సెప్టెంబర్ 21 (ప్రజా కలం): ఎల్నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల కారణంగా జిల్లాలో పంటలు ఎండిపోయి తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి. నరసింహ అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించి తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో సోమవారం సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్. మల్లేష్ అధ్యక్షతన నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో పలు తీర్మానాలు చేసినట్లు నరసింహ తెలిపారు. మున్సిపాలిటీల్లో విలీనమైన సమీప గ్రామాల ప్రజలకు ఉపాధి హామీ పనులు అందడం లేదని, కరువు పరిస్థితుల దృష్ట్యా ఆయా గ్రామాల్లోనూ ఉపాధి హామీ పనులు చేపట్టాలని కోరారు. పట్టణ ప్రాంతాల్లోని వ్యవసాయ కూలీలు, పేద రైతులకు కూడా ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా మున్సిపాలిటీల్లో విలీనమైన గ్రామాల్లో పర్యటించి, సమస్యలను గుర్తిస్తామని తెలిపారు. అక్టోబర్ 9న మండల కార్యాలయాల ఎదుట వ్యవసాయ కూలీలను సమీకరించి ఆందోళనలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఏడాదిలో కనీసం 21 రోజులు ఉపాధి హామీ పథకం కింద పనిచేసిన భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రూ. 12 వేల ఆర్థిక సహాయం అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ జిల్లాలో అమలు కాలేదని నరసింహ పేర్కొన్నారు. అర్హులైన భూమిలేని వ్యవసాయ కూలీలను వెంటనే గుర్తించి ఏడాదికి రూ. 12 వేల చొప్పున ఆర్థిక సహాయం ఒకేసారి అందించాలని డిమాండ్ చేశారు. పట్టణ ప్రాంతాల్లోని భూమిలేని వ్యవసాయ కూలీలకు కూడా ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించి కొలతలు నివారించాలని కరువు సహాయక పనుల చర్యలు వెంటనే చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు నందిపేట బాలస్వామి నాగరాజు శివయ్య శ్రీను తదితరులు పాల్గొన్నారు

సత్యసాయి ఆసుపత్రిలో గర్భస్థ శిశువు మృతి

- వైద్యుల నిర్లక్ష్యంపై విచారణ జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి
- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న

నాగర్‌కర్నూల్ సెప్టెంబర్ 21 (ప్రజాబలం): జిల్లా కేంద్రంలోని సత్యసాయి ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే గర్భస్థ శిశువు మృతి చెందిందని ఆరోపిస్తూ బాధిత కుటుంబ సభ్యులు ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలం ఇంద్రకల్లు గ్రామానికి చెందిన సుగుర్ జగన్ భార్య పార్వతి (38) మూడో కాన్పు కోసం కొంతకాలంగా సత్యసాయి ఆసుపత్రిలో వైద్యం పొందుతున్నారు. డెలివరీ సమయం సమీపించడంతో టిఫా స్కానింగ్‌తో పాటు పలు వైద్య పరీక్షలు నిర్వహించగా, అన్ని రిపోర్టులు సక్రమంగానే ఉన్నాయని వైద్యులు తెలిపినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఆదివారం ఆసుపత్రిలో చేర్పించగా సోమవారం ఉదయం డాక్టర్ శ్రీనివాస్ శస్త్రచికిత్స నిర్వహించారు. ఆపరేషన్ అనంతరం కొద్దిసేపటికే గర్భస్థ శిశువు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. గర్భిణికి డయాబెటీస్ ఉన్న విషయం ముందుగానే తెలిసినా తగిన వైద్యం అందించలేదని కుటుంబ సభ్యులు ఆరోపించారు. వైద్యుల నిర్లక్ష్యంపై పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



అందించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న డిమాండ్ చేశారు.

ఈ మేరకు ఆసుపత్రి ఎదుట నిర్వహించిన ఆందోళనలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రైవేట్ ఆసుపత్రులపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తగిన పర్యవేక్షణ చేయడం లేదని అయన ఆరోపించారు. పేదలను ఆసరాగా చేసుకుని కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని విమర్శించారు. ఘటనపై అధికారులు సమగ్ర విచారణ జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో బాధిత కుటుంబ కుటుంబ సభ్యులతోపాటు టిఆర్ఎస్ నాయకులు సర్పంచ్ బాలిశ్వర్ కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణను వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ బాటిల్



నాగర్‌కర్నూల్ సెప్టెంబర్ 21 (ప్రజా కలం): నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పునరావాసం--పునరావాస పునరుద్ధరణ (ఆర్‌అండ్‌ఆర్) పనులను వేగవంతం చేసి, పెండింగ్ సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశానుసారం సోమవారం కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో భాగంగా భూసేకరణ, అటవీ భూముల పరిహారం, ఆర్‌అండ్‌ఆర్ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ సమీక్షించారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో భూసేకరణకు సుమారు రూ.6 వేల కోట్ల వరకు నిధులు కేటాయించనున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం రూ.2,550 కోట్ల నిధులను విడుదల చేసిందన్నారు. అవార్డులు జారీ చేసిన భూములకు పరిహారం చెల్లింపులను వెంటనే పూర్తి చేసి, విడుదలైన నిధులు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. భూసేకరణకు సంబంధించిన పనుల పురోగతిని ప్రతి వారం సమీక్షించాలని, రైతులు, భూ నిర్వాసితులతో అధికారులు నేరుగా సంప్రదింపులు జరిపి క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను గుర్తించి అక్కడికక్కడే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. నీటిపారుదల, రెవెన్యూ, అటవీ శాఖలు సమన్వయంతో పనిచేస్తే భూసేకరణ ప్రక్రియ మరింత వేగవంతమవుతుందని పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా భూసేకరణ పురోగతిని కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ వివరించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ అంశాలను వేగవంతం చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రైతులు, భూ నిర్వాసితులకు పరిహారం చెల్లింపుల్లో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ

సంజీవపూర్‌లో నూతన గృహ నిర్మాణానికి శ్రీకారం పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ దండు నరసింహ



నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 21 ప్రజా కలం (ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలంలోని సంజీవపూర్ గ్రామానికి చెందిన తిక్కల నిరంజనమ్మ-కొండలయ్య దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సోమవారం భూమిపూజ నిర్వహించారు. వారి ఆహ్వానం మేరకు పెద్దకొత్తపల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ దండు నరసింహ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మేకల చంద్రయ్య యాదవ్ పాల్గొనిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి ఇంటి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న గృహ నిర్మాణ సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సత్యం, మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు, సంజీవపూర్ సర్పంచ్ మహిపతి, సైదులు, వెనచర్ల మాజీ ఎంపీటీసీ రవికుమార్, చెన్నపురావుపల్లి సర్పంచ్ చెంది వెంకటస్వామి, కోడేరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, పసుపుల మాజీ సర్పంచ్ మల్లయ్య, వెనచర్ల ఉప సర్పంచ్ బయ్య రాముడు, సాతాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువ నాయకుడు శివ రాజేశ్వర్ రావు, బద్య నాయక్, మరికల్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

సంజీవపూర్ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొని నూతన గృహ నిర్మాణ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 21: కలెక్టర్ కార్యాలయం ఆవరణలోనీ వినాయక మండపం వద్ద ఏర్పాటు చేసిన జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో సోమవారం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పాల్గొన్నారు. ముందుగా మండపంలో ప్రతిష్టించిన గణపతి విగ్రహానికి కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొని స్వయంగా తన చేతులతో భక్తులకు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలు వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా జరుపుకోవాలని కోరారు. వినాయక విగ్రహాల నిమర్జనానికి జిల్లా యంత్రాంగం అన్ని అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేసిందని తెలిపారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితుల వల్ల, నీటి కుంటలు చెరువులు ఎండిపోయినందున చిన్న, మధ్య తరహా విగ్రహాల నిమర్జనం కోసం బేబీ కుంటలను ఏర్పాటు చేశామని అన్నారు.ప్రజలు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని, నిమర్జన కార్యక్రమాన్ని శాంతియుతంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, డి.ఆర్.ఓ. ఎ. నిర్మల,జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నరేందర్, ఇతర జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భక్తిపారవశ్యంలో భోసి క్షేత్రం

- వినాయక చవితి వేడుకల్లో 8వ రోజు పోటెత్తిన భక్తజనం!
- కోరిన కోర్కెలు తీర్చే శ్రీ వరసిద్ధ కర్ర వినాయకుని దర్శనానికి తండోపతండాలుగా వచ్చిన భక్తులు
- ఆధ్యాత్మిక శోభతో పాటు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

తానూర్, సెప్టెంబర్ 21 (ప్రజా కలం): నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని భోసి గ్రామంలో వెలసిల్లిన శ్రీ వరసిద్ధి కర్ర వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి, ఉత్సవాల్లో భాగంగా 8వ రోజైన సోమవారం నాడు స్వామివారి దర్శనార్థం భక్తులు భారీగా తరలివచ్చారు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణమంతా శోభాయమానంగా మారింది, ఉదయం నుంచే భక్తులు సుదీర్ఘ క్యూలైన్లలో ఓపికగా నిలబడి, స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేశారు, విచ్చేసిన భక్తులందరికీ స్వామివారి నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా మహాప్రసాదాన్ని వితరణ చేశారు.

ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య రూపకాలు.. ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా అలరించాయి, స్థానిక శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన భక్తిపూరిత నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి,విద్యార్థుల ప్రతిభను గుర్తించిన ఆలయ కమిటీ ప్రతినిధులు వారిని బహుమతులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవాలి

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా - ప్రజావాణికి 132 పిర్యాదుల స్వీకరణ

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 21:

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ తో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జిదారుల సమస్యలను సావధానంగా విన్నారు. ప్రతి సమస్యను జాగ్రత్తగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వారికి భరోసా ఇచ్చారు. అధికారులు ప్రజావాణి దరఖాస్తులను క్షుణ్ణంగా చదివి అర్థంచేసుకుని క్షేత్ర స్థాయిలో వరిశీలించి నత్వరం పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణిలో మున్సివల్, వంచాయతీరాజ్, నీటిపారుదల, జిల్లా నంక్షేమం, వ్యవసాయం, పౌరసరఫరాల శాఖ, భూ సర్వే రికార్డులు, గృహ నిర్మాణం, రోడ్డు రవాణా, పోలీస్, గిరిజన అభివృద్ధి శాఖ, విద్యుత్ శాఖ, విద్య, వైద్య ఆరోగ్యం , మైనింగ్, అటవీ, గ్రామీణ అభివ మండల ప్రత్యేక అధికారులు ప్రతి వారం గ్రామ వంచాయతీలను నందర్శించాలి ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మండల ప్రత్యేక అధికారుల క్షేత్రస్థాయి బాధ్యతలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మండలాలు, నియోజకవర్గాలకు కేటాయించిన ప్రత్యేక అధికారులు ప్రతి వారం క్షేత్రస్థాయిలో పర్యటించి ఒక గ్రామ పంచాయతీని తప్పనిసరిగా నందర్శించాలని ఆదేశించారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ వ్యవస్థ ప్రస్తుతం లేని నేపథ్యంలో మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారుల బాధ్యతలు మరింత ప్రాధాన్యత నంతరించుకున్నాయని కలెక్టర్ తెలిపారు. అధికారులు తమకు కేటాయించిన మండలాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి సోమవారం జిల్లా కార్యాలయం నుంచి ఒక్కో అధికారికి ఒక గ్రామ పంచాయతీని కేటాయిస్తామని, సంబంధిత అధికారి అదే వారంలో ఆ గ్రామాన్ని తప్పనిసరిగా సందర్శించాలని తెలిపారు. కేటాయించిన గ్రామ పంచాయతీని సంబంధిత ప్రత్యేక అధికారి ఆ వారంలో బుధవారం లేదా మరొక రోజు తప్పనిసరిగా సందర్శించాలని అన్నారు. తదుపరి సోమవారం జరిగే నమీక్షలో అధికారులు తాము సందర్శించిన గ్రామంలో పరిశీలించిన అంశాలు, గుర్తించిన సమస్యలు, వాటి వరిష్కారానికి తీనుకున్న చర్యల వివరాలను సమర్పించాలని ఆదేశించారు.

ప్రజల నమన్యలను నేరుగా తెలుసుకోవాలి:

గ్రామ పర్యటనను సాధారణ తనిఖీగా భావించకుండా, నర్పంచ్, ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది, స్థానిక ప్రజలతో మాట్లాడి గ్రామంలోని ప్రధాన సమస్యలను గుర్తించాలని కలెక్టర్ సూచించారు. పంచాయతీ కార్యదర్శి హాజరు, పాఠశాలల్లో ఉపాధ్యాయుల హాజరు, బోధన, విద్యార్థుల సమస్యలు, అంగన్‌వాడీ కేంద్రాల పరిస్థితి, భవనాల



నిర్మాణం, తాగునీరు, పారిశుధ్యం, మరుగుదొడ్లు తదితర అంశాలను పరిశీలించాలన్నారు. చిన్న సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయరాదని తెలిపారు. క్షేత్ర పర్యటనల వివరాలు ప్రొఫార్మాలో నమోదు చేయాలి:ప్రతి అధికారి తన ఫీల్డ్ విజిట్‌కు సంబంధించిన వివరాలను వారికి ఇచ్చిన ప్రొఫార్మాలో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సందర్శించిన తేదీ, గ్రామం, గుర్తించిన నమన్యలు, మాట్లాడిన వ్యక్తులు, పరిష్కరించాల్సిన అంశాలను నమోదు చేయడంతో పాటు, వారం, పది లేదా పదిహేను రోజుల తర్వాత ఫాలోఅప్ నిర్వహించి సమస్య పరిష్కారమైందా లేదా పరిశీలించాలని తెలిపారు.

పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలపై ప్రత్యేక దృష్టి:

గ్రామ పంచాయతీ పర్యటన సందర్భంగా కనీనం రెండు పాఠశాలలను సందర్శించాలని కలెక్టర్ సూచించారు. వీటిలో ఒక రెసిడెన్షియల్ పాఠశాల, మరోటి జెడ్పీ లేదా ప్రాథమిక పాఠశాల ఉండేలా చూడాలన్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి, ఆహారం నాణ్యత, విద్యార్థుల అభిప్రాయాలు, వసతి, వార్డెన్ల పనితీరు, ప్రిన్సిపల్ నిర్వహణ, ఉపాధ్యాయుల సమస్యలు, తాగునీరు, మరుగుదొడ్ల పరిస్థితిని స్వయంగా తెలుసుకోవాలని చెప్పారు. అధికారులు తమ విద్యార్థి దశలోని అనుభవాలను విద్యార్థులతో పంచుకుని వారిలో స్ఫూర్తి నింపాలని సూచించారు. అదేవిధంగా గ్రామం లేదా మండల కేంద్రంలోని పి. హెచ్.సి, సి . హెచ్.సి లేదా సబ్ సెంటర్‌ను సందర్శించి మందుల లభ్యత, వైద్య సిబ్బంది హాజరు, రోగులకు అందుతున్న సేవలు, తాగునీరు, పారిశుధ్యం, భవన పరిస్థితులను పరిశీలించాలని ఆదేశించారు. చిన్న సమస్యలను స్థానిక స్థాయిలోనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, అవసరమైతే డీఎంహెచ్ఓ లేదా సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. అవసరాన్ని బట్టి ఎం.పి.డి.ఓ, తహసీల్దార్ కార్యాలయాలతో పాటు పశువైద్య, వ్యవసాయ, ఉద్యానవన తదితర శాఖల కార్యాలయాలను కూడా అధికారులు సందర్శించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. అయితే జిల్లా కార్యాలయం నుంచి కేటాయించిన గ్రామ పంచాయతీని మాత్రం తప్పనిసరిగా సందర్శించాల్సిందేనని స్పష్టం చేశారు.

ఆకస్మిక తనిఖీలకు ప్రాధాన్యం:

సాధ్యమైనంత వరకు ముందస్తు సమాచారం లేకుండా క్షేత్ర పర్యటనలు, తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. తద్వారా క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను తెలుసుకోవచ్చని తెలిపారు. అధికారులు అందించే సమాచారం వాస్తవాధారంగా, విశ్వసనీయంగా ఉండాలని, ప్రతి పర్యటనకు సంబంధించిన రికార్డులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

దిశా సమావేశానికి నివేదికలు సిద్ధం చేయాలి:

అక్టోబర్ 6న దిశ సమావేశం జరగనున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వ పథకాలు, ఎంపీ ల్యాడ్స్ కింద మంజూరైన ప్రాజెక్టులు, ప్రస్తుతం అమలులో ఉన్న పనులు, పెండింగ్ అంశాలపై సమగ్ర నివేదికలను వెంటనే పీడీఆర్‌కు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. గత దిశా సమావేశంలో చర్చించిన అంశాలు, అధికారులకు ఇచ్చిన సూచనలు, వాటిపై తీసుకున్న చర్యలకు సంబంధించిన యాక్షన్ టేకెన్ రిపోర్ట్ ను కూడా సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, డి.ఆర్.ఓ ఎ.నిర్మల, జెడ్. పి. సి.ఈ.ఓ, ఇంచార్జి డి. పి. ఓ వెంకట రెడ్డి, డి.ఆర్.డి.ఓ నరసింహులు, గృహ నిర్మాణ శాఖ పి.డి ఉపేందర్ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మొనప్ప గుట్ట, ఝూన్సీ నగర్ విఘ్నేశ్వరులను సందర్శించిన మహబూబ్ నగర్ డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 21:

వినాయక చవితి పవిత్ర పండగ 8వ రోజు పురస్కరించుకుని మహబూబ్ నగర్ పట్టణంలోని మొనప్ప గుట్ట, ఝూన్సీ నగర్ లలో వెలసిన పలు విఘ్నేశ్వరులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మహబూబ్ నగర్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ శ్రీ మారేపల్లి సురేందర్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "సర్వ విఘ్నాలు తొలగించి, సమస్త జనులకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించే ఆ విఘ్నేశ్వరుడి దివ్య ఆశీస్సులు ప్రజలందరిపై సదా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మహబూబ్ నగర్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజలంతా సుఖసంతోషాలు, ప్రశాంతతతో విలసిల్లాలని స్వామివారిని వేడుకున్నాను" అని అన్నారు. పండుగలను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో, ఐక్యతతో జరుపుకోవాలని డిప్యూటీ మేయర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శేఖర్, రఘు యాదవ్, డాన్ సత్తి, స్థానిక ప్రజాప్రతినిధులు, గణేష్ కమిటీ సభ్యులు, నాయకులు, మరియు పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తజనం స్వామివారి దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన: ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



తానూర్, సెప్టెంబర్ 21(ప్రజా కలం): మండలంలోని ఝరి(బి), ఎల్వి గ్రామాల్లో ఇటీవల అనారోగ్యంతో పలువురు మృతి చెందారు, విషయం తెలుసుకున్న ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ఆయా గ్రామాలను సందర్శించి, మృతుల కుటుంబాలను పరామర్శించారు,కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు,ఈ కష్ట సమయంలో వారికి ఎల్లవేళలా అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని మనోధైర్యాన్ని నింపారు,?ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా జనరల్ సెక్రెటరీ యాతాలం చిన్నారెడ్డి, తానూర్ మండల అధ్యక్షుడు పూండ్ర లక్ష్మణ్ రెడ్డి, సీనియర్ నాయకులు శివాజీ పాటిల్, అల్తాఫ్,సర్పంచులు మాధవరావు,ఈరావంత్,నాయకులు కృష్ణ, చక్రు పాటిల్, దేవిదాస్, సోమనాథ్,నాగన్న, జే రాముల్, దిగంబర్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల ఉత్సాహం పెద్దల సహకారం

వైభవంగా బొజ్జ గణపయ్య నవరాత్రి ఉత్సవాలు



తల్లాడ సెప్టెంబర్ 21 ప్రజా కలం న్యూస్

తల్లాడ ఎన్టీఆర్ కాలనీలో చిన్నారుల ఉత్సాహం,పెద్దల సహకారంతో బొజ్జ గణపయ్య నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. 15 సంవత్సరాల లోపు చిన్నారులు రూపాయి రూపాయి చందాలు సేకరించి గణనాథుడిని ప్రతిష్ఠించగా,వారి ఉత్సాహాన్ని చూసిన కాలనీ పెద్దలు సైతం అండగా నిలిచి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు.గత ఐదు రోజులుగా ప్రతిరోజూ గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఆటపాటలు,కోలాట నృత్యాలతో చిన్నారులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొంటున్నారు.ఈ సందర్భంగా ఆదివారం నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాన్ని తల్లాడ మేజర్ పంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరావు,దాత మునుకూరి అప్పిరెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ టీకే ప్రసన్నన్ ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన పెద్దలను చిన్నారులు ఘనంగా స్వాగతించారు. అనంతరం మండపంలో కొలువుదీరిన గణనాథుడికి సర్పంచ్ పెరిక నాగేశ్వరావు, దాత మునుకూరి అప్పిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులను సర్పంచ్ ప్రత్యేకంగా అభినందించారు. కులమతాలకు అతీతంగా గణేష్ ఉత్సవాలను నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని, చిన్నారుల్లో కనిపిస్తున్న ఐక్యత, ఉత్సాహాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు.ఎన్టీఆర్ కాలనీలో గణేష్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడంలో ముస్లిం మైనార్టీ చిన్నారుల భాగస్వామ్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సదా అనే చిన్నారి తన తోటి పిల్లలందరినీ ఏకం చేసి మహా గణపతిని ప్రతిష్ఠించడంతో పాటు,వారి కుటుంబ సభ్యులను సైతం ఉత్సవాల్లో భాగస్వాములను చేయడం అభినందనీయం. చిన్నారుల ఈ చొరవ మత సామరస్యం, సోదరభావానికి ఆదర్శంగా నిలిచింది. అనంతరం చిన్నారులు, మహిళలు కలిసి పెద్దలను శాలువాలతో ఘనంగా సత్కరించారు.మహా అన్నదాన కార్యక్రమంలో కాలనీ పెద్దలు,మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రసాదాన్ని స్వీకరించారు. చిన్నారుల ఆధ్వర్యంలో సాగుతున్న ఈ గణేష్ ఉత్సవాలు కాలనీలో భక్తి, ఆనందంతో పాటు సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్నాయి.

భక్తి,సేవ,ఆధ్యాత్మిక వైభవం

వీర మోహన్ రెడ్డి నేతృత్వంలో భక్తులకు మహా అన్నసంతర్పణ

కోదండ రామస్వామి ఆలయంలో ఘనంగా మహా అన్నదానం

తల్లాడ సెప్టెంబర్ 21, ప్రజా కలం న్యూస్

భక్తి శ్రద్ధలతో నిర్వహించిన ఎనిమిది రోజుల ప్రత్యేక పూజలకు నారాయణపురం శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో మహా అన్నదానంతో ఘనంగా ముగింపు పలికారు.తల్లాడ మండలం నారాయణపురం గ్రామంలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం కోదండ రామస్వామి యూత్ సభ్యుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో స్వామివారి నామస్మరణలు, ప్రత్యేక పూజల మధ్య భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు.పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.దీంతో ఆలయ పరిసరాలు భక్తి పారవశ్యంతో నిండిపోయాయి. ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని పట్టణ ప్రముఖులు,తల్లాడ సొసైటీ మాజీ చైర్మన్ రెడ్డెం వీర మోహన్ రెడ్డి,తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు,ఆ గ్రామ ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ తల్లాడ పట్టణ అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు (జీవీఆర్),మండల మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ ఈసూబ్ తదితరులు ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మహిళలు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాల్లో పాల్గొనడంతో ఎనిమిది రోజులుగా ఆధ్యాత్మిక సందడి నెలకొందని వారు ఈ సందర్భంగా తెలిపారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయంలో ఎనిమిది రోజుల పాటు ప్రత్యేక పూజలు,ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉత్సవాల చివరి రోజున భక్తులకు మహా అన్నదానం ఏర్పాటు చేయడంతో కార్యక్రమం



మరింత వైభవంగా జరిగింది.అన్నదానం మహాదానం అనే స్ఫూర్తితో భక్తులకు అన్నప్రసాదాన్ని అందించడం ద్వారా నిర్వాహకులు సేవాభావాన్ని చాటుకున్నారు. ఆలయ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణలో భక్తులు, యువత భాగస్వామ్యం కావడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ మహాకార్యానికి ఆలయ ధర్మకర్తలు, కమిటీ సభ్యుల ప్రత్యేక సహకారం మరువలేనిదని వారు అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు రెడ్డెం నారాయణరెడ్డి, రెడ్డెం గోవర్ధన్ రెడ్డి, రెడ్డెం సతీష్ రెడ్డి, కమిటీ సభ్యులు వేమిరెడ్డి కృష్ణారెడ్డి, వేమిరెడ్డి నాగిరెడ్డి, రెడ్డెం రామకృష్ణారెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డి, వేమిరెడ్డి వెంకట రామిరెడ్డి (రాయుడు) పాల్గొన్నారు.గణేష్ యువజన కమిటీ సభ్యులు వేమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, అర్చకులు పరాంకుష విఖానాచార్యులు, రాజశేఖర్ రెడ్డి,శీలం వెంకటరెడ్డి,వేమిరెడ్డి నర్సిరెడ్డి తదితరులు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.భక్తిశ్రద్ధలు, సేవాభావం, ఆధ్యాత్మిక చింతనల నడుమ సాగిన నారాయణపురం కోదండ రామస్వామి ఆలయ ఉత్సవాలు భక్త పారవశ్యం, కుటుంబాలకు ఆశీర్వాదంతో చివరి రోజు మహా అన్నదాన సేవ కార్యక్రమంతో ఘనంగా ముగిశాయి.

భైంసాలో గణేష్ నిమజ్జనానికి పటిష్ట భద్రత:

-ఎస్పీ జానకి షర్మిల ఆధ్వర్యంలో భైంసా లో రూట్ మార్చ్

నిర్మల్ ,సెప్టెంబర్ 21(ప్రజా కలం): భైంసా పట్టణంలో జరగనున్న గణేష్ నిమజ్జన శోభాయాత్రను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి



షర్మిల ఆధ్వర్యంలో భైంసాలో భారీ రూట్ మార్చ్ నిర్వహించారు,

సున్నిత ప్రాంతాలు, ప్రధాన మార్గాలను పరిశీలించిన ఎస్పీ, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నిమజ్జనాన్ని త్వరగా పూర్తి చేయాలని, డీజే శబ్ద పరిమితులు పాటించాలని మండపాల నిర్వాహకులను కోరారు,విద్యుత్ తీగల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు, ఈ కార్యక్రమంలో ఏఎస్పీ సాయి కిరణ్, సహా పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

ఎడ్లపల్లి మోడల్ స్కూల్‌లో దుస్తుల పంపిణీ

విద్యార్థులను అభినందించిన సర్పంచ్ జంగిడి శ్రీనివాస్ ముదిరాజ్

మల్హార్, సెప్టెంబర్ 21 ప్రజాకలం ప్రతినిధి.. మండలంలోని ఎడ్లపల్లి పిఎంశ్రీ మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ పూర్ణచందర్‌రావు ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ జంగిడి శ్రీనివాస్ విద్యార్థులకు దుస్తులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకుని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



గణనాథుడి సన్నిధిలో డాక్టర్ మట్టా దయానంద్

తల్లాడలో పలు వినాయక మండపాలు సందర్శన – మండల ప్రజలపై విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్ష.

ఘన స్వాగతం పలికిన తల్లాడ గణేష్ ఉత్సవ కమిటీలు – శాలువాలతో డాక్టర్ మట్టా దయానంద్ కు ఘన సన్మానం.

తల్లాడ సెప్టెంబర్ 21, ప్రజా కలం న్యూస్

విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులు సత్తుపల్లి నియోజకవర్గ,తల్లాడ మండల ప్రజలందరిపై ఎల్లవేళలా మెండుగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆకాంక్షించారు. తల్లాడ పట్టణంలో పర్యటించిన ఆయన వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి, గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తల్లాడలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోడూరి రాము, సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక చవితి వేడుకల్లో డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వాసవి కన్యకా పరమేశ్వరి ఫంక్షన్ హాల్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి వేడుకల్లో పాల్గొని గణేశుడిని దర్శించుకున్నారు. అనంతరం యాస గురుస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్న ఆయన, మల్లారం గ్రామంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని కూడా సందర్శించారు.ప్రతి మండపం వద్ద నిర్వాహకులు, భక్తులు ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికారు.గణనాథుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మాట్లాడుతూ, వినాయక



చవితి పర్వదినం ప్రజల జీవితాల్లో ఆనందం, శాంతి,సౌభాగ్యాలను నింపాలని ఆకాంక్షించారు. సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలందరిపై గణేశుని కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని,ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు. వివిధ వినాయక చవితి వేడుకలకు హాజరైన డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్‌ను గణేష్ ఉత్సవ కమిటీల నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన భక్తులు,ఉత్సవ కమిటీ సభ్యులతో ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడుగునూరు లక్ష్మారెడ్డి,ఆర్యవైశ్య సంఘం మండల నాయకులు వేమిశెట్టి నాగన్న,జవ్వాజి నగేష్,లగడపాటి నెహ్రూ,అనుమోలు సర్వేశ్వరరావు, వేమిశెట్టి శంకర్,జిల్లా కమిటీ ముఖ్య నాయకులు,తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,మహిళా సంఘాల నాయకులు, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అంబేద్కర్ ను విమర్శిస్తే దేశద్రోహులే!

- హమార ప్రసాద్ ను కఠినంగా శిక్షించాలి
- బోడుప్పల్లో 396వ వారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు జ్ఞానమాల
-హమార ప్రసాద్, అతనికి సహకరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, నత్తి మైసయ్య

మేడిపల్లి సెప్టెంబర్ 21(ప్రజాకలం న్యూస్)

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 396వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా జరిగింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను కించపరిచే విధంగా రచనలు చేసిన హమారా ప్రసాద్ అరెస్టును స్వాగతిస్తూ, హమారా ప్రసాద్ ను, అతనికి సహకరించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత విజ్ఞానవంతుడై, అత్యున్నతమైన భారత రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు పై అసత్య ప్రచారాలు చేస్తూ, తన రచనల ద్వారా కించపరుస్తున్న హమారా ప్రసాద్ అరెస్టును ఆశిస్తూ, రచించిన పుస్తకాలని సీజ్ చేయాలని, అతనికి సహకరించిన వ్యక్తులపై కూడా కఠిన చర్యలు తీసుకొని, భవిష్యత్తులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి ఎవరు విమర్శించిన సహించేది లేదని నత్తి మైసయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య, అరుంధతి మాదిగ సంక్షేమ సంఘం బోడుప్పల్ అధ్యక్షుడు గరుగుల యాకయ్య, రాపోలు శ్రీరాములు, సాయి బండారి, మోతే రాజు, మైసగళ్ళశివ, గడ్డంరాజు, జడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



బాంబుల కంపెనీలో భద్రతపై ఆందోళన?

- వరుస దొంగతనాలు ఆందోళన కలిగిస్తున్న విషయం,
- పేలుడు పదార్థాలు ఆసాంఘిక శక్తులకు దగ్గరికి చేరితే పెను ప్రమాదం
- సాల్వో కంపెనీ-డిఆర్డిఓ సంస్థ ఒప్పందం పై రక్షణ ఉంటుందా?



బొమ్మలరామారం, సెప్టెంబర్ 21 (ప్రజా కలం)

యాదాద్రి భువనగిరి జిల్లాలోని వివిధ మండలాల్లో ఉన్న బాంబుల కంపెనీలలో పేలుడు పదార్థాలు ఇతర సామగ్రికి సంబంధించి వరుసగా దొంగతనాలు జరగడం చర్చనీయంగా మారింది బాంబుల కంపెనీలలో భద్రత వైఫల్యం స్పష్టంగా కనిపిస్తున్నాయి ఇంటి దొంగలకే తాళాలు అప్పజెప్తున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి భువనగిరి పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న విష్ణు ఎక్స్ప్లోజిస్ ప్రైవేట్ లిమిటెడ్ (Vishnu Explosives PVT Ltd) కంపెనీ గోదాములో ఈ నెల 15 వ తేదీ రాత్రి ముగ్గురు వ్యక్తులు వచ్చి పేలుడు పదార్థాలు ఇతర సామాగ్రి సంబంధిం చిన వస్తువులను దొంగలించడం జరిగింది అదే రోజున బొమ్మలరామారం మండలం, రామలింగంపల్లి రెవెన్యూ గ్రామం మరియు కీసర మండలం,అంకిరెడ్డిపల్లి లో ఉన్న సాల్వో ఎక్స్ప్లోసిస్ కంపెనీలో కూడా పేలుడు పదార్థాలను మరియు ఇతర సామాగ్రిని దొంగలించడం జరిగిందని బాంబుల కంపెనీ యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసుకుని విచారణ జరిపి దొంగలను పట్టుకుని రిమాండ్ చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు దొంగలను విచారించిన సమయంలో సంచలన విషయాలు బయటపడినట్టు సమాచారం.. సాల్వో ఎక్స్ప్లోజివ్ (salvo Explosives Pvt Ltd) బాంబుల కంపెనీలో భద్రత వైఫల్యం స్పష్టంగా కనిపిస్తున్నాయి గతంలో పలుమార్లు దొంగతనం జరిగిన సంఘటనలు ఉన్నాయి ఈ మధ్యకాలం లో డి ఆర్ డి ఓ నుండి ఆత్యాధునిక క్షిపణుల ప్రొపేలెంట్ తయారీ సాంకేతిక పరిజ్ఞానాన్ని బదిలీ చేసిన విషయం తెలిసిందే.ఇలాంటి సమయంలో కంపెనీలో దొంగతనాలు జరగడం భద్రత వైవల్యం పై ఆందోళన కలిగిస్తున్నాయి పేలుడు పదార్థాలు అసాంఘిక శక్తులకు చేరితే భారీ ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయి పేలుడు పదార్థాలు దొంగలించిన విషయాన్ని బయటకి రాకుండా గోప్యత పాటించడంపై పలు అనుమానాలు కలిగిస్తున్నాయి డిఆర్డిఓ కు సంబంధించిన పరికరాలపై భద్రత ఉంటుందా? సాల్వో కంపెనీ యాజమాన్యం డైరెక్టర్ ఐలేని జయరాంరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ ఐలేని శ్యామ్ సుందర్ రెడ్డి భద్రత విషయంలో ఎలాంటి చర్యలు తీసుకుంటారో అనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది

లక్ష్మీ గణపతి టీ షాప్ & మౌనిక టిఫిన్ సెంటర్ ప్రారంభం



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

దుండిగల్ సర్కిల్ మల్లంపేట్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన "శ్రీ లక్ష్మీ గణపతి టీ షాప్ &మౌనిక టిఫిన్ సెంటర్" ప్రారంభోత్సవ కార్యక్రమానికి నిజాంపేట్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, కొలన్ నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మౌలేశ్వర్ రావులు అతిథులుగా హాజరై సోమవారం నూతన హోటల్ను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...హోటల్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, శ్రీ లక్ష్మీ గణపతి టీ షాప్ ఉ మౌనిక టిఫిన్ సెంటర్ మంచి పేరు సంపాదించి విజయవంతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. భోజనం ప్రియులకు మన్ననాలు పొందాలని తెలిపారు.

న్యూఢిల్లీలో డాక్టర్ చేరాల ప్రకాష్‌కు గౌరవ డాక్టరేట్

సాంస్కృతిక, సేవా రంగాల్లో మూడు దశాబ్దాల విశిష్ట సేవలకు గుర్తింపు

భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 21 (ప్రజా కలం)

సాంస్కృతిక, సేవా రంగాల్లో గత 30 సంవత్సరాలుగా విశిష్ట సేవలు అందిస్తున్న భూదాన్ పోచంపల్లి పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, జానపద గాయకుడు, రచయిత, దర్శకుడు డాక్టర్ చేరాల ప్రకాష్‌కు అరుదైన గౌరవం దక్కింది. ఆయన సాంస్కృతిక రంగంలో అందిస్తున్న సేవలతో పాటు సేవా కార్యక్రమాల్లో చూపుతున్న అంకితభావాన్ని గుర్తించిన రష్యాకు చెందిన మాస్కో



రీసెర్చ్ యూనివర్సిటీ ఆయనకు గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఆదివారం న్యూఢిల్లీలోని మాపిల్ గోల్డ్ ఫైవ్ స్టార్ హోటల్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా డాక్టర్ చేరాల ప్రకాష్ గౌరవ డాక్టరేట్‌ను అందుకున్నారు. చిన్ననాటి నుంచి కళలు, సాహిత్యం, జానపద రంగాలపై ఆసక్తితో పనిచేస్తూ, కళాకారులను ప్రోత్సహించడంతో పాటు సమాజ సేవలోనూ తనదైన ముద్ర వేసిన డాక్టర్ చేరాల ప్రకాష్ సేవలను గుర్తించి ఈ గౌరవాన్ని అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. 1996లో ఆదర్శ కళానిలయంను స్థాపించి కళలు, సాహిత్యం, సాంస్కృతిక రంగాల్లో ప్రతిభావంతులను ప్రోత్సహిస్తూ అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఆయన, వేలాది మంది కళాకారులు, సేవా రంగ ప్రముఖులను సత్కరించారు. జానపద కళల పరిరక్షణతో పాటు యువతలో కళల పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు. మాస్కో రీసెర్చ్ యూనివర్సిటీ అందించిన ఈ గౌరవ డాక్టరేట్‌తో డాక్టర్ చేరాల ప్రకాష్ ఎనిమిదవ గౌరవ డాక్టరేట్‌ను అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కళాకారులు, పాత్రికేయులు, సాహితీవేత్తలు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు ఆయనకు అభినందనలు తెలిపారు.

బొమ్మలరామారం మండల ప్రజలకు విద్యుత్ కోతలు ఎత్తివేయాలి

రైతులకు18 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేయాలి
-రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ర్యాకల శ్రీశైలం

బొమ్మలరామారం, సెప్టెంబర్ 21(ప్రజా కలం)

విద్యుత్ వోల్టేజి సమస్యను పరిష్కరించి అదనపు ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయాలి అని రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ర్యాకల శ్రీశైలం అన్నారు మండలంలో అప్రకటిత విద్యుత్ కోతలను వెంటనే నివారించి రైతుల పంటలకు 18 గంటల విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ విద్యుత్ శాఖ ఏఈ కార్యాలయం ముందు సోమవారం రోజున ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా



ర్యాకల శ్రీశైలం మాట్లాడుతూ మండలంలో విద్యుత్ కోతల కారణంగా రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు మరోవైపు లో విద్యుత్ వోల్టేజ్ సమస్య తీవ్రంగా ఉండడంతో వ్యవసాయ మోటర్లు కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు లో వోల్టేజ్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో అదనపు ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చెయాల్సిన ప్రభుత్వ అప్రకటిత కోతలతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు అన్నారు రైతుల సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం అని చెపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను పరిష్కరించడంలో చర్యలు తీసుకోవాలని కోరారు రైతుల పంటలను కాపాడేందుకు నికరంగా 18 గంటల విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ కోతలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో దేశెట్టి సత్యనారాయణ,ప్యారారం నరసింహ,మోకు దేవేందర్ రెడ్డి, హరి ప్రసాద్,ముక్కర్ల పున్నమ్మ,మేకల మంగ,ధీరవ త్ కుమార్,రమేష్ తదితరులు పాల్గొన్నారు

గణేష్ మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్




ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నియోజకవర్గంలోని చంద్రగిరి నగర్, మారుతీనగర్, సంజయ్ గాంధీనగర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించారు. మండపాల నిర్వాహకుల ఆహ్వానం మేరకు గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజలం దరి జీవితాల్లో సుఖసంతోషాలు, వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. అనంతరం మండపాల నిర్వాహకులు కూన శ్రీశైలంగౌడ్ కి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం గాజులరామారం పరిధిలోని మెట్కన్‌గూడలో నూతనంగా ఏర్పాటు చేసిన బాలాజీ హీరాలాల్ స్వీట్ హౌస్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై షాపును ప్రారంభించారు. అనంతరం షాప్ నిర్వాహకులు మార్వాడీ సాంప్రదాయ పద్ధతిలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా కూన శ్రీశైలంగౌడ్ షాప్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన, రుచికరమైన స్వీట్లు అందిస్తూ వారి మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమాల్లో గణేష్ మండపాల నిర్వాహకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

శ్రీనివాస్ నగర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు

మేడిపల్లి సెప్టెంబర్ 21(ప్రజాకలం న్యూస్)

బోడుప్పల్ సర్కిల్ పరిదిలోని శ్రీనివాస్ నగర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సాయిబాబా దేవాలయంలో శ్రీ విఘ్నేశ్వరస్వామి వారిని ప్రతిష్టించి స్వామి వారికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలనీ ప్రధాన వీధుల గుండా నిమజ్జన శోభాయాత్ర కాలనీ వర్కింగ్ కమిటీ సభ్యులు, గృహస్థులు భక్తులందరితో నిర్వహించారు. శ్రీనివాస్ నగర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు ఈనెల 14 నుండి 20 వరకు కాలనీ మహిళలు, చిన్నారులు, గృహస్థులు సూహ్యద్భావ వాతావరణంలో పాల్గొని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భజన మండలి స్వామి వారి గీతాలు ఆలకిఆలపిస్తూ విశేషంగా ప్రజలను ఆకర్షించే విధంగా కార్యక్రమాలు జరిగాయి.కాలనీ పిల్లల చేత డ్రాయింగ్,స్టోరీ రైటింగ్ పోటీలు నిర్వహించి బహుమతులను ప్రదానం చేశాము. 17న గురువారం నాడు సొసైటీ అధ్యక్షులు తోటకూర చందర్ యాదవ్ పద్మా అన్న ప్రసాద వితరణ చేశారు. 18న మహిళలచే కుంకుమ పూజ జరిపారు,జనం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అదే రోజు బాలికల చేత కూచిపూడి నృత్య ప్రదర్శన జరిపి బహుమతులను ప్రదానం చేశారు. శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి విగ్రహం శ్రీ ఎన్. ఓంకార్ దంపతులు అందజేశారు.పులిహోర దాంతో శ్రీ శ్రీ డి.క్రిష్ణారెడ్డి శకుంతల అందజేశారు. 20న లడ్డు వేలం పాట నిర్వహిశీచి, కాలనీ ప్రధాన వీధుల గుండా శ్రీ విఘ్నేశ్వర స్వామి వారిని అంగం రంగ వైభవంగా శోభా యాత్ర నిర్వహించి ఉప్పల్ సాగర్ లో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ కమిటీ సభ్యులు శేకర్ రెడ్డి, మధు,ఓంకార్, శివకుమార్, నర్సింహారావు సురేంద్రచారి, శ్రీనివాస్, ప్రో.శివకుమార్, మధుసూదన్, నరేందర్,క్రిష్ణారెడ్డి, వీర్ చందర్ సలహాదారులు ప్రో. ఆంజనేయులు, గంగాధర్, సుబ్బారావు, రమేష్,కిశోర్ తదితరులు పాల్గొన్నారు. కమిటీ అధ్యక్షుల ప్రధాన కార్యదర్శులు టి.చందర్ యాదవ్ వీ.మురళీధర్ జయప్రదం చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.



విహారిక కాలనీలో అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ బండారి మంజుల రవీందర్

మేడిపల్లి సెప్టెంబర్ 21(ప్రజాకలం న్యూస్)

మేడిపల్లి డివిజన్ లోని విహారిక కాలనీలో ఏర్పాటుచేసిన వినాయకున్ని మాజీ కార్పోరేటర్ బండారి మంజుల రవిందర్, కాలనీ అధ్యక్షులు స్వర్ణలత రమణారెడ్డి ఆదివారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్న వితరణ ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు కాలనీవాసులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ప్రజావాణిలో 31 ఫిర్యాదుల స్వీకరణ: నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 21:

ప్రజల సమస్యల తక్షణ పరిష్కారమే లక్ష్యంగా పోలీస్ శాఖ పనిచేస్తుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొని బాధితుల నుంచి అర్జీలను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... ప్రజలు ఎలాంటి పైరవీలు, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా నిర్భయంగా పోలీసు సేవలను వినియోగించుకోవచ్చని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా నేరుగా ఫిర్యాదులు స్వీకరిస్తున్నట్లు వెల్లడించారు.

ఫోన్ లోనే అధికారులకు ఆదేశాలు ఈ సోమవారం జరిగిన ప్రజావాణిలో సీపీ సాయి చైతన్య వివిధ సమస్యలపై బాధితుల నుంచి 31 ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం ఆయా పోలీస్ స్టేషన్ల సీఐలు, ఎస్ఐలతో ఫోన్ ద్వారా మాట్లాడారు. సమస్యల తీవ్రతను బట్టి, చట్టప్రకారం వాటిని తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

మహేశ్వరానికి కొత్త బస్సు సర్వీసులను ప్రారంభించాలి

- జెబిఎస్ ఈడీ కి వినతి పత్రం అందజేసిన
- శివగంగా ఆలయ చైర్మన్ అల్లె కుమార్

మహేశ్వరం, సెప్టెంబర్ 21, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గ ప్రజల చిరకాల డిమాండ్ అయిన ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించే దిశగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి చొరవ తీసుకున్నారు.నియోజకవర్గంలోని విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, మహిళలు రోజూ పడుతున్న రవాణా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మహేశ్వరం టు షాద్ నగర్,మహేశ్వరం టు ఇబ్రహీంపట్నం మధ్య కొత్త ఆర్టీసీ బస్సు సర్వీసులను వెంటనే ప్రారంభించాలని కోరుతూ ఆయన ఈరోజు జూబ్లీ



బస్ స్టేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ "మహేశ్వరం నుండి షాద్ నగర్, ఇబ్రహీంపట్నం కు వెళ్లే ప్రయాణికులకు సరైన బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల అవసరాలే ముఖ్యం. ఈ సమస్యను పరిష్కరించాలని" కోరారు.దీనిపై జె బి ఎస్ ఈడీ సానుకూలంగా స్పందిస్తూ, ప్రజల అవసరాన్ని గుర్తించామని, త్వరలోనే మహేశ్వరం – షాద్ నగర్ మరియు మహేశ్వరం – ఇబ్రహీంపట్నం రూట్లలో కొత్త బస్సులను ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శివగంగా టెంపుల్ చైర్మన్ అల్లె కుమార్ తిరుపతయ్య, రాములు, రాఘవేందర్ రెడ్డిలి తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి కి నియోజకవర్గ ప్రజల తరపున అల్లే కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ పల్స మహేష్ గౌడ్, ఉప సర్పంచ్ మౌనిక సంతోష్ మాజీ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి

మహేశ్వరం, సెప్టెంబర్, 21, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం గుమ్మడవెల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి గ్రామ సర్పంచ్ పల్స మహేష్ గౌడ్, ఉప సర్పంచ్ మౌనిక సంతోష్ ఆధ్వర్యంలో ఘనంగా భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పల్స మహేష్ గౌడ్ మాట్లాడుతూ అర్హులైన పేద కుటుంబాల సొంతింటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం




ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని అన్నారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా గ్రామ పంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఉండేలా తిరుమలేష్, గౌని మహేందర్, సభావట్ సురేష్, పంచాయతీ కార్యదర్శి పోల్కం శ్రీశైలం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఉండేలా బాబురావు, మాజీ ఉప సర్పంచ్ జీవిత మహేందర్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పల్స శ్రీనివాస్ గౌడ్, కారోబార్ శంకర్, ఫీల్డ్ అసిస్టెంట్ పల్స గణేష్ పాల్గొన్నారు.ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ మండల నాయకులు బొక్క జంగారెడ్డి, మాజీ జెడ్పీటీసీ కందుకూరు సర్పంచ్ పాండు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రానా ప్రతాప్ రెడ్డి, సీనియర్ నాయకులు సరికొండ జగన్, ఢిల్లీ శ్రీధర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అండేకర్ సురేష్, పులిమామిడి మాజీ సర్పంచ్ హనేమోనీ పాండు తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డిని కలిసిన నందిహిల్స్ కాలనీ అరుణాచలేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ సభ్యులు

మహేశ్వరం సెప్టెంబర్ 21 (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం నందిహిల్స్ కాలనీలోని అరుణాచలేశ్వర స్వామి దేవాలయ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను గోపాల్ రెడ్డి శాలువాతో సత్కరించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ – పి. విజయ్ కుమార్, అధ్యక్షులు – కర్నాటి చంద్రశేఖర్ రెడ్డి,జనరల్ సెక్రటరీ – పి. లక్ష్మీ నారాయణ,,వైస్ ప్రెసిడెంట్ శ్రీహరి,ట్రెజరర్ – సతీష్ రెడ్డి,జాయింట్ సెక్రటరీ సంజీవరావు,గౌరవ అధ్యక్షులు – సిద్దప్ప, ఎగ్జిక్యూటివ్ సభ్యులు సాయినాథ్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, రెడ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సారు ... స్పందిస్తారా?

- 60 ఏళ్లుగా సాగు చేస్తున్నరైతులకు పట్టా పుస్తకం లేదు
- పెంజర్ల రైతుల గోస ఎవరు పట్టించుకోరా...?
- షాద్ నగర్ ఎమ్మెల్యే ఎక్కడ? రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం ఎప్పటి వరకు?
- పెంజర్ల అర్హులైన రైతులందరికీ పట్టాదార్ పాస్ పుస్తకాలు మంజూరు చేయాలి
- పట్టా పాస్ బుక్కులు రాకుండా ఎవరో అడ్డుపడుతున్నారో చెప్పాలి
- అధికారుల ఆలస్యం రైతుల్లో పలు అనుమానాలు
- కలెక్టర్ కార్యాలయం ముందు మీడియాతో మాట్లాడిన రైతులు



రంగారెడ్డి జిల్లా,
సెప్టెంబర్ 21,(ప్రజా కలం)

ఇది ఒకటి రెండు ఏళ్ల సమస్య కాదు. 1960వ దశకం నుండి.. అంటే దాదాపు 65 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూములకు ఇప్పటికీ పట్టాదార్ పాస్ పుస్తకాలు లేవు. ఇది రంగారెడ్డి జిల్లా కొత్తూర్ మండలం పెంజర్ల గ్రామ రైతుల దీనగాథ. ఈరోజు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో మరోసారి కలెక్టర్ గారికి వినతి పత్రాన్ని రైతులు అందజేశారు.

అసలు సమస్య ఏంటి?

గ్రామంలోని పాత సర్వే నంబర్లు ఏక్స్ 1 నుండి ఏక్స్ 17 కింద ఉన్న వ్యవసాయ ఇనాం భూములను తరతరాలుగా రైతులు సాగు చేస్తున్నారు. ప్రభుత్వమే ఒప్పుకుంది.. ఆదేశాలు కూడా ఇచ్చింది:

ఈ విషయాన్ని గుర్తించిన సీసీఎల్ఏ వారే పాత సర్వే నంబర్లకు – కొత్త సర్వే నంబర్లు 238 నుండి 254 మరియు 256 నుండి 288 వరకు అనుసంధానం (కరెలేషన్) చేస్తూ, టి ఎం -33 దరఖాస్తులు స్వీకరించాలని లిలేఖ నం. సీఎంఆర్ఓ, 3282/2022, తేదీ 05.05.2023 ద్వారా జిల్లా కలెక్టర్ ని ఆదేశించారు.దాని ప్రకారం కొత్తూర్ ఎమ్మార్వో కూడా సేత్వార్ వివరాలను తన లాగిన్ లో లేఖ నం. బి /3034/ 2015, తేదీ 16.01.2025 ద్వారా నమోదు చేశారు. కొందరికి కొత్త ప్రొసీడింగ్స్ కూడా వచ్చాయి.

మరి ఆగిపోయింది ఎక్కడ?

అసలు కీలకమైన "ఎనబ్లె పర్మిషన్ "దగ్గరే అంతా ఆగిపోయింది. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఎనేబుల్ అనుమతి రాకపోవడంతో వందలాది మంది అర్హులైన రైతుల ఫైళ్లు పెండింగ్ లోనే ఉన్నాయి.

అధికారులను, ప్రజాప్రతినిధులను ప్రశ్నిస్తున్నాం: 1. సీసీఎల్ఏ ఆదేశాలు ఇచ్చి 2 ఏళ్లు, ఎమ్మార్వో డేటా ఎంట్రీ చేసి 8 నెలలు అవుతున్నా, కలెక్టర్ ఆఫీసులో ఫైల్ ఎందుకు కదలడం లేదు? రైతులు పాస్ పుస్తకం లేక రుణాలు రాక, రైతు భరోసా రాక, భూమిని అమ్ముకోలేక, బ్యాంకుల చుట్టూ తిరుగుతుంటే షాద్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఏం చేస్తున్నట్టు?ఎన్నికలప్పుడు ఓట్ల కోసం వచ్చే నాయకులు, ఇప్పుడు రైతుల 60 ఏళ్ల సమస్యను ఎందుకు పట్టించుకోవడం లేదని రైతుల ప్రశ్నిస్తున్నారు.

ఇది భూ వివాదం కాదు, రైతుల జీవన్మరణ సమస్య. సీసీఎల్ఏ క్లియరెన్స్ వచ్చిన తర్వాత కూడా కలెక్టర్ గారి ఎనేబుల్ కోసం ఎదురుచూడటం అంటే రైతుల సహనాన్ని పరీక్షించడమే.కాబట్టి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి, పెండింగ్ ఫైళ్లకు ఎనేబుల్ అనుమతి ఇచ్చి, పెంజర్ల అర్హులైన రైతులందరికీ పట్టాదార్ పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని పెంజర్ల గ్రామ అర్హులైన గ్రామ రైతులు వేడుకుంటున్నారు. మా భూములపై బడా బాబుల కన్ను పడిందా ఎందుకు సంవత్సరాల గడుస్తున్న అధికారులు వనిచేయడం లేదని రైతుల ప్రశ్నిస్తున్నారు. కొందరు పడ బాబులు కావాలని ఆ భూములు పట్టా పాసు బుక్కులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తూ మా భూములను తక్కువ ధరకు కొనుగోలు చేసి కోట్ల రూపాయలు దోచుకోవాలని కొందరు చూస్తున్నారని రైతులు ఆరోపించారు. ఎవరెన్ని చేసినా మా పోరాటం ఆగదని మా ప్రాణాలు పోయినా భూమిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని రైతులు తెలిపారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలి

- పత్రికల్లో ప్రచురితమయ్యే సమస్యలపై
తక్షణమే స్పందించి పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి



రంగారెడ్డి జిల్లా
సెప్టెంబర్ 21 (ప్రజా కలం)

ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ యంత్రాంగం ప్రధాన లక్ష్యమని, ప్రజావాణి ద్వారా అందే ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు.జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, విజ్ఞప్తుల పరిష్కారంలో అధికారులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలను చేపట్టాలని అన్నారు.అదేవిధంగా జిల్లాలోని సమస్యలకు సంబంధించి వార్తాపత్రికలు, ఇతర మాధ్యమాల్లో ప్రచురితమయ్యే ప్రతికూల వార్తలపై అధికారులు తక్షణమే స్పందించాలని కలెక్టర్ ఆదేశించారు.

పత్రికల్లో ప్రచురితమైన సమస్యలను కేవలం వార్తలుగా కాకుండా ప్రజల సమస్యలకు సంబంధించిన ముఖ్యమైన అంశాలుగా పరిగణించి, వాటి వాస్తవ పరిస్థితిని పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

విద్య, వైద్యం, గృహ నిర్మాణ శాఖలపై ప్రత్యేక దృష్టి

జిల్లాలో విద్య, వైద్య, గృహ నిర్మాణ తదితర శాఖలకు సంబంధించిన పలు సమస్యలు ప్రజల దృష్టికి వస్తున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలకు కారణాలను గుర్తించి పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలు, విద్యాసంస్థల్లో మౌలిక వసతులు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, ఉపాధ్యాయుల హాజరు తదితర అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే అంశాన్ని పరిశీలించాలని, మందులు, వైద్య సిబ్బంది, పారిశుద్ధ్యం, మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని వైద్యశాఖ అధికారులకు సూచించారు. గృహ నిర్మాణానికి సంబంధించిన సమస్యలు, లబ్ధిదారులకు ఎదురవుతున్న ఇబ్బందులు, గృహ నిర్మాణ పనుల పురోగతిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

సమస్యల పరిష్కారానికి వ్యవస్థీకృత కార్యాచరణ

ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారి పరిశీలించి, దాని పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణ రూపొందించుకొని, బాధ్యతను నిర్ణయించుకుని, నిర్ణీత గడువులో పరిష్కరించే విధంగా వ్యవస్థీకృతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఒకే సమస్య పదేపదే ప్రజావాణిలో రావడం లేదా పత్రికల్లో ప్రతికూల వార్తగా ప్రచురితం కావడం జరగకుండా అధికారులు ముందస్తుగా సమస్యలను గుర్తించి పరిష్కరించాలని తెలిపారు.ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభంగా, పారదర్శకంగా, సమర్థవంతంగా అందేలా అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా చిగురింత పారిజాత నియామకం హర్షణీయం

జిల్లా ప్రధాన కార్యదర్శి కాట్ల యాదయ్య గౌడ్

మహేశ్వరం , సెప్టెంబర్ 21,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షురాలిగా, తొలి మహిళా అధ్యక్షురాలిగా బడంగ్‌పేట్ మాజీ మేయర్ చిగురింత పారిజాత ని నియమించడం హర్షణీయమని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కాట్ల యాదయ్య గౌడ్ అన్నారు.ఇది నిఖార్సయిన కార్యకర్తలకు, నాయకులకు వారు చేసిన సేవలకు గుర్తింపు ఇవ్వడానికి నిదర్శనమని, ముఖ్యంగా మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆయన పేర్కొన్నారు. పారిజాత గతంలో బాలాపూర్ గ్రామ సర్పంచ్ గా, కౌన్సిలర్ గా, బడంగ్‌పేట్ మున్సిపల్ మేయర్ గా, పీసీసీ కార్యదర్శిగా చేసిన సేవలను, వారి అనుభవాన్ని గుర్తించి కేంద్ర, రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వం రంగారెడ్డి జిల్లాకు మొట్టమొదటిసారిగా ఒక మహిళకు డీసీసీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారికి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్ గారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నిత్యం ప్రజల్లో ఉంటూ, ఎలాంటి భేషజాలు లేకుండా అందరితో కలుపుగోలుగా వ్యవహరించే పారిజాత గారి నాయకత్వంలో కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, రానున్న మున్సిపల్ మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



బాలాపూర్ గణనాథుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఏఐసీసీ -విచార్ విభాగ్ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి

మహేశ్వరం సెప్టెంబర్ 21 (ప్రజా కలం)

బాలాపూర్‌లోని ప్రసిద్ధ గణనాథుడిని బోయపల్లి రాఘవేందర్ రెడ్డి



ఆదివారం నాడు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు.ఈ సందర్భంగా విఘ్నాలు తొలగించి ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం, శాంతి సౌభాగ్యాలు ప్రసాదించాలని గణనాథుడిని ప్రార్థించారు.ప్రతి పండుగలోనూ స్థానిక ప్రజలతో మమేకమవుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఈ దర్శనం భక్తి, ఆత్మీయతకు ప్రతీకగా నిలిచిందని అన్నారు.

జల్‌పల్లి పెద్ద చెరువు వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, సెప్టెంబర్ 21,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం, జల్‌పల్లి డివిజన్ పరిధిలోని జల్‌పల్లి పెద్ద చెరువులో జరగనున్న వినాయక నిమజ్జన కార్యక్రమ ఏర్పాట్లను మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జల్‌పల్లి పెద్ద చెరువులో వినాయక నిమజ్జన వేడుకలు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సురక్షితంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. భక్తులు నిబంధనలు పాటిస్తూ భక్తిశ్రద్ధలతో నిమజ్జన వేడుకలను జరుపుకోవాలని కోరారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్, గజ ఈతగాళ్లు, క్రేన్ల ఏర్పాటులో పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత సంవత్సరాల మాదిరిగానే నిమజ్జన మండపాల వద్ద భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. నిమజ్జన రూట్ మ్యాప్, నిమజ్జన పాయింట్లు, వచ్చే విగ్రహాల సంఖ్యపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. బారికేడింగ్, లైటింగ్, ట్రాఫిక్ నియంత్రణ, పోలీస్ బందోబస్తు, అత్యవసర సేవలపై సమీక్షించారు. నిమజ్జన రూట్లలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను చూపించాలని, విద్యుత్ తీగలు, హైటెన్షన్ వైర్ల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జన పాయింట్ల వద్ద పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి నిర్వాహకులతో సమన్వయంతో పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు సూరెడ్డి కృష్ణారెడ్డి, యంజాల జనార్ధన్, పోలేమోని నాగేష్ ముదిరాజ్, గుండు నర్సింగ్, భాషా శంకర్, సయ్యద్ అబ్బాస్, జల్‌పల్లి డివిజన్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ వెంకటరామ్, జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఐఆర్--2026 పనులను

గడువులోగా పూర్తి చేయాలి

- పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి:
21సెప్టెంబర్ (ప్రజా కలం ప్రతినిధి):



ఎస్ఐఆర్--2026 ప్రక్రియలో రానున్న 30 రోజులు ప్రత్యేక దృష్టి సారించి, నిర్దేశిత గడువులోగా అన్ని పనులను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎస్ఐఆర్--2026 ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హైమావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తుల పరిష్కారంలో పురోగతి ఆశించిన స్థాయిలో లేదని, వాటి పరిష్కారాన్ని వేగవంతం చేయాలని సూచించారు. నోటీసులు జారీ చేసిన అనంతరం తదుపరి చర్యలు చేపట్టి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని,చివరి నిమిషం వరకు పెండింగ్‌లో ఉంచరాదని స్పష్టం చేశారు.డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై వచ్చిన అభ్యంతరాలను కూడా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించా లని ఆదేశించారు. ప్రతి బీఎల్ఓకు నిర్దిష్ట లక్ష్యాలను కేటాయించి, వారి పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అక్టోబర్ చివరి వారంలోగా అనామలీస్, ఇతర మ్యాపింగ్‌కు సంబంధించి ఓటర్లకు జారీ చేయాల్సిన నోటీసులు, వాటి పరిష్కార ప్రక్రియలను పూర్తి చేయాలని తెలిపారు. ఎస్ఐఆర్--2026కు సంబంధిం చిన అన్ని పనులను అక్టోబర్ 25, 2026లోపు పూర్తి చేయాలని, చివరి 10 రోజులను అవసరమైన నవరణలు, ఇతర ప్రక్రియల కోనం కేటాయించుకోవాలని సూచించా రు. ఫారం-6 సమర్పించే సమయంలో డిక్లరేషన్ ఫారంతో పాటు అవసరమైన పత్రాలను సమర్పించేలా అర్హులైన ఓటర్లకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.

నోటీసుల పంపిణీలో నిబంధనలు తప్పనిసరి

ఓటర్లకు జారీ చేసే నోటీసులను బీఎల్ఓలు మాత్రమే పంపిణీ చేయాలని, బీఎల్ఏలను నోటీసుల పంపిణీ ప్రక్రియలో పాల్గొననివ్వకూడదని సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు.అవసరమైన సందర్భాల్లో బీఎల్ఏలు ఇళ్లను గుర్తించడంలో మాత్రమే సహకరించవచ్చని తెలిపారు. బీఎల్ఏల ద్వారా నోటీసులు పంపిణీ చేసినట్లు గుర్తిస్తే సంబంధిత బీఎల్ఓపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వయోవృద్ధులు, దివ్యాంగులు ,విదేశాల్లో ఉన్న ఓటర్ల తరఫున వారి కుటుంబ సభ్యులు విచారణకు హాజరై సంబంధిత పత్రాలను సమర్పించవచ్చని తెలిపారు.ఈ విషయాన్ని బీఎల్ఓలు సంబంధిత ఓటర్లు, వారి కుటుంబ సభ్యులకు తెలియజేయాలని సూచిం చారు. బీఎల్ఓ స్థాయిలో ఐదు రోజులకు మించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను జిల్లా కలెక్టర్లు క్రమం తప్పకుండా సమీక్షించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

గడువులోగా లక్ష్యాలు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హైమావతి మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఫారం-6, ఫారం-7,ఫారం-8 దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అక్టోబర్ 25 గడువును దృష్టిలో ఉంచుకుని ముందస్తు కార్యాచరణతో పనిచేయాలని సూచించారు.చివరి దశలో పనులు పేరుకుపోకుండా ప్రతిరోజూ పురోగతిని సమీక్షించాలని, ఎస్ఐఆర్--2026 ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా పూర్తి చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.



రెండు తరాల తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనాన్ని

విజయవంతం చేయాలి

ఉస్మానియా యూనివర్సిటీ,
సెప్టెంబరు 21 (ప్రజా కలం ప్రతినిధి)

అక్టోబరు 11న ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్న రెండు తరాల తెలంగాణ ఉద్యమకారుల అపూర్వ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ పిడమర్తి రవి పిలుపునిచ్చారు. సోమవారం ఆర్ట్స్ కళాశాల ఎదుట తెలంగాణ ఉద్యమకారుల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర తెలంగాణ ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు, పరిశోధక విద్యార్థి రహీం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి డాక్టర్ పిడమర్తి రవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అక్టోబరు 11న జరిగే సమ్మేళనానికి రెండు తరాల ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులను గుర్తించి వారికి తగిన గుర్తింపు, సంక్షేమ చర్యలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు 250 గజాల ఇంటి స్థలం, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, పెన్షన్, గుర్తింపు కార్డులు, ఆరోగ్య సదుపాయాలు, ఉద్యోగ భద్రత వంటి అంశాలపై ప్రభుత్వం స్పందించేలా ఒత్తిడి తీసుకురావడమే సమ్మేళనం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

కేకే కమిటీ ద్వారా తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, ఇందుకోసం అక్టోబరు 11న జరిగే సమ్మేళనాన్ని జాతీయ, ఎలక్ట్రానిక్, ముద్రిత మాధ్యమాల దృష్టికి తీసుకెళ్లేలా విస్తృతంగా నిర్వహించాలని నిర్ణయించారు.

సమ్మేళనానికి ఉద్యమకారులను నమీకరించేందుకు వివిధ జిల్లాలకు, యూనివర్సిటీకి ఇన్‌చార్జిలను నియమించినట్లు తెలిపారు. ఆర్ట్స్ కళాశాల ఎదుట భారీగా ఉద్యమకారులతో సభ నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో అందే కృష్ణ, కందుల శ్రీను, డాక్టర్ ప్రభాకర్, రాచమల్ల జానయ్య, గడ్డం శ్రీరాములు, సూర్యారావు, జోగు గణేష్, బోరెల్లి సురేష్, కృష్ణమోహన్, గాంధీ, శ్రీకాంత్, గద్వాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



- సర్పంచ్ మద్దెల వనజ స్వామి.

దుబ్బాక ప్రజాకలం సెప్టెంబర్ 21.

సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల పరిధిలోని గొడుగుపల్లి గ్రామంలో చేయూత పథకం కింద పింఛన్లకు సంబంధించి గెజిటెడ్ వెరిఫికేషన్ నిర్వహించారు. స్థానిక సర్పంచ్ మద్దెల వనజ స్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గెజిటెడ్ అధికారి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అభినవ్ పింఛన్ లబ్ధిదారులను పరిశీలించి ధ్రువీకరణ చేపట్టారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ వనజ స్వామి సూచించారు.

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దుర్గని దీపిక మధుసూదన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, పంచాయతీ కార్యదర్శి మల్లేశం, నర్రా శ్రీనివాస్‌తో పాటు పింఛన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో దుబ్బాక విద్యార్థుల సత్తా.

జాతీయస్థాయి పోటీల్లో 7 స్వర్ణ పతకాలు.



దుబ్బాక ప్రజాకలం సెప్టెంబర్ 21.

జాతీయస్థాయి కరాటే పోటీల్లో దుబ్బాక విద్యార్థులు సత్తా చాటారు. హైదరాబాద్ కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఆదివారం నాకయమా షోటోకాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇన్విటేషన్ ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్‌లో దుబ్బాకకు చెందిన ఏడుగురు విద్యార్థులు పాల్గొని ఏడు స్వర్ణ పతకాలు సాధించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి సుమారు రెండు వేల మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొనగా దుబ్బాక విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. దిశా స్కూల్‌కు చెందిన ఆరావ్, మాస్టర్ మైండ్ స్కూల్ విద్యార్థులు సర్వజ్ఞ, ప్రణవి, రిషి అఖిల్, సరస్వతి గ్లోబల్ స్కూల్‌కు చెందిన రిస్విత, శిల్పిత, బుషి విద్యాలయానికి చెందిన శ్రియన్స్ స్వర్ణ పతకాలు సాధించారు. వీరికి యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ వ్యవస్థాపకులు, కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ శిక్షణ అందిస్తున్నారు. విద్యార్థుల విజయంపై శ్రీకాంత్ హర్షం వ్యక్తం చేశారు. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో జాతీయస్థాయిలో రాణించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా నాకయమా షోటోకాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీకాంత్‌ను ఛాంపియన్‌షిప్ కప్, మెమెంటోతో సత్కరించారు. ఆర్ఎస్కాయ్ వ్యవస్థాపకులు కరాటే మాస్టర్ నగేష్, జనరల్ సెక్రటరీ నవీన్‌కుమార్, సురేందర్ సుబ్బు, నాగేంద్ర తదితరులు విద్యార్థులను అభినందించారు.

అక్టోబర్ 6న చలో ఉస్మానియా యూనివర్సిటీ

- మాదిగ విద్యార్థుల జాతీయస్థాయి ప్రతినిధుల సభను విజయవంతం చేయాలి
- శాతవాహన యూనివర్సిటీలో ఎంఎస్ఎఫ్ నూతన కమిటీ ఏర్పాటు

కరీంనగర్, సెప్టెంబరు 21 (ప్రజా కలం ప్రతినిధి):

మాదిగ విద్యార్థుల జాతీయస్థాయి ప్రతినిధుల సభను అక్టోబర్ 6న హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించనున్నట్లు ఎంఎస్ఎఫ్ ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల ఇంచార్జి డాక్టర్ కొమ్ము శేఖర్ మాదిగ తెలిపారు. సభకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై దిశానిర్దేశం చేస్తారని చెప్పారు. మాదిగ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ ఆదేశాల మేరకు నూతన కమిటీల నిర్మాణం, జాతీయస్థాయి ప్రతినిధుల సభ ఏర్పాట్లలో భాగంగా సోమవారం కరీంనగర్‌లోని శాతవాహన యూనివర్సిటీలో మాదిగ విద్యార్థుల సమావేశం నిర్వహించారు. ఎంఎస్ఎఫ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కో-ఇంచార్జి చంచల నవీన్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో డాక్టర్ కొమ్ము శేఖర్ మాదిగ పాల్గొని మాట్లాడారు. మహనీయులు కలలుగన్న సమసమాజ నిర్మాణం కోసం మాదిగ విద్యార్థులు భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ ఫలాలు మాదిగ విద్యార్థులకు అందేలా విశ్వవిద్యాలయ స్థాయిలో అవగాహన కల్పించడంతో పాటు సమసమాజ నిర్మాణంలో ఎంఎస్ఎఫ్ కీలక పాత్ర పోషించాలని సూచించారు. అనంతరం శాతవాహన యూనివర్సిటీ ఎంఎస్ఎఫ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చింతల అశోక్ మాదిగ, అధికార ప్రతినిధిగా మారపల్లి రాజు మాదిగ, ప్రధాన కార్యదర్శిగా తక్కెనపల్లి నరేష్ మాదిగ, ఉపాధ్యక్షులుగా అందె రాజ్‌కుమార్ మాదిగ, ఎం.యోగి మాదిగ, కార్యదర్శిగా కత్తెరపాక రాహుల్ మాదిగ, సహాయ కార్యదర్శిగా సురేందర్ బాబు మాదిగలను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా కనకం ప్రవీణ్ మాదిగ, దావా సుధీన, గోగర్ల కృష్ణవేణి, ఉప్పులేటి వైష్ణవి, మెరుగు పావనితో పాటు పలువురిని ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు కనకం గంగ నరేష్ మాదిగతో పాటు శాతవాహన యూనివర్సిటీకి చెందిన మాదిగ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు పద్మశాలీలకు ఆదర్శం

పద్మశాలీల అభ్యున్నతికి బాపూజీ సేవలు చిరస్మరణీయం



గజ్వేల్:21 సెప్టెంబర్ (ప్రజా కలం ప్రతినిధి):

తెలంగాణ కోసం నిరంతరం శ్రమించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు పద్మశాలీలందరికీ ఆదర్శమని పద్మశాలి సంఘం గజ్వేల్--ప్రజ్ఞాపూర్ అధ్యక్షుడు బొల్లి బత్తుల దేవదాసు అన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండా లక్ష్మణ్ బాపూజీ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా దేవదాసు మాట్లాడుతూ.తెలంగాణ కోసం జీవితాంతం పోరాడిన గొప్ప నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు.పద్మశాలీల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. బాపూజీ అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కాముని మురళి,అడ్వకేట్ కాళీ ప్రసాద్,చేనేత సహకార సంఘం అధ్యక్షుడు స్వర్గం రాజేశం,పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షుడు గాడిపల్లి శ్రీనివాస్, దేవులపల్లి రాజారాం, తలకొక్కుల దుర్గాప్రసాద్, గాడిపల్లి విజయ్, రాచకొండ శ్రీనివాస్,ఉపాధ్యక్షుడు పూల సత్యం,ప్రధాన కార్యదర్శి ఏ. రామచంద్రం,ఏడెల్లి రామచంద్రం, పద్మశాలి ఉద్యోగుల సంఘం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి దేవసాని వానుదేవ్, నాగరాజు నేత,నూరం లింగం,చక్రధర్,బొల్లి బత్తుల ఆంజనేయులు,తుమ్మ శ్రీనివాస్, తలకొక్కుల రాజేశం,దేవసాని పోశెట్టి, నల్ల శివకుమార్,వెంకటరమణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.పద్మశాలి కులస్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

చేబర్తిలో ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

గణపతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ యాదవ రెడ్డి
బబ్బూరి రాందాస్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



గజ్వేల్ :21 సెప్టెంబర్ (ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలోని పోచమ్మ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన గణపతి మండపంలో నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. సోమవారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బబ్బూరి రాందాస్ గౌడ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చేబర్తి గ్రామంలో గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు.బబ్బూరి రాందాస్ గౌడ్ ప్రతి సంవత్సరం గణపతి ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడంతో పాటు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఇంగ్లీష్ పుస్తకాలను అందజేస్తూ సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు.

బబ్బూరి రాందాస్ గౌడ్ మాట్లాడుతూ గణపతి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ,సకాలంలో వర్షాలు కురిసి రైతులు,ప్రజలు సుభిక్షంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాదగిరి,మాజీ సర్పంచ్ అశోక్, గ్రామ పాలకవర్గ సభ్యులు, పీఏసీఎస్ డైరెక్టర్ సంజీవ్,సీనియర్ నాయకులు తోట సాయిలు,నయీం షరీఫ్, బబ్బూరి ఏగొండ,ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షుడు పోయిల కనకయ్య, డి.నర్సింలు, ముదిరాజ్ సంఘం నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌టీఐ కి 'సెలవు చీటీ'

అక్రమ నిర్మాణాలపై చర్యలు ఎక్కడ?

- మూడు నెలలైనా సమాచారం అందలేదని దరఖాస్తుదారుల ఆవేదన
- అక్రమ నిర్మాణదారులకు అధికారులు కొమ్ముకాస్తున్నారంటూ ఆరోపణలు
- తెలంగాణ సమాచార హక్కు కమిషన్‌కు ఫిర్యాదు
- వచ్చే వారం కూల్చివేతలు చేపడతామన్న అధికారులు

ప్రజా కలం ప్రత్యేకం..






మల్కాజిగిరి,
సెప్టెంబరు 21 (ప్రజా కలం ప్రతినిధి):

సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకుని రెండు, మూడు నెలలు గడుస్తున్నా సమాచారం అందడం లేదని పలువురు దరఖాస్తుదారులు ఆరోపిస్తున్నారు. మల్కాజిగిరి మున్సిపల్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో ఆర్‌టీఐ దరఖాస్తులకు స్పందన ఆలస్యం అవుతోందని, దీంతో అక్రమ నిర్మాణాలకు సంబంధించిన వివరాలు వెలుగులోకి రాకుండా పోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మౌలాలి సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న నిర్మాణాలకు సంబంధించి అనుమతులు,నిర్మాణ అనుమతుల వివరాలు, నిబంధనల అమలు, అధికారుల తనిఖీలు, తీసుకున్న చర్యలపై సమాచారాన్ని కోరుతూ ఆర్‌టీఐ కింద దరఖాస్తులు చేసినట్లు బాధితులు తెలిపారు. సమాచార హక్కు చట్టం ప్రకారం నిర్ణీత గడువులో సమాచారం అందాల్సి ఉన్నప్పటికీ 60 నుంచి 90 రోజులు దాటుతున్న సమాచారం ఇవ్వకపోవడంపై వారు ప్రశ్నిస్తున్నారు.

అక్రమ నిర్మాణాలపై ఆరోపణలు

ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ విజయనగర్ కాలనీలో అనుమతులు లేకుండా నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ నిర్మాణాలు కొనసాగుతున్నాయని, కొన్ని భవనాలు అద్దెలకు ఇవ్వడంతో పాటు విక్రయాలకు కూడా సిద్ధమవుతున్నాయని వారు చెబుతున్నారు. నిర్మాణదారులకు కొందరు అధికారులు సహకరిస్తున్నారన్న ఆరోపణలు కూడా స్థానికంగా వినిపిస్తున్నాయని తెలిపారు. అదేవిధంగా వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలో ప్రధాన రహదారిపై నిబంధనలకు విరుద్ధంగా వాణిజ్య సముదాయం నిర్మిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఆ నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా? ఉంటే ఏ నిబంధనల ప్రకారం



To,
The Public Information Office (PIO),
Office of the Zonal Commissioner,
Malkajgiri Municipal Corporation,
Malkajgiri, Hyderabad.

Subject: - Application under Section 6(1) of the right to information Act, 2005 seeking information regarding building permission and alleged unauthorized construction.

Dear Sir/Madam,
I am seeking the following information under section 6(1) of the right to information Act, 2005 in respect of House No. [illegible] owner/s: [illegible]

1. Kindly provide certified copies of the Building Permission/Building Permit issued for the above property.
2. Kindly provide copies of all [illegible] by the applicant/owner while obtaining the building permission.
3. Whether the construction is being carried out as per the sanctioned building plan? If inspected provide copies of inspection reports, site verification reports and records relating to verification of House Number and Survey Number.
4. Whether any complaints have been received regarding unauthorized or illegal construction in the said building? If yes, provide copies of such complaints and the action taken reports thereon.
5. Kindly provide copies of any Show cause Notice, Demolition Notice, Lock & Seal Notice, or any other notices/actions issued against the said building.
6. If any court cases or stay orders have been obtained by the owner/builder in relation to the said property, kindly provide copies of such orders available in your records.
7. Kindly provide the list of unauthorized constructions identified in the concerned area during the last three [illegible] action taken against each such case.
8. Kindly provide the names designations, and office addresses of the officials responsible for examining and taking action in respect of the above case.

I am an Indian Citizen, kindly furnish the respected information within the time prescribed under the RTI Act, 2005. A postal order Rupees 10/- is attached No. 27F 535510

Applicant Details:
Name: [illegible]
Address: [illegible]
Mobile No: [illegible]

Date:
Place: Malkajgiri
Signature:

INWARD

అనుమతులు మంజూరు చేశారు? నిర్మాణ అనుమతుల కోసం సమర్పించిన పత్రాలు ఏమిటి? అనే వివరాలను ఆర్‌టీఐ ద్వారా కోరినప్పటికీ ఇప్పటివరకు సమాచారం అందలేదని దరఖాస్తుదారులు పేర్కొన్నారు.

ఫిర్యాదులు చేస్తున్నా.. చర్యలు ఎక్కడ?

అక్రమ నిర్మాణాలపై ప్రజావాణి, ఆన్‌లైన్ తదితర మార్గాల్లో ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో సమగ్ర తనిఖీలు చేసి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. నోటీసులు జారీ చేస్తున్నామని, చర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నప్పటికీ నిర్మాణాలు మాత్రం కొనసాగుతున్నాయని వారు అంటున్నారు. నోటీసుల పేరుతో కాలయాపన చేయడం వల్ల నిర్మాణదారులకు మరింత సమయం లభిస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జోనల్ పరిధిలో పెద్ద సంఖ్యలో అక్రమ నిర్మాణాలు ఉన్నాయని, వాటిపై సమగ్ర తనిఖీలు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.అక్రమ నిర్మాణాల విషయంలో కొందరు మధ్యవర్తుల ద్వారా డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయని, వీటిపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరపాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

విజిలెన్స్ విభాగం ఏం చేస్తోంది?

మల్కాజిగిరి మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై పర్యవేక్షణకు సంబంధించిన వ్యవస్థ, విజిలెన్స్ విభాగం పనితీరుపై కూడా ప్రజల్లో ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అక్రమ నిర్మాణాలపై వచ్చిన ఫిర్యాదులు, అధికారులు తీసుకున్న చర్యలు, జారీ చేసిన నోటీసులు, సీజ్ చేసిన నిర్మాణాలు, కూల్చివేతల వివరాలను బహిరంగంగా వెల్లడించాలని ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.




అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలగకుండా టౌన్‌ప్లానింగ్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, భవిష్యత్తులో ప్రజలకు ప్రమాదాలు సంభవించకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

తెలంగాణ సమాచార హక్కు కమిషన్‌కు ఫిర్యాదు

ఆర్‌టీఐ దరఖాస్తు చేసుకుని నిర్ణీత గడువు దాటినా సమాచారం అందకపోవడంతో ఓ దరఖాస్తుదారుడు తెలంగాణ సమాచార హక్కు కమిషన్‌ను ఆశ్రయించినట్లు తెలిపారు. మల్కాజిగిరి జోనల్ కమిషనర్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం--2005 కింద దాఖలు చేసిన దరఖాస్తుకు రెండు నెలలు గడిచినా సమాచారం అందకపోవడంతో కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.ఆర్‌టీఐ దరఖాస్తులకు నిర్ణీత గడువులోగా సమాచారం అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, సమాచారం ఎందుకు ఆలస్యమైందనే అంశంపై సంబంధిత అధికారులను ప్రశ్నించాలని దరఖాస్తుదారులు కోరుతున్నారు.



మల్కాజ్గిరి జోనల్ కమిషనర్
సంచిత్ గంగ్వార్



టౌన్ ప్లానింగ్ ఏసిపి
శ్రీనివాసరావు

అధికారుల వివరణ

ఆర్‌టీఐ దరఖాస్తులకు సమాచారం ఎందుకు ఆలస్యమవుతోందన్న అంశంపై మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, ఏసీపీ శ్రీనివాస్ రావును సంప్రదించగా, సమాచార హక్కు చట్టం ప్రకారం దరఖాస్తుదారులకు సమాచారం అందిస్తామని తెలిపారు. సంబం ధిత సమాచారం అందించే సిబ్బంది సెలవులో ఉండటంతో ఆలస్యం జరిగిందని ఏసీపీ శ్రీనివాస్ రావు వివరణ ఇచ్చారు. అక్రమ నిర్మాణాలపై కూల్చివేత చర్యలు వచ్చే వారంలో చేపడతామని ఆయన తెలిపారు.



తెలంగాణ రాష్ట్ర మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసిన డీసీసీ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి

మహేశ్వరం, సెప్టెంబర్ 21,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలిగా నియమితులైన చిగిరింత పారిజాత నరసింహారెడ్డి మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డీసీసీ అధ్యక్షురాలురంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలిగా నియమితులైన చిగిరింత పారిజాత నరసింహారెడ్డి ఈరోజు హైదరాబాద్ లో మంత్రులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పౌరసరఫరాలు నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డా. దామోదర రాజనర్సింహ, రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గార్లను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన డీసీసీ అధ్యక్షురాలికి మంత్రులందరూ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. రంగారెడ్డి జిల్లా అభివృద్ధికి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తమ పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.



గణేష్ నిమజ్జనం వేడుకల్లో మల్కాజిగిరి ఎస్సీ సంక్షేమ సంఘం నాయకులు

మల్కాజిగిరి, సెప్టెంబరు 21 (ప్రజా కలం ప్రతినిధి): మల్కాజిగిరి చింతల్‌బస్తీలో శ్రీ రుద్ర ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ నిమజ్జనం వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి ఎస్సీ సంక్షేమ సంఘం నాయకులు సంధి నర్సింగరావు మాదిగ, ఎం జె ఎఫ్ రాష్ట్ర నాయకుడు మనోహర్, ఎం ఈ ఎఫ్ నాయకులు రాపోలు ఆనంద్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయకుడికి పూజలు చేసి, భక్తులతో కలిసి నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు నిర్వాహకులు చేపట్టిన ఏర్పాట్లను వారు అభినందించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి వీడ్కోలు పలికారు.



ఈ కార్యక్రమంలో శ్రీరాము ఉపేందర్, జీలుగు కృష్ణ,యాదగిరి, గణేష్,అర్జున్,శ్రీకాంత్, శ్రీను ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.


రాష్ట్ర ప్రజలను చల్లగా చూడాలి

బాలాపూర్ విఘ్నేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు

మహేశ్వరం, సెప్టెంబర్ 21(ప్రజా కలం)

రాష్ట్ర ప్రజలను చల్లగా చూడాలని బాలాపూర్ విఘ్నేశ్వరుడిని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ప్రార్థించారు. ఆదివారం నాడు రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షుడు రామచంద్ర రావు బాలాపూర్ విఘ్నేశ్వరుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలాపూర్ విఘ్నేశ్వరుని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో చల్లగా ఉండే విధంగా చూడాలని విగ్నేశ్వరుడిని ప్రార్థించారు. ఈ సందర్భంగా బాలాపూర్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్లెం నిరంజన్ రెడ్డి ప్రముఖులకు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారికి స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీ రాముల యాదవ్, కొలను శంకర్ రెడ్డి, బిజెపి నాయకులు బాలాపూర్ ఉత్సవ సమితి నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.





టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని కలిసిన చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి దంపతులు

మహేశ్వరం, సెప్టెంబర్ 21 (ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) నూతన అధ్యక్షురాలిగా నియమితులైన చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి దంపతులు ఆదివారం నాడు టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. 'సంఘటన్ సృజన్ అభియాన్' లో భాగంగా ఏఐసీసీ తనకు రంగారెడ్డి జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం పట్ల, ఈ నియామక ప్రక్రియకు సహకరించినందుకు టీపీసీసీ అధ్యక్షులకు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఈ సందర్భంగా పారిజాత నర్సింహా రెడ్డి పేర్కొన్నారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com



గణేష్ ఉత్సవ వేడుకల్లో పాల్గొన్న భరత్ సింహారెడ్డి

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

కుత్బుల్లాపూర్ నియోజకర్గ పరిధిలోని సూరారం కాలనీ, రాజీవ్ గాంధీ నగర్, బాల్ రెడ్డి నగర్, వెంకటేశ్వర నగర్ ల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి సందర్శించి తదుపరి గణనాధుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖః సంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని కోరారు. విగ్నేశ్వరుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రజా సమస్యలను పరిష్కరించండి

డిప్యూటీ కమిషనర్ కి సిపిఐ నాయకులు వినతి

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) జగద్గిరిగుట్టలో మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయం ఏర్పాటు చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో అనేక వినతి పత్రాలు ఇస్తే



ఇప్పటికీ ఆ కల సాకారమైందని ఈ ప్రాంత అభివృద్ధి కోసమే సిపిఐ ఎల్లప్పుడూ పనిచేస్తుందని మీరు కూడా అభివృద్ధిలో భాగస్వాములై జగద్గిరిగుట్టను అభివృద్ధి చేయాలని కోరుతూ సోమవారం మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ కి సిపిఐ నాయకులు సన్మానించి జగద్గిరిగుట్టలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏసురత్నం మండల సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, రాములు ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు, యువజన సంఘం కార్యదర్శి కీర్తి, సిపిఐ నాయకులు సదానందం, సహదేవరెడ్డి , కే.వెంకటేష్, జానకి రాములు తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనం: నిజామాబాద్ జిల్లాలో నేడు వైన్ షాపులు బంద్

నిజామాబాద్, ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 21:

గణేష్ నిమజ్జనం నేపథ్యంలో నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంగళవారం (సెప్టెంబర్ 22) ఉదయం నుంచి బుధవారం ఉదయం వరకు మద్యం దుకాణాలు మూసివేయనున్నట్లు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఒక ప్రకటనలో తెలిపారు. నిమజ్జన



వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఈ ముందస్తు చర్యలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఎక్సైజ్ చట్టం 1968, సెక్షన్ 20(1) ప్రకారం నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ల పరిధిలోని అన్ని ఐ.ఎమ్.ఎల్ (వైన్స్) షాపులు, 2-బి బార్లు, క్లబ్బులు, కల్లు దుకాణాలు, కల్లు డిపోలు మరియు టి.యస్.బి.సి.ఎల్ డిపోలను సెప్టెంబర్ 22వ తేదీ ఉదయం 6 గంటల నుండి సెప్టెంబర్ 23వ తేదీ ఉదయం 6 గంటల వరకు పూర్తిగా మూసివేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిబంధనలను అతిక్రమించి ఎవరైనా మద్యం విక్రయాలు జరిపితే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు. నిమజ్జన ఉత్సవాలు విజయవంతం అయ్యేందుకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

రోడ్లపై ధాన్యం ఆరబోస్తే ప్రమాదాలు

కమ్మరపల్లి ఎస్సై సతీష్

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 21:

రహదారులపై ధాన్యం, మక్కజొన్నలు ఆరబోసి వాహనదారుల ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని కమ్మరపల్లి ఎస్ఐ సిహెచ్. సతీష్ రైతులకు సూచించారు. మండల పరిధిలోని ప్రధాన, గ్రామీణ రహదారులపై రైతులు పంట ఉత్పత్తులను ఆరబెట్టడం వల్ల రోడ్డు ప్రమాదాల ముప్పు పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు, వాహనదారులు సురక్షితంగా రాకపోకలు సాగించేందుకు ఉద్దేశించిన రహదారులను కల్లాలుగా మార్చడం సరికాదన్నారు. రోడ్లపై ఆరబోసిన ధాన్యం, మక్కలపై నుంచి వెళ్లేటప్పుడు వాహనాలు, ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి స్కిడ్ అవుతున్నాయని తెలిపారు. ఈ క్రమంలో జరిగే ప్రమాదాలు కొన్నిసార్లు ప్రాణనష్టానికి కూడా దారితీస్తున్నాయని పేర్కొన్నారు. రైతులు తమ పంటను రోడ్లపై కాకుండా ప్రభుత్వం నిర్మించిన కల్లాలు (డ్రైయింగ్ యార్డులు), సొంత వ్యవసాయ భూములు లేదా మార్కెట్ యార్డుల్లో ఆరబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. అందరి భద్రతను దృష్టిలో ఉంచుకుని మండల రైతులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్ఐ కోరారు.



బాలగణపతికి కౌన్సిలర్ లక్ష్మి శ్రీనివాస్ ప్రత్యేక పూజలు

చిన్నారులకు భగవద్గీత పుస్తకాల పంపిణీ





గజ్వేల్: 21సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి):

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో గరుడ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాలగణపతిని స్థానిక కౌన్సిలర్ గుంటుకు లక్ష్మి శ్రీనివాస్ సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.గణపతి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని స్వామివారికి పూజలు చేసిన అనంతరం చిన్నారులకు భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ చిన్నారులు భక్తిశ్రద్ధలతో బాలగణపతిని ప్రతిష్ఠించి ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమన్నారు.విద్యార్థి దశ నుంచే దైవభక్తితో పాటు క్రమశిక్షణ, మంచి విద్యాబుద్ధులను అలవర్చుకోవాలని సూచించారు.విద్య ద్వారా ఉన్నత లక్ష్యాలను సాధించడంతో పాటు సన్మార్గంలో పయనిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గరుడ యూత్ సభ్యులు రామ్ చరణ్ చారి,సాయి చరణ్ చారి, రిషిత్ రెడ్డి,హరివర్షిత్ రెడ్డి,అశ్వంత్, శ్రీనిత్,నాగాచరణ్,అరవింద్, సిద్ధార్థ్ చారి,అభినందన్,రోహిత్ చంద్ర,శివ సాయి,సుచిత్ తదితరులు పాల్గొన్నారు.

నూతన డిసిసి అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డిని ఘనంగా సన్మానించిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డీసీసీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి,నారాయణ్ ఖేడ్ ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి



సంగారెడ్డి ప్రతినిధి
సెప్టెంబర్ 21(ప్రజా కలం):

సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన చంద్రశేఖర్ రెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డితో కలిసి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిని సంగారెడ్డి పట్టణంలోని రామ్‌నగర్ రామ్ మందిర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన డీసీసీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డిని జగ్గారెడ్డి ఘనంగా నన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. నిర్మలా జగ్గారెడ్డి డీసీసీ అధ్యక్షురాలిగా ఏడు సంవత్సరాలకు పైగా సుదీర్ఘకాలం పనిచేశారని తెలిపారు. ఆమె హయాంలో జిల్లా కేంద్రంలో ఏ విధంగా పార్టీ కార్యక్రమాలను నిర్వహించామో, అంతకంటే ఎక్కువగా చంద్రశేఖర్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు. చంద్రశేఖర్ రెడ్డికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలకు అనుగుణంగా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని జగ్గారెడ్డి సూచించారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలతో సమన్వయంతో ముందుకు సాగాలని అన్నారు.

సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు: చంద్రశేఖర్ రెడ్డి

నూతన డీసీసీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. తనను డీసీసీ అధ్యక్షుడిగా ఎంపిక చేయడంలో సహకరించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకట స్వామి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. నిర్మలా జగ్గారెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ, ఆమె మాదిరిగానే అందరితో సమన్వయం చేసుకుంటూ పార్టీ కోసం పనిచేస్తానని చెప్పారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

అధిష్టానానికి కృతజ్ఞతలు: ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ.. తన తమ్ముడు చంద్రశేఖర్ రెడ్డిపై నమ్మకంతో డీసీసీ అధ్యక్షుడిగా నియమించిన ఏఐసీసీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే చంద్రశేఖర్ రెడ్డి ఎంపికకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర్ రాజనర్సింహ, జగ్గారెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరి సహకారంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో కన్నుల పండువగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

గణనాథుడిని దర్శించుకున్న ఎమ్మెల్సీ యాదవ రెడ్డి



గజ్వేల్: 21 సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి):

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు క్యాసారంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి.సోమవారం ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవభక్తితో పాటు సేవాగుణాన్ని పెంపొందించుకోవాలని,యువత సన్మార్గంలో పయనించాలని సూచించారు.గణపతిని ప్రతిష్ఠించి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న హనుమాన్ యూత్ సభ్యులను అభినందించారు. గణనాథుడి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కళ్యాణ్‌కార్ పద్మభాయి నర్సింగరావు, 1వ వార్డు కౌన్సిలర్ కప్ప మమత పోచయ్య,మాజీ కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, లక్ష్మాపూర్ మాజీ సర్పంచ్ కొలిచేలిమి స్వామి,సీనియర్ నాయకులు దయానంద రెడ్డి,బాకీ స్వామి,రాము గౌడ్, రామ్ రెడ్డి,దండు స్వామి,ఎర్రవాడ బాలకృష్ణ,హనుమాన్ యూత్ కమిటీ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

శంషాబాద్ లో ఘనంగా అన్నెపు ప్రభు జన్మదిన వేడుకలు

నర్రగిరి ఆధ్వర్యంలో అన్నెపు ప్రభు జన్మదిన వేడుకలు



శంషాబాద్, సెప్టెంబర్ 21, (ప్రజా కలం)

శంషాబాద్ మండల కేంద్రంలో నర్రగిరి ఆధ్వర్యంలో అన్నెపు ప్రభు గారి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఎల్.ఐ.టి హోటల్ లో నిర్వహించిన ఈ వేడుకల్లో అన్నెపు ప్రభు ని గజమాలతో సత్కరించి, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనంపల్లి జైపాల్ రెడ్డి, మామిళ్ళ అర్జున్ యాదవ్, కావలి రాము, శ్రీనివాస్ చారి, శైలేందర్, విజయ్, ప్రవీణ్ (చిన్న), దేవేందర్, మల్లేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను సాధిద్దాం

-ఆర్మూర్‌లో ఘనంగా బాపూజీ వర్ధంతి వేడుకలు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 21:

తొలి, మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు సోమవారం పట్టణంలో ఘనంగా జరిగాయి. ఆర్మూర్ సిటీలోని



జిరాయత్ నగర్ చౌక్ వద్ద గల బాపూజీ విగ్రహానికి డాక్టర్ అంబేద్కర్ యువజన సంఘం (ఏవైఎస్) ఆధ్వర్యంలో బహుజన నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏవైఎస్ జిల్లా అధ్యక్షుడు ఇత్వార్‌పేట్ లింగం, సీనియర్ అంబేడ్కరైట్ నేత పింజ బోజన్న మాట్లాడుతూ.. 1969 తొలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రత్యేక రాష్ట్రం కోసం తన మంత్రి పదవికి రాజీనామా చేసిన మొదటి వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. మలిదశ ఉద్యమంలోనూ తన 90 ఏళ్ల వయసులో ఢిల్లీ వేదికగా నిరాహార దీక్ష చేపట్టి తెలంగాణ ఆకాంక్షను చాటిన మహానేత అని గుర్తుచేశారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం శ్రమించిన బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు కాపు రాజన్న మాసం, తిరుపతి నాయి, సురేష్ వాగ్మేరే, మూలనివాసి మాలజీ తదితరులు పాల్గొన్నారు.

రాయవరంలో హకా సెంటర్ ప్రారంభం

రైతులకు ఎరువులు సులభంగా అందించడమే లక్ష్యం

గజ్వేల్ నియోజకవర్గం:21 సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి):

సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం రాయవరం గ్రామంలో హకా సెంటర్‌ను ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, మాజీ రైతుబంధు సమితి రాష్ట్ర




కోఆర్డినేటర్ దేవి రవీందర్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు యూరియా కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో రాయవరం గ్రామ రైతులకు యూరియా,ఇతర ఎరువులు సులభంగా అందుబాటులో ఉండేలా హకా సెంటర్‌ను ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ బూడిద రమేష్ గౌడ్ చొరవతో,ఎమ్మెల్సీ యాదవ రెడ్డి సహకారంతో రాయవరం గ్రామానికి హకా సెంటర్ మంజూరైనట్లు తెలిపారు.ఇకపై రాయవరం గ్రామ రైతులు యూరియా కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా గ్రామంలోనే ఎరువులు కొనుగోలు చేసుకునే అవకాశం కలగనుంది.రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని హకా సెంటర్ ఏర్పాటుకు సహకరించిన ఎమ్మెల్సీ యాదవ రెడ్డికి గ్రామ రైతుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గణపురం గణేష్ యాదవ్, ఉపసర్పంచ్,వార్డు సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

భారత్,పశ్చిమాసియా బంధంపై కీలక..

పశ్చిమాసియాతో బంధం..
వ్యూహాత్మక అడుగులు..

పటాన్‌చెరు, సెప్టెంబర్ 21 (ప్రజా కలం) ప్రతినిధి

పశ్చిమాసియాతో భారత్ సంబంధాలను మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వ్యూహాత్మకంగా ముందుకు తీసుకెళ్లాలని చింతన్ రీసెర్చ్ ఫౌండేషన్ సీనియర్ రీసెర్చ్ కన్సల్టెంట్,రిటైర్డ్ కల్నల్ రాజీవ్ అగర్వాల్ సూచించారు. గీతం కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీలో జరిగిన ఉపన్యాసంలో ఇంధనం, వాణిజ్యం,పెట్టుబడులు,రక్షణ, భద్రత,అనుసంధానం అంశాలను వివరించారు. హోర్ముజ్ జలసంధి ప్రాధాన్యతను ప్రస్తావిస్తూ భారత ఇంధన భద్రత, ప్రవాసుల ప్రయోజనాల



పరిరక్షణ అవసరాన్ని తెలిపారు.భారత్ పశ్చిమాసియా విధానానికి షీల్డ్ చట్రాన్ని ప్రతిపాదించారు. కార్యక్రమంలో డీన్, మాజీ దౌత్యవేత్త సయ్యద్ అక్బరుద్దీన్ పాల్గొన్నారు.గీతంలో పోషకాహార వేడుకలు గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లో ఫుడ్ టెక్నో ఫెస్ట్--2026 నిర్వహించారు.డాక్టర్ శ్రీదేవి అన్నపూర్ణ సింగ్, దేబాశిష్ మొహంతి ఆహార శుద్ధి, పోషకాహారం, వినియోగదారుల అవసరాలపై ప్రసంగించారు. డాక్టర్ శ్రీవారి చంద్రశేఖర్ స్వాగతం పలికారు. విద్యార్థులు పోస్టర్ ప్రదర్శనలు, నమూనాల తయారీ, ఆహార ఉత్పత్తుల పోటీల్లో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని డాక్టర్ జి. నిహారిక, డాక్టర్ ఎం. సురేంద్ర బాబు సమన్వయం చేశారు..